


www.voodayam.com Estd.1999

# వుదయం

గుంటూరు | మంగళవారం, డిసెంబర్ 9, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 289 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Guntu, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal www.voodayam.com Follow us on Social Media : /voodayam




## ఇండిగో తగిన మూల్యం
# చెల్లించుకోవాల్సిందే

- సంస్థ ప్రణాళికాబద్ధతలేని లోపమే.. సమస్యకు కారణ
- కేంద్రం పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభింది
- ఇండిగో సంక్షోభం'పై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు నిరాకరణ

**వుదయం, ఢిల్లీ :**

'ఇండిగో సంక్షోభం'పై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. సర్వీసుల్లో తీవ్ర అంతరాయాన్ని ఇప్పటికే పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. దాని పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించిందని ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ''ఇది తీవ్రమైన అంశమే. భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సకాలంలో చర్యలు ప్రారంభించిందని మా దృష్టికి వచ్చింది'' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా ఇండిగో తన సర్వీసులు రద్దు చేస్తోందని, దాంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని పిటిషనర్ సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. ఈ అంతరాయాల గురించి ప్రయాణికులకు సమాచారం ఇవ్వలేదన్నారు. కాగా, డిసెంబర్ 2న మొదలైన ఇండిగో సంక్షోభం ఇప్పటికీ కొనసాగుతోంది. దాంతో ఇటు ప్రయాణికులు, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ సంస్థ తీవ్ర స్పందనను



ఎదుర్కొంటోంది. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులు (ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్స్-ఎఫ్‌డీటీఎల్) విధిస్తూ 2024 జనవరిలో జారీ చేసిన నిబంధనలను ఈ నవంబరు 1 నుంచి అన్ని విమానయాన సంస్థలు సరిగా అమలుచేసినప్పటికీ ఒక్క ఇండిగోతోనే సమస్య వచ్చిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడమే దీనికి కారణమన్నారు. ప్రయాణికులను ఇబ్బందిపెట్టిన ఇండిగో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు.

**సంక్షోభ సమయం.. ఉత్సాహం.. నిరుత్సాహం..**

## ఎకానమీ క్లాస్ టికెట్ల
# ధరలపై పరిమితి

- ప్రయాణికులకు ఊరట
- ఎయిర్ ఇండియా

**వుదయం, ఢిల్లీ :**

'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా నేటినుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా నేడు పోస్టు చేసింది. ''డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా




ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం'' అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

# మత్స్యకారుల ఆందోళన

**గంగవరం పోర్టు గేటు వద్ద మత్స్యకారుల ధర్నా**
**చర్చలకు పిలిచిన యాజమాన్యం**



**వుదయం, విశాఖపట్నం:**

గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు ఆందోళనకు దిగారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద తమకు ఒక్కొక్కరికి చెల్లించాల్సిన రూ.2 లక్షల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఇది ఉద్రిక్తతకు దారి తీసింది. గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇచ్చేందుకు ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేస్తున్నారని, పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయని అధికారులు సాకులు చెబుతున్నారని ఆరోపిస్తూ కార్మికులు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం కార్మికులంతా మూకుమ్మడిగా గేటు వద్దకు వచ్చారు. దీంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

## వైసీపీ పాలనలో
# దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్

- కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా
- గతంలో ఇంగ్లీష్ మీడియం పేరుతో కూడా డ్రామాలు
- విద్యా వ్యవస్థలోని అన్నీ బిల్లులు పెండింగ్
- గత పాలనలో తగ్గిన గ్రోత్ రేట్
- సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


**వుదయం, అమరావతి:**

విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు.

'' పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. వైసీపీ పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతో పాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది'' అని చంద్రబాబు దుయ్యబట్టారు.

'' ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం'' అని చంద్రబాబు తెలిపారు.

గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి అదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



## నేను భూమి పుత్రుడను అని చెప్పే
# వందేమాతరం

**భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం.. వందేమాతరం: మోడీ**

**వుదయం, ఢిల్లీ :**



దిల్లీ: 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆ గేయంపై ప్రత్యేక చర్చకు పార్లమెంట్ వేదికైంది. లోక్‌సభలో సోమవారం ప్రధాని మోదీ ఆ చర్చను ప్రారంభించారు. మొత్తంగా ఈ చర్చ కోసం దిగువ సభలో 10 గంటల సమయాన్ని కేటాయించారు. విపక్ష కాంగ్రెస్ తరఫున 'వందేమాతరం' పై లోక్‌సభలో పార్టీ ఉప నేత గౌరవ్ గొగొయ్, ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా తదితరులు మాట్లాడనున్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ చర్చను ప్రారంభిస్తూ.. ''వందేమాతరం 150వ చారిత్రక ఘట్టానికి మనం సాక్షులుగా నిలిచాం. ఈ చర్చ సభ నిబద్ధతను తెలియజేయడంతో పాటు.. మనం సద్వినియోగం చేసుకొంటే భావితరాలకు కూడా ఉపయోగపడుతుందని చెబుతోంది. దేశం సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జరుపుకొంటోంది. వందేమాతరం రాసిన వేళ భారత్ బానిసత్వంలో ఉంది. దానికి 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారు. ఏ వందేమాతరం భారత్‌కు స్వేచ్ఛావాయువులు ఇచ్చేందుకు ఉపయోగపడిందో.. దాని 100 ఏళ్ల సమయంలో చీకటికాలం నడిచింది. 1947లో ఇదే గేయం మనకు స్వాతంత్ర్యం ఇప్పించింది. ఈ చర్చలో అధికార, ప్రతిపక్షాలు లేవు. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో దీన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదు. వేదకాలం నుంచి ఈ భూమి నా తల్లి, నేను భూమి పుత్రుడను అని చెబుతుంది. కొన్నాళ్లక్రితం వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలు మొదలైన సమయంలో నేను మాట్లాడుతూ వేల ఏళ్ల సంస్కృతి, స్వాతంత్ర్యం ప్రతిబింబించిందన్నాను. బ్రిటిష్‌వారు భారతీయుల్లో ఆత్మన్యూనత నింపేశారని పేర్కొన్నారు.






## విరబూసిన
# బ్రహ్మకమలం

**ఒకే మొక్కకు 15 పూలు !**

*యానాంలో సమ్మె వీరవెంకట సత్యనారాయణ నివాసంలో అరుదైన జాతికి చెందిన బ్రహ్మకమలం మొక్క.. 15 పూలు పూసి అబ్బురపరుస్తోంది. సాధారణంగా బ్రహ్మకమలం మొక్క నాటిన ఐదేళ్ల తరువాత.. ఏడాదికి ఒకసారి 1 లేదా 2 పూలు మాత్రమే పూస్తుంది. అరుదైన సందర్భాల్లో మాత్రమే 5 లేదా 6 పూలు పూస్తాయి. అలాంటిది సాసురియా ఆబ్లవెట్ట జాతికి చెందిన బ్రహ్మకమలం మొక్కకు ఒకేసారి 15 పూలు పూశాయి. ఇన్ని పూలను ఒకేసారి చూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారు.*

**- వుదయం, యానాం**

# అమ్మవారి గుడిలో ఈవో చేతి వాటం

- *ఆభరణాలు ఎత్తుకెళ్తుండగా*
- *అడ్డుకున్న భక్తులు*
- *5 కిలోల వెండి, 1.98 గ్రాముల బంగారం, 15 పట్టు చీరలు స్వాధీనం*
- *అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు*



**వుదయం, కదిరి :**

శ్రీ సత్య సాయి జిల్లా కదిరి మండలంలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయానికి భక్తులు సమర్పించిన వెండి, బంగారు ఆభరణాలు, చీరలు అపహరించిన ఈవో మురళీకృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. ఆదివారం ఈవో, ఆయన భార్యతో కలిసి అమ్మవారి ఆభరణాలను ఆటోలో తరలిస్తుండగా భక్తులు అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు.

**ఈవోపై సమగ్ర దర్యాప్తు...**

గంగమ్మ ఆభరణాలను కాపాడాల్సిన ఈవోనే తస్కరించడంతో ఆయనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు. ఎర్రదొడ్డి గంగమ్మకు చెందిన 5.573 కిలోల వెండి ఆభరణాలు, 1.98 గ్రాముల బంగారం, 15 పట్టు చీరలను ఈవో మురళీకృష్ణ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమ్మవారి ఆభరణాల అపహరణ వ్యవహారంలో ఈవోతో పాటు ఇతరుల ప్రమేయం పైన దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈవో భార్య వెండి ఆభరణాలను సంచిలో వేస్తున్న దృశ్యాలు సీసీ ఫుటేజీలో స్పష్టంగా కనిపించాయి. చోరీ ఘటనలో మురళీకృష్ణ భార్య పాత్రపైన దర్యాప్తు చేయనున్నట్లు డీఎస్పీ శివ నారాయణ స్వామి చెప్పారు.

**ఈవో మురళీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం..**

చోరీకి పాల్పడ్డ ఆలయ ఈవో మురళీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఆయనను సస్పెండ్ చేసింది. గుడిలో 5 కిలోల వెండి ఆభరాణలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులను అదే దేవాలయం ఈవో మురళీ కృష్ణ చోరి చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోయాడు. స్థానిక దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రాథమిక విచారణలో చోరీ నిర్ధారణ కావడంతో అతడిని అరెస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

**రిమాండ్‌కు తరలించాం..**

ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో మురళీకృష్ణ ఈవోగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండి ఆభరణాలు, చీరలను ఆటోలో తీసుకెళ్తుండగా భక్తులు ఇచ్చిన సమాచారం మేరకు అతన్ని అదుపులోకి తీసుకున్నాం. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనికి కేసు నమోదు చేసి అరెస్ట్ చేశాం. అనంతరం రిమాండ్‌కు తరలించాం.

*– శివ నారాయణస్వామి, డీఎస్పీ, కదిరి*

## వీధి కుక్కలు వెంబడించడంతో ద్విచక్రవాహనదారుడి మృతి

**వుదయం, రాయచోటి:**




వీధి కుక్కలు వెంబడించడంతో ఓ ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన దారుణ ఘటన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయచోటిలోని లక్ష్మీపురంలో నివాసముంటున్న ఫజిల్ (42) అనే వ్యక్తి గాలివీడు రోడ్డులోని అర్బన్ పోలీస్ స్టేషన్ సమీపం నుంచి రాత్రి 3 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్నారు. అదే సమయంలో వీధి కుక్కలు ఆయన బైక్ వెంటపడ్డాయి. కుక్కల బారి నుంచి తప్పించుకునేందుకు భయంతో ఫజిల్ వాహనాన్ని వేగంగా నడిపారు. అదుపుతప్పి ఎదురుగా ఉన్న ఆలయ గోడను ఢీకొట్టడంతో.. ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న రాయచోటి ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అపర శ్రీ శుకుడు రాజన్న శాస్త్రి

**కో**టి రతనాల వీణ తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా గోదావరి తీరం శ్రీలక్ష్మీనర సింహ దివ్య పుణ్యక్షేత్రం. ధర్మపురిలో వేద పురాణ జ్యోతిష, సంగీత, సాహిత్య కళా రంగాలకు చెందిన పండితులు, విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్తలు జన్మించి అఖండ కీర్తి ప్రతిష్టలు గడించారు. జీవితాంతం భాగవత చింతన తోనే గడుపుతూ 5 దశాబ్దాలుగా పలు వేదికలపై అద్భుత ప్రవచనాలు చేసిన మహాను భావుడు, కర్మ యోగి గుండి రాజన్న శాస్త్రి. ఆబాల గోపాలాన్ని పరవశింపజేసే శాస్త్రి ప్రవ చనాలకు దేశవిదేశీయులు సైతం అభిమాను లయ్యారు. అపరశుక, వాల్మీకి, వ్యాసునిగా ప్రసిద్ధిగాంచిన ఆయన పాలరాతి విగ్రహాన్ని ధర్మపురిలో నెలకొల్పారంటే శాస్త్రి గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

గుండి లక్ష్మీనరసింహ ఘనాపాటీ, లక్ష్మీ నర్సమ్మ దంపతులకు 9,12.1898లో జన్మించిన శాస్త్రి గుండి పాపయ్యశర్మకు దత్త పుత్రుడయ్యాడు. ఉర్దూ మాద్యమంలో ప్రాథమిక విద్య, సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం వొఝల హన్మంతయ్య సిద్ధాంతి వద్ద లీలావతి గణితం, లౌకిక విద్యలు, తండ్రి వద్ద వేదాధ్య యనం మంథెన గట్టు కృష్ణమూర్తి వద్ద వేదాంగాలు, ఉపనిషత్తులు, ప్రస్తాన త్రయం, శాస్త్రాధ్యయనం, ఇతిహాస పురాణాదులలో శిక్షణ పొందారు. భార్య పేరు గుండమ్మ, ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె కలిగారు. భాగవత, శ్రీవైష్ణవ సంప్రదాయానిక నుగుణంగా ముకుందుడు, రఘురాముడు, అచ్యుతుడు, గోవిందుడు, హరిప్రియ అని నామకర ణాలు చేశారు. మూర్తీభవించిన భాగవతంగా పేరొందిన నవయోగీంద్ర భిక్షుగీత, ఉద్ధవ బోధనలు, రుక్మిణీ కల్యాణం గోపికాగీతాలు, కుంతి, భీష్మ, ధృవ, ప్రహ్లాద, గజేంద్ర బ్రహ్మస్తవరములు, ఇతిహాసాలు, మృదుమధురంగా ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయనను అందరూ అవతార పురుషుడుగా, దైవాంశ సంభూతు డుగా, వ్యాసుడే భువిపైకి రాజన్న పేరుతో వచ్చాడని భావిస్తారు. ఆయన కులమతాలకతీతంగా కలిసిపో వడం, ధర్మపురిలో వారసంత నిర్వహణకు ప్రేరణ, బాల బాలికలను చేరదీసి సంస్కృతం మాట్లాడించడం, వితం



తువులకు విద్య అవసరమని భావించి వారిని చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. భూస్వాములు, దొరలు వస్తే వారిని తన ప్రవ చనాలతో దాతలుగా మార్చేవారు. భాగవ తంలో 18వేల శ్లోకాలు కంఠతా చదువుతూ అర్థతాత్పర్యాదులను వివరించ గలిగే అసా ధారణ ధారణ శక్తి కలవారు. శాస్త్రి పాలరాతి విగ్రహాన్ని గోదావరి నది వద్ద శ్రీరామ ఆలయ సమీపంలో తాదూరి బాలకృష్ణ మహోపాధ్యాయుడు తన సొంత స్థలంలో ఆవిష్కరింప జేశారు. గుంటూరు వాసులు సంగా వెంకటనారాయ శర్మ ఆదిలక్ష్మి దంపతులు, పెద్దపల్లి, కరీంనగర్ లో జరిగిన ప్రవచనాల్లో శాస్త్రి ప్రవచనాలను 2005లో శాస్త్రి కుమారుడు రామచంద్రుడు టేపులను సీడీలు, క్యాసెట్లుగా రూపొందించారు. ఇందులో ఉప్పుల రాధాకృష్ణ కృషి చాలా ఉంది. పలుమార్లు కాశీలో కూడా ప్రవచనం చేసిన శాస్త్రిచే కరీంనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళంపల్లి మురహరిశర్మ భాగవత సప్తాహం చేయించారు. శాస్త్రి ప్రవచనాలను 50 మంది లబ్ద ప్రతిష్టులు, శాస్త్రి బంధువులు రాసిన అభిప్రాయాలు, వ్యాసాలతో మనుమడు విష్ణుప్రసాద్ సతీమణి డాక్టర్ వారిజా రాణి సంపాదకురాలిగా, మరో మనుమడు గుండి విష్ణుప్రసాద్ ప్రేరణతో ఎం. శేషాచలం అండ్ కంపని "ఎమెస్కో" ఓ పుస్తకం ప్రచురించింది. ఇంకా ఎందరిదో కృషి ఫలితంగా ఈ మహనీయుని చరిత్ర వెలుగు చూసింది. 30 మే 1975లో 82వ యేట శాస్త్రి బ్రహ్మలీనులైనారు.

### శాస్త్రి ప్రతిభకు నిదర్శనాలు

1968లో జర్మనీ యువతి శాస్త్రిని సత్కరించి ప్రవచనాలను ఇంగ్లీషులో తర్జుమా చేయించుకొని సంస్కృతం నేర్చుకొంది. ఇంగ్లాండ్ ఎంపీ హ్యాస్ బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి ప్రవచానాన్ని విని భారత దేశ ధార్మిక ప్రవృత్తి గొప్పదని కొనియాడారు. ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు శంకుస్థాపన చేయగా వేలాది ఉభయ భాషా పండితులకు కల్పతరువై విరాజిల్లుతోంది. ప్రాక్పశ్చిమ ఉత్తర దక్షిణ యాత్రలను సంపూర్ణంగా కాలినడకన పూర్తి చేశారు. జిల్లాకు ఒకప్పటి ముస్లిం కలెక్టర్‌కు ఉర్దూ పారశీక భాషల్లో భాగవత శ్లోకాలు అర్ధతాత్పర్యాదులతో వివరించారు.మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, కెవీ కేశవులు, కవిసామ్రాట్ విశ్వనాథ, జువ్వాడి గౌతంరావు, జువాడి చొక్కారావు, తెన్నేటి విశ్వనాథం, కాసుగంటి నారాయణరావు, [illegible] టావధాని, జువ్వాడి రత్నాకర్ రావు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వానమమాలై వరదాచార్యులు, మల్లాది, మార్కండేయ శాస్త్రి, వేమూరి లక్ష్మీ నరహరి శాస్త్ర, వంటివారు ఆయన పురాణానికి శ్రోతలుగా పలు సందర్భాలలో శాస్త్రి స్వగృహానికి ఎతెంచి పురాణ శ్రవణం చేసి, పలు సందేహాలు నివృత్తి చేసుకున్నా రంటే గొప్పతనం కాక మరేమిటి. కరపాత్ర స్వామీజీ, శృంగేరీ, కంచి, కామకోటీ, పుష్పగిరి పీఠాధిపుతులు, మధ్వ పీఠాధిపతులు, తలపాక మహారాజు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వంటి వారు ధర్మపురిని సందర్శించినపుడు శాస్త్రి ప్రవచనాలు విని అభినందించి సన్మానించారు. కరీంనగర్ కాంగ్రెస్ కురు వృద్ధులు మాజీ ఎంపీ, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు ఇల్లు కట్టిస్తానన్నా, కాసుగంటి నారాయణరావు కొండగట్టు పై 200 ఎకరాల భూమిని రాసిస్తానన్నా, మానకొండూర్ సర్పంచ్ సదాశివరావు తన భూమినంతా దానం చేస్తానన్నా, నాయకులు రాష్ట్రపతి పురస్కార మిప్పిస్తామన్నా సున్నితంగా తిరస్కరించిన ఉదాత్తుడు రాజన్న శాస్త్రి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

---

## లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్‌లో ఏఐ ఆధారిత సేవలు

**లైబ్రరీలు మన సమాజంలో జ్ఞానాన్ని సేకరించి, పంచే ముఖ్యమైన సంస్థలు. సాంప్రదాయిక లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ ద్వారా పుస్తకాలు, జర్నల్స్ మరియు ఇతర సమాచార సాధనాలను కనుగొనడం సాధ్యమైంది. కానీ ఆధునిక కాలంలో, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఈ సెర్చ్ సిస్టమ్స్‌ను మరింత సమర్థవంతంగా మార్చుతోంది. ఏఐ బేస్డ్ సర్వీస్ ద్వారా లైబ్రరీలు వినియోగదారులకు వేగవంతమైన, ఖచ్చితమైన మరియు వ్యక్తిగతీకరించిన సెర్చ్ అనుభవాన్ని అందిస్తున్నాయి.**

**నేపథ్యం, పరిణామం:**



*డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్*
*9849328496*

సాంప్రదాయిక లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ కీవర్డ్ బేస్డ్ సెర్చ్‌పై ఆధారపడేవి. ఉదాహరణకు, ఒక పుస్తకం పేరు లేదా రచయిత పేరు ఎంటర్ చేస్తే, సంబంధిత ఫలితాలు వచ్చేవి. కానీ ఇది సరైన కీవర్డ్స్ లేకపోతే పరిమితమైన ఫలితాలను ఇచ్చేది. ఏఐ సాంకేతికత ప్రవేశంతో, ఈ సిస్టమ్స్ మెషిన్ లర్నింగ్ (మెషిన్ లర్నింగ్) మరియు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్) వంటి సాధనాలను ఉపయోగించి మరింత జ్ఞానవంతంగా మారాయి. ఏఐ ద్వారా సెర్చ్ క్వెరీలను అర్థం చేసుకోవడం, సందర్భాన్ని గుర్తించడం మరియు సూచనలు ఇవ్వడం సాధ్యమవుతుంది.కొలంబియా యూనివర్సిటీ లైబ్రరీలలో, సీఎల్ఐఓ (క్లియో) అనే సెర్చ్ సిస్టమ్‌ను ఏఐతో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఇది వినియోగదారుల సెర్చ్ ప్యాటర్న్స్‌ను విశ్లేషించి, మెరుగైన ఫలితాలను అందిస్తుంది.ఇలాంటి పరిణామాలు 2020ల నుంచి వేగంగా జరుగుతున్నాయి. ఏఐ బేస్డ్ లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్‌లో ప్రధానంగా సెమాంటిక్ సెర్చ్ (సెమాంటిక్ సెర్చ్) ఉపయోగించబడుతుంది. ఇది కీవర్డ్స్ కాకుండా, క్వెరీ యొక్క అర్థాన్ని అర్థం చేసుకుంటుంది. ఉదాహరణకు, "క్లైమేట్ చేంజ్ ప్రభావాలు" అని సెర్చ్ చేస్తే, సంబంధిత పేపర్స్, సమ్మరీలు, అలాగే సంబంధించిన డేటా ఎక్స్‌ట్రాక్షన్ ను సంపూర్ణంగా అందిస్తుంది.

**మరికొన్ని ఫీచర్లు:**

దైనా రీసెర్చ్ రిపోర్ట్ ను కానీ, ఏదైనా వ్యాసాన్ని,లేదా ఒక పుస్తకాన్ని గానీ ఏఐ టూల్స్ తో ఆ పేపర్స్‌ను సమ్మరైజ్ చేసి, కీ పాయింట్స్ కావాలీ అంటే అందిస్తాయు. డేటా ఎక్స్‌ట్రాక్షన్: పేపర్స్ నుంచి నిర్దిష్ట డేటాను బయటకు తీస్తాయి. అలాగే చాట్ ఫీచర్ వినియోగదారులతో చాట్ చేసి, మరిన్ని సూచనలు ఇస్తాయి. ఇబ్స్‌కో (ఇబ్స్‌కో) వంటి కంపెనీలు ఏఐను లైబ్రరీ రిసెర్చ్‌లో పరీక్షిస్తున్నాయి, కొత్త ఫీచర్ కు ప్రముఖ ఉదాహరణలు , టూల్స్‌పులు లైబ్రరీ డేటాబేసెస్ ఏఐను ఇంటిగ్రేట్ చేశాయి

**ఎలిసిట్:**

ఇది 125 మిలియన్ పేపర్స్‌ను సెర్చ్ చేసి, సమ్మరైజ్ చేస్తుంది. 2 మిలియన్లకు పైగా వినియోగదారులు ఉపయోగిస్తున్నారు.యూనివర్సిటీ ఆఫ్ శాన్ ఫ్రాన్సిస్కో లైబ్రరీ ఏఐ–అసిస్టెడ్ రిసెర్చ్ టూల్స్‌ను డేటాబేసెస్‌లో జోడించారు, సెర్చ్ మరియు సమ్మరైజేషన్ కోసం."టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ లైబ్రరీ" అకాడమిక్ లిటరేచర్ రిసెర్చ్ కోసం ఏఐ టూల్స్ అందుబాటులోకి ఎథికల్ కన్‌సిడరేషన్స్‌తో సహా తెచ్చాయి.వన్‌సెర్చ్ రిసెర్చ్ అసిస్టెంట్:
జెనరేటివ్ ఏఐతో లైబ్రరీ మెటీరియల్స్ సెర్చ్‌లో సహాయపడుతుంది. ఇంకా, టెంపుల్ యూనివర్సిటీ గైడ్స్‌లో సెమాంటిక్ సెర్చ్ మరియు టెక్స్ట్ సమ్మరైజేషన్ వంటి ఏఐ ఫీచర్లు ఉన్న టూల్స్ జాబితా ఉంది.దీనితోప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఏఐ బేస్డ్ సర్వీస్ ద్వారా లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ చాలా ప్రయోజనాలను అందిస్తాయి:వేగం, ఖచ్చితత్వం సందర్భాన్ని అర్థం చేసుకుని, సంబంధిత ఫలితాలను త్వరగా ఇస్తాయి.అలాగే వ్యక్తిగతీకరణ కు ప్రాధాన్యత ఇస్తుంది . వినియోగదారుల ప్రవర్తనను విశ్లేషించి, సూచనలు కూడా వేగంగా అందిస్తాయి.

**ఎథికల్ రిసెర్చ్:**

సమ్మరీలు, డేటా ఎక్స్‌ట్రాక్షన్ ద్వారా సమయం ఆదా చేస్తాయి. అక్సెసిబిలిటీ –విద్యార్థులు, రిసెర్చర్లు, ఇతర సాధారణ వినియోగ దారులకు సులభంగా అందుబాటులో ఉంటాయి.

**సవాళ్లు -ఎథికల్ కన్‌సిడరేషన్స్:**

అయితే, ఏఐ ఇంటిగ్రేషన్‌లో కొన్ని సవాళ్లు ఉన్నాయి. ఉదాహరణకు, డేటా ప్రైవసీ, బయాస్ (బయాస్) మరియు ఖచ్చితత్వం సమస్యలు. కొన్ని సిస్టమ్స్ సరైన ఫలితాలు ఇవ్వకపోవడం లేదా మెషిన్ లర్నింగ్ ప్యాటర్న్స్‌పై ఆధారపడి తప్పుడు సమాచారం ఇవ్వడం జరుగుతుంది. లైబ్రరీయన్స్ గైడ్స్‌లో ఏఐను అకాడమిక్ సెర్చ్ టూల్స్‌లో ఉపయోగించేటప్పుడు ఎథికల్ అస్పెక్ట్స్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు.

**భవిష్యత్ దృక్పథం:**

భవిష్యత్తులో, ఏఐ లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ మరింత అడ్వాన్స్‌డ్ అవుతాయి. జెనరేటివ్ ఏఐతో కలిపి, వర్చువల్ అసిస్టెంట్స్ మరియు రియల్–టైమ్ అనాలిసిస్ వంటివి వస్తాయి. ఇబ్స్‌కో వంటి కంపెనీలు ఇప్పటికే బీటా టెస్టింగ్ చేస్తున్నాయి. ఇది అకాడమిక్ రిసెర్చ్‌ను మార్చి, జ్ఞానాన్ని మరింత అందుబాటులోకి తెస్తుంది.చివరిగా, ఏఐ బేస్డ్ సర్వీస్ లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్‌ను విప్లవాత్మకంగా మారుస్తోంది. ఇది వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది, కానీ ఎథికల్ బాధ్యతలను మరవకూడదు. ఈ సాంకేతికతను సరైన రీతిలో ఉపయోగిస్తే, జ్ఞాన వ్యాప్తి మరింత సులభమవుతుంది.

---

## దీర్ఘ రాజకీయ అనుభవ శాలి వి.బి.రాజు



*నిజాం రాష్ట్ర రైల్వే, రోడ్డు రవాణా సంస్థల కార్మిక సంఘాలకు, అఖిలభారత ఏర్‌వేస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కి ఆయన అధ్యక్షులుగా ఎన్ని కైనాడు. 1950 జూన్ 12న వెల్లోడీ మంత్రివర్గంలో కార్మిక పునరావాస శాఖ మంత్రిగా పని చేశాడు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో సికిందరా బాదు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనాడు. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో పని చేశాడు. 1950లో నీలం సంజీవ రెడ్డి మంత్రివర్గంలో ప్రణాళికా మంత్రిగా, దామోదరం సంజీవయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో కూడా వివిధ మంత్రిత్వ శాఖల పదవులు నిర్వహించాడు.*

**వ**ల్లూరి బసవరాజు అంటే చాలా మందికి తెలియక పోవచ్చు కాని, వి.బి.రాజుగానే పాతతరం సీనియర్ నాయకునిగా, సుపరిచితుడే. నెహ్రూ, పటేల్, లాల్ బహదూర్ తదితర కాంగ్రెస్ అగ్రనేతలతో నేరుగా సంబంధాలు కలిగి ఉన్న నేత. అయన ప్రసిద్ధులైన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ప్రాంతంలో నైజాం పాలనకు వ్యతిరేకంగా, ఆంధ్రోద్యమ కారుడు, పత్రిక నిర్వాహకుడు, రచయిత, రాజకీయ నాయకుడు. హేతువాది. ఆయన పలువురు ముఖ్య మంత్రుల ప్రభుత్వాలలో పని చేశాడు. రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా, రాజ్యసభ ప్యానల్ ఛైర్మన్ గా ఉన్నాడు. ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమా వేశాల్లో భారత ప్రతినిధిగా పాల్గొ న్నాడు. గోల్కొండ పత్రికలో పలు రచనలు చేశాడు. డైలీ న్యూస్ పత్రికను స్వీయ సంపాదకత్వంలో వెలువరించాడు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ రూపకర్త. తెలంగాణ సమస్యపై ప్రధాని ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు సూచించ డానికై తెలంగాణ ప్రజాసమితి 1971 జనవరి 3న పద్నాలుగు మంది సభ్యులతో మియమింప బడిన ఉప సంఘంలో, మర్రి చెన్నారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, ఎస్.బి. గిరి, మదన్ మోహన్, జి. వెంకటస్వామి, జె. ఈశ్వరీ బాయి తదితరులతో బి.బి.రాజు క్రియా శీలక పాత్ర పోషించాడు. వాస్తవా నికి దశాబ్దాల క్రితం తెలుగువారి చరిత్రను ప్రభావితం చేసిన అగ్ర నేతలలో ఆయన ఒకరు, స్వయం కృషిలో ఒక గొప్ప నాయకుడుగా ఎదిగాడు. ఇంజనీరుగా వృత్తి కొనసాగిస్తూ, హైదరాబాద్ లో కార్మిక ఉద్యమానికి పునాదులు వేశాడు. హైదరాబాద్ విముక్తి పోరాటానికి, ఆంధ్రోద్య మానికి ఆకర్షితుడై, స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి వంటి అగ్ర నాయకులతో కలిసి పని చేశాడు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమ య్యాక పెల్లోడీ నాయకత్వాన మొదటి మంత్రివర్గం ఏర్పడి నప్పుడు రాజు అందులో స్థానం పొందాడు.

వల్లూరి బసవరాజు 1914లో బాపట్లలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడు. 1934లో మద్రాసు గిండిలోని ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పొందాడు. చదువు పూర్తయిన తర్వాత 19 యేళ్ల వయసులో హైదరాబాద్ లో ఇంజనీరుగా స్థిరపడ్డాడు. హైదరా బాద్ లో స్థిరపడిన మొదటి ఏడాదే, 1934 లోనే ఖమ్మంలో జరిగిన మూడవ నైజాం రాష్ట్ర ఆంధ్ర మహా సభలలో ఒక సందర్శకునిగా పాల్గొన్నాడు. నిజాం పాలనలో రాజకీయాభిప్రాయాలను వ్యక్తం చేయటానికి గాని, కనీసం సంఘ సంస్కరణలను చర్చించడానికి గాని సంస్థాన ప్రభుత్వం అనుమతి ఇచ్చేవారు కారు. అక్కడ సురవరం ప్రతాప రెడ్డితో ఏర్పడిన సాన్నిహిత్యం వి.బి.రాజుకు తెలంగాణ ప్రజలకు సంబంధించిన కీలకమైన అనేక ముఖ్య విషయాలపై అభిప్రాయాలు ఏర్పరచు కొనటానికి అవకాశం కలిగించింది. 1936లో షాద్ నగర్‌లో 5వ ఆంధ్ర మహాసభ సభాస్థలి నిర్మాణ బాధ్యత తీసుకున్నాడు. 1937లో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయానికి సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షులుగా, వి.బి.రాజు కార్యదర్శిగా పని చేశారు. శ్రీకృష్ణ దేవ రాయాంధ్ర భాషా నిలయం సాహితీ వేత్తలకు జాతీయ వాదులకు, తెలుగు భాషా ప్రేమికులందరికీ ఆరోజుల్లో ప్రధాన కేంద్రంగా ఉండేది. సురవరం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వెలువడే గోలకొండ పత్రికలో ఆయన తెలంగాణ ప్రాంతాభివృద్ధికోసం పలు రచనలు చేశాడు.

నిజాం రాష్ట్ర రైల్వే, రోడ్డు రవాణా సంస్థల కార్మిక సంఘాలకు, అఖిలభారత ఏర్‌వేస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కి ఆయన అధ్యక్షులుగా ఎన్ని కైనాడు. 1950 జూన్ 12న వెల్లోడీ మంత్రివర్గంలో కార్మిక పునరావాస శాఖ మంత్రిగా పని చేశాడు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో సికిందరా బాదు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనాడు. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో పని చేశాడు. 1950లో నీలం సంజీవ రెడ్డి మంత్రివర్గంలో ప్రణాళికా మంత్రిగా, దామోదరం సంజీ వయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో కూడా వివిధ మంత్రిత్వ శాఖల పదవులు నిర్వహించాడు. ప్రణాళిక శాఖ మంత్రిగా ఆంధ్ర ప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడటానికి కారకుడైనాడు. మంత్రి వర్గం నుండి బయటకు వచ్చాక ఆయన ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్‌గా నియమింప బడినాడు. రెండేళ్ళ పదవీ కాలంలో మొదటి సారిగా రాష్ట్రంలో రాత్రి బస్ సర్వీసును పరిచయం చేసింది వి.బి. రాజే కావడం విశేషం.1967లో పెద్దఎత్తున లేచిన తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో వి.బి.రాజు తన మంత్రి పదవి త్యజించాడు. 1970నుండి రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి కార్యదర్శిగా కూడా పని చేశాడు. రాజు 1986 డిసెంబరు తొమ్మిదో తేదీన మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494.**

---

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన పూర్వాపరాలు



**డి**సెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించ బడిన దినం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాఫల్య సాకార ప్రక్రియకు శ్రీకారం చుట్టిన దినం. ఇది ప్రత్యేక చారిత్రక సందర్భం. 2009 నవంబర్ 29న భారాస అధినేత, తాజా మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసిఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం.

తెరాస అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమై, మానసిక సన్నద్ధం కోసం నవంబర్ 26వ తేదీ సాయంత్రం కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీర తిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్ పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డుకోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గ మధ్యలో అదుపు లోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి.

ఆనాటి అర్ధరాత్రి ఏమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది.

29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతి నిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధ మయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు చౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టుకు నిరసనగా అల్గునూరు చౌరస్తా లోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు.

జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్‌లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్.. కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో... తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన యునివర్సిటీలలో విద్యార్థుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు వెనకంజ వేయలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు అందరిలో రక్తం వేడెక్కింది. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే. బంద్ లతో బస్సులు, రైళ్లు, రాక పోకలు స్తంబించాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి.

అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో ఒక్కట య్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమ కారుల్లో మరింత ఉద్రేకాన్ని ర గిల్చింది. చివరగా అన్ని వ ర్గాల పోరాటంతో కొంత ఆలస్యమైనా తెలంగాణ వాదుల చిరకాల స్వప్నం సాక్షాత్కరించింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

*కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన యునివర్సిటీలలో విద్యార్థుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు వెనకంజ వేయలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు అందరిలో రక్తం వేడెక్కింది. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే. బంద్ లతో బస్సులు, రైళ్లు, రాక పోకలు స్తంబించాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి.*



**అరెస్టుకు నిరసనగా అల్గునూరు చౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసీఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కేసీఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసీఆర్‌కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు.**

# వ్యూహాత్మక భాగస్వామ్యం



అమెరికా బెదిరింపుల నేపథ్యంలో వెనిజులా, టర్కీలు తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. 2026లో వెనిజులా–టర్కీ జాయింట్ కమిషన్ సమావేశం సందర్భంగా వెనిజులాను సందర్శించాలని అధ్యక్షుడు ఎర్డోగన్‌కు అధికారిక ఆహ్వానం పంపారు. వెనిజులా అధ్యక్షుడు మదురో ఆదివారం టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కరేబియన్ తీరంలో సైనిక మోహరింపు, శాంతి, వెనిజులా సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే లక్ష్యంతో అమెరికా చేపట్టిన చర్యలపై టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టం, ప్రజల స్వీయ నిర్ణయాధికారానికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని పునరుద్ఘాటించారు.యుద్ధోన్మాద ప్రకటనలు, సైనిక ఆదేశాలతో సహా అమెరికా ఇటీవలి బెదిరింపులు చట్టవిరుద్ధమైనవి, అసమానవమైనవి, అనవసరసమైనవి , మితిమీరినవని మదురో పేర్కొన్నారు. బాహ్య ఒత్తిడి ఉన్నప్పటికీ, ముఖ్యంగా క్రిస్మస్ సీజన్‌లో తమ దేశం రాజకీయ స్థిరత్వం, స్థిరమైన ఆర్థిక వ ృద్ధి, వరుసగా 18 త్రైమాసికాల విస్తరణ , జాతీయ ఐక్యత వాతావరణంతో మందుకు వెళుతోందని మదురో హామీ ఇచ్చారు. ఇటీవల టర్కీ, వెనిజులాలో జరిగిన ఉత్సవాల్లో ఇరు దేశాల మధ్య ఆర్థిక, సాంస్క ృతిక, సోదరసంబంధాలను పెంచాయని అన్నారు. స్వల్పకాలంలో వాణిజ్యాన్ని మూడు బిలియన్ డాలర్లకు పెంచాలనే ఉమ్మడి లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు పర్యాటకులు, వ్యాపారవేత్తలు , పెట్టుబడిదారుల ప్రవాహానికి కీలకమైన టర్కీ ఎయిర్‌లైన్స్ నిర్వహించే ప్రత్యక్ష కారకాస్– ఇస్తాంబుల్ ఎయిర్ కనెక్షన్‌ను వెంటనే పున:స్థాపించనున్నామని అన్నారు.

## నిర్బంధ సైనిక సేవ వద్దు

దేశ సైనిక సర్వీసులను ప్రక్షాళన చేయాలన్న ఛాన్సలర్ ఫ్రెడ్రిచ్ మెర్జ్ యోచనను నిరసిస్తూ జర్మనీలోని పలు నగరాలలో వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. బలవంతపు సైనిక సమీకరణకు ప్రభుత్వం పునాది వేస్తోందని నిరసనకారులు ఆరోపించారు. మిలిటరీ సర్వీసుల చట్టంలో మార్పులు చేసేందుకు జర్మనీ పార్లమెంట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. సైనిక నియామకా లను పెంచేందుకు, ఒకవేళ వాలంటీర్ల సంఖ్య తగ్గిన పక్షంలో యువతను నిర్బందంగా సైన్యంలో చేర్చుకునేందుకు ఈ చట్ట సవరణలు వీలు కల్పిస్తున్నాయి. అయితే ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ బెర్లిన్, హాంబర్గ్, మ్యూనిచ్, కొలోగ్న్ సహా జర్మనీలోని సుమారు 90 నగరాలలో భారీ ర్యాలీలు జరిగాయి. ప్రదర్శకులు యుద్ధ వ్యతిరేక నినాదాలు చేస్తూ 'నిర్బంధ సైన్యానికి నో', 'మేము ఫిరంగి దళంలో చేరం', 'మేము లేకుండానే యుద్ధం చేయండి' అని రాసి ఉన్న బ్యానర్లను ప్రద ర్శించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల్ని వారు 'మరణ నియామకాలు'గా అభివర్ణించారు. ఆయుధాలకు బదులు విద్యను, సంక్షేమాన్ని అందించాలని కోరారు. ప్రదర్శనలో భాగస్వామి అయిన ఓ మహిళ విలేకరులతో మాట్లాడుతూ తన ఇద్దరు టీనేజ్ కుమారులను బలవంతంగా సైన్యంలోకి లాగుతారేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా తన ప్రాణాలను తీసుకో వాలని ఆమె వేడుకున్నారు. సైనిక బలగాలను పెంచుకొని రష్యాపై యుద్ధానికి జర్మనీ సమా యత్తమవుతోందని నిరసనకారులు అనుమా నాలు వ్యక్తం చేశారు. ఈ చట్ట సవరణతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని వారు తెలిపారు.

## కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రేమాయణం



కెనడా ప్రధానిగా దిగిపోయిన తర్వాత కూడా జస్టిన్ ట్రూడో వార్తల్లో నిలుస్తున్నారు. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో ఆయన ప్రేమలో పడిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. ఇక వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు మీడియా, సోషల్ మీడియా అంతా కోడై కూసింది. ఈ నేపథ్యంలో జస్టిన్ ట్రూడో ప్రేమాయణంపై ఓ క్లారిటీ వచ్చింది. తాజాగా కేటీ పెర్రీ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ట్రూడోతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేశారు. తామిద్దరం ప్రేమించుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే తన మొదటి భార్యతో 2023లో విడాకులు తీసుకున్న జస్టిన్ ట్రూడో.. ఇప్పుడు రెండో ఇన్నింగ్స్ మొదలు పెట్టనున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఇటీవల జస్టిన్ ట్రూడో, కేటీ పెర్రీ జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ దేశ మాజీ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో సమావేశమై ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు. దీన్ని కిషిదా తన ఎక్స్ అకౌంట్ వేదికగా తెలియజేశారు. ట్రూడో తన భాగస్వామి పెర్రీతో కలిసి జపాన్‌ను సందర్శించారని.. తమతో కలిసి భోజనం చేశారని కిషిదా రాసుకొచ్చారు. దీన్ని జస్టిన్ ట్రూడో కూడా రీపోస్టు చేశారు. దీంతో జస్టిన్ ట్రూడో ప్రేమాయణంపై గాసిప్‌లు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో ఉత్కంఠకు తెరదించుతూ కేటీ పెర్రి తమ రిలేషన్ గురించి ప్రకటించారు. జపాన్‌లో ట్రూడోతో దిగిన ఫొటోను పోస్ట్ చేసి.. ఉటోక్యో టైమ్స్ ఆన్ టూర్ అండ్ మోర్'' అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చారు.

## ఆయుధాలతో సహా 12 మంది మావోయిస్టులు సరెండర్



ఛత్తీస్‌గఢ్: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ఉధృతంగా కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని దండకారణ్యాలను జల్లెడ పడుతున్నారు. అత్యాధునిక డ్రోన్లు, అదనపు బలగాల సాయంతో ఇటీవల వరుసగా ఎన్‌కౌంటర్ల పర్వం కొనసాగుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాల పునరావాసం, జన జీవన స్రవంతిలోకి వచ్చి పోరాటం చేస్తామనే ఆలోచనతో అగ్రనేతలు లొంగబాట్లు మావోయిస్టు పార్టీని బలహీనం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని ఖైరాగఢ్ జిల్లా బకర్‌కట్టా థానా పరిధిలోని కుమ్హీ గ్రామంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 12 మంది ఆయుధాలతో సహా ఛత్తీస్‌గఢ్ పోలీసులు, భద్రతా బలగాల ఎదుట లొంగిపోయారు. వారిలో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ రామ్‌ధేర్ మజ్జీ, డివిజన్ కమిటీ సభ్యులు చందు ఉసేండి, లలిత, జానకీ, ప్రేమ్, ఏరియా కమిటీ సభ్యులు రామ్‌సింగ్ దాదా, సుకేశ్ పొట్టం, ప్లటూన్ పార్టీ మెంబర్లు లక్ష్మి, శీలా, సాగర్, కవత, యోగిత ఉన్నారు. ఈ మేరకు వారి నుంచి 03 ఎకె 47 గన్స్, 03 ఇన్సాస్ గన్స్, 02 ఎస్ఎల్ఆర్ గన్స్, 02 303 రైఫిళ్లు, కార్బైడ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టులలో కొందరిపై రూ.5 లక్షల రివార్డు కూడా ఉంది.

## బెనిన్‌లో సైనిక తిరుగుబాటు

పశ్చిమ ఆఫ్రికా దేశం బెనిన్‌లో సైనిక తిరుగుబాటు సంభవించింది. అధ్యక్షుడు ప్యాట్రిస్ టాలోన్, అన్ని ప్రభుత్వ సంస్థలను తొలగిస్తున్నట్టు సైన్యం ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభుత్వ టీవీ ఛానెల్‌లో ఆదివారం ప్రకటించింది. లెఫ్టినెంట్ కల్నల్ పాస్కల్ టిగ్రిని సైనిక కమిటీ అధ్యక్షుడిగా నియమితులైనట్టు తెలిపింది. 1960లో బెనిన్ ఫ్రాన్స్ నుంచి స్వాతంత్ర్యం పొంది. ఈ స్వాతంత్ర్యం పొందిన తొలి దశాబ్దాల్లో అనేక సైనిక తిరుగుబాట్లను చవిచూసింది. అయితే 1991లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బెనిన్‌గా పేరు మార్చుకున్న తరువాత దేశంలో రాజకీయంగా స్థిరంగా ఉంది. ప్రస్తుత అధ్యక్షులు టాలోన్ 2016 నుంచి అధికారంలో ఉన్నారు. వచ్చే ఏప్రిల్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల వరకూ ఆయన పదవిలో కొనసాగనున్నారు. గత నెలలోనే అధ్యక్షుడి పదవీ కాలాన్ని ఐదు నుంచి ఏడు ఏండ్లకు చట్టసభ పొడిగించింది. అలాగే ఒక వ్యక్తి రెండు సార్లు కంటే ఎక్కువసార్లు అధ్యక్ష పదవీలో ఉండకుండా నిరోధించింది. కాగా, గతవారమే మరో పశ్చిమ ఆఫ్రికా దేశం గినియా–బిస్సావులోనూ సైనిక తిరుగుబాటు జరిగింది. అధ్యక్షుడు ఉమారో ఎంబాలోను పదవీచ్యుతుడ్ని చేసింది.

## అమెరికాలో అగ్నిప్రమాద దుర్ఘటనలో తెలుగు విద్యార్థి అన్వేష్ రెడ్డి బలయ్యాడు

అమెరికాలోని అలబామా రాష్ట్రానికి చెందిన బర్మింగ్‌హామ్ నగరంలో ఇటీవల జరిగిన భయంకర అగ్నిప్రమాదం తెలుగు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇద్దరు తెలుగు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు, వారిలో తాడేపల్లిగూడేని అన్వేష్ రెడ్డి ప్రధానంగా ఉన్నాడు. అగ్నిప్రమాదం ఒక విద్యార్థి నివాస భవనంలో ఏర్పడి, వేగంగా వ్యాపించడంతో ఆ రాత్రి మొత్తం భయప్రదంగా మారింది. స్థానిక అగ్నిమాపక సిబ్బంది త్వరగా చేరుకుని రక్షణ పనులు చేపట్టినప్పటికీ, తీవ్రంగా గాయపడిన అన్వేష్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ రోజు చివరికి మరణించాడు. ఈ ఘటన తెలుగు విద్యార్థుల సురక్షితంగా ఉండాలనే అంశాన్ని మరింత తీవ్రంగా ముందుంచింది. తాడేపల్లిగూడేని అన్వేష్ రెడ్డి తన కలలను సాకారం చేసుకోవాలని అమెరికాకు వచ్చిన యువకుడు. అతను తెలుగు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతం నుంచి ఎదుగుదల చెంది, ఉన్నత విద్య కోసం విదేశాలకు రావడం గట్టి నిర్ణయం. బర్మింగ్‌హామ్‌లోని ఒక ప్రముఖ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కోర్సు చదువుతున్న అతను, తన కుటుంబానికి గర్వకారణంగా మారాడు. అగ్నిప్రమాద సమయంలో అతను తన రూమ్‌మేట్‌తో కలిసి భవనంలో ఉండగా, మొదటి మూర్ఛలు విస్తరించినప్పుడు రక్షణకు ప్రయత్నించాడు. అయితే, తీవ్ర దుమ్ము మరియు వేడి ప్రభావంతో అతను తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించబడ్డాడు. అక్కడి వైద్యులు అత్యవసర చికిత్సలు అందించినా, అతని పరిస్థితి మెరుగుపడలేదు, దీంతో అతని కలలు అదృశ్యమయ్యాయి. అన్వేష్ రెడ్డి కుటుంబం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో నివసిస్తుంది, వారికి ఈ వార్త తెలిసిన వెంటనే మొత్తం ప్రాంతం దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు అమెరికాకు వెళ్లి, అతని అంత్యక్రియలు ఎలా జరుగుతాయో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానిక తెలుగు సంఘాలు మరియు విద్యార్థి సంస్థలు కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు మానసిక మద్దతు అందించాలని ప్రకటించాయి.

## పుదుచ్చేరి సభలో కేవలం లోకల్స్‌కు మాత్రమే ప్రవేశం



పుదుచ్చేరి: నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ దళపతికి పోలీసులు మరోసారి షాక్ ఇచ్చారు. పుదుచ్చేరిలో మంగళవారం జరగనున్న రాజకీయ సభకు పోలీసులు ఆంక్షలు విధించారు.సెప్టెంబర్ 27న కరూరులో జరిగిన సభలో ఘర్షణలు చోటు చేసుకోవడంతో, పోలీసులు ఈసారి కఠిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఉప్పాలలోని న్యూ పోర్ట్ ఎక్స్‌పో గ్రౌండ్లో జరగనున్న సభకు పుదుచ్చేరిలో నివాసం ఉన్న ప్రజలకు మాత్రమే ప్రవేశానుమతి ఇచ్చారు. తమిళనాడులోని ఎవరు వచ్చినా ప్రవేశం కుదరదని పోలీసులు స్పష్టం చేశారు.సభను ఉదయం 12:30 గంటలలోపు ముగించాల్సిన ఆదేశాలను పోలీసులు విడుదల చేశారు. సభలో కేవలం 5,000 మందికి మాత్రమే అనుమతి ఉంది. టివికె పార్టీ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ పాస్ ఉన్నవారికి మాత్రమే వేదికలో ప్రవేశం కల్పిస్తారు. పాస్ లేని వారు ప్రవేశించలేరు. ప్రజలను నియంత్రించడానికి 500 మంది సామర్థ్యంతో వేర్వేరు ఎన్–క్లోజర్లు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. అలాగే, పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు సభలో ప్రవేశించరాదు. కరూర్ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చూడడం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు.సభ ప్రాంగణంలో తాగునీరు, మరుగుదొడ్లు, అంబులెన్సులు, మెడికల్ టీమ్‌లు, ఫైర్ ఇంజిన్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు వంటి అన్ని భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు. పార్కింగ్ కోసం పొండి మారినా, స్టేడియం వెనుక ప్రాంతం, ఓల్డ్ పోర్ట్ ఏరియా అనే మూడు ప్రాంతాలను మాత్రమే కేటాయించారు. %**ఖ% కార్యకర్తలు రోడ్లపై వాహనాలను నిలుపుకోవడం పూర్తిగా నిషేధించబడింది.

## బ్రెజిల్‌లో తప్పిన పెనుప్రమాదం

బ్రెజిల్‌లో ఘోర ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో రన్‌వేపై బయల్దేరేందుకు సిద్ధంగా ఉన్న ఓ విమానంలో మంటలు వ్యాపించాయి. సావ్‌పాలోలోని గ్వారుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఈ ప్రమాద వివరాలిలా ఉన్నాయి. లాటమ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ 320 విమానం 169 మంది ప్రయాణికులు, సిబ్బందితో టేకాఫ్ అయ్యేందుకు రన్‌వేపై సిద్ధంగా ఉంది. ఆ సమయంలో విమానం క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది.. వెంటనే అందులోని ప్రయాణికులను కిందకు దించారు. క్షణాల్లోనే విమానం నుంచి పెద్దఎత్తున మంటలు, పొగ వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## త్వరలో గాజా కాల్పుల విరమణ రెండో దశ



కాల్పుల విరమణ ఒప్పందం రెండో దశ త్వరలోనే ప్రారంభం కానుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. హమాస్ ఇంకో బందీ మృత దేహాన్ని అప్పగించాల్సి ఉంది. అది పూర్తయితే రెండో దశ ప్రారంభమవుతుంది. ఈ దశలో హమాస్ నిరాయుధీకరణ, గాజా నిస్సైనికీకరణ, అంతర్జాతీయ దళాల మోహరింపు, పాలస్తీనా ప్రభుత్వాన్ని నడిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అంతర్జాతీయ బోర్డు ఏర్పాటు.. తదితర అంశాలు ఉన్నాయి. నెతన్యాహు ఆదివారం ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిచ్ మెర్జ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నెతన్యాహు మాట్లాడుతూ.. ''ఒప్పందంలో తొలి దశ పూర్తయినా, రెండో దశ అసాధ్యమని చాలా మంది అంటున్నారు. ఈ సందర్భంగా ఒకటి చెప్పదలచుకున్నా. ఒప్పందంలో మూడో దశ కూడా ఉంది. అందులో భాగంగా గాజా నుంచి తీవ్రవాదం దూరం చేయాలి. అది కూడా అసాధ్యమని చాలా మంది అంటున్నారు. కానీ జర్మనీలో జరిగింది. జపాన్‌లో సాధ్యమైంది. గల్ఫ్ దేశాల్లో కూడా జరిగింది. గాజాలో కూడా జరుగుతుంది. అయితే అందుకు హమాస్‌ను నాశనం చేయాలి'' అని పేర్కొన్నారు.

## బెంగళూరులో మరో కొత్త క్రికెట్ స్టేడియం



బెంగళూరు: ఐపీఎల్ మ్యాచ్‌లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం నుంచి తరలించే ప్రసక్తే లేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఇది బెంగళూరు, కర్ణాటక ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఆయన అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నేను కూడా క్రికెట్ అభిమానినే. చిన్నస్వామి స్టేడియం నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లను తరలించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం. స్టేడియం ప్రతిష్ఠను కాపాడతాం అని డీకే శివకుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా, బెంగళూరులో ప్రత్యామ్నాయంగా మరో కొత్త క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. కిందటి సీజన్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్ గెలిచిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవాలు తీవ్ర విషాదం నింపిన సంగతి తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో, 2026 సీజన్ లో ఐపీఎల్ మ్యాచ్ లు చిన్నస్వామి స్టేడియంలో జరగకకపోవచ్చు అని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మరోవైపు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో యాజమాన్యం మారితే, జట్టు హోం గ్రౌండ్‌పై ఏమైనా ప్రభావం పడుతుందేమోనన్న ఊహాగానాలు కూడా మొదలయ్యాయి.

## ఎయిర్‌లైన్స్ రూ.610 కోట్లు రీఫండ్ చేసింది



న్యూఢిల్లీ: విమాన సర్వీసుల రద్దు, ఆలస్యం వల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యాన్ని తీరుస్తూ, ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో భారీ మొత్తంలో రీఫండ్ ప్రకటించింది.విమానయాన శాఖ ప్రకారం, ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ.610 కోట్లను ప్రయాణికుల ఖాతాల్లో జమ చేసింది. గతంలో తరచుగా విమానాలు రద్దవడం, ఆలస్యం కావడం వంటి సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో, ఇండిగో తన సేవలను మెరుగుపరచడానికి, ప్రయాణికులకు నష్టపరిహారం చెల్లించడానికి ఈ భారీ మొత్తాన్ని విడుదల చేసింది. ఈ చర్య ద్వారా సంస్థ ప్రయాణికుల నమ్మకాన్ని తిరిగి పొందగలదని భావిస్తోంది. ఇప్పటివరకు నెలకొన్న ప్రతికూల పరిస్థితులను సరిచేసి, రద్దైన విమాన సర్వీసులను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఇండిగో వేగంగా ప్రయత్నిస్తోంది. సంస్థ తెలిపిన ప్రకారం, ప్రస్తుతం దాదాపు 95% విమాన సర్వీసులు సాధారణ స్థితికి వచ్చాయి. ఈ పునరుద్ధరణతో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఇండిగో యాజమాన్యం ప్రకారం, డిసెంబర్ 10 నుండి 15 మధ్యకాలంలో తమ విమాన సర్వీసులు పూర్తిగా సాధారణ స్థితిలో ఉంటాయి, ప్రయాణాల్లో ఎలాంటి అంతరాయాలు ఎదురవవు.ఈ చర్యలు ముఖ్యంగా రాబోయే పండుగల సీజన్ (క్రిస్మస్, న్యూ ఇయర్)లో ప్రయాణికులకు ఊరటగా ఉంటాయి. వేల కోట్ల రీఫండ్ చెల్లించడం, సర్వీసులను పునరుద్ధరించడం ద్వారా ఇండిగో తన వినియోగదారుల పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి ప్రదర్శించింది. డిసెంబర్ మధ్య నాటికి పూర్తి స్థాయిలో సేవలు అందించడం ద్వారా రద్దీ సీజన్‌లో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సౌకర్యవంతంగా ప్రయాణించగలరు.

## పనిగంటలు ముగిసిన తర్వాత నో కాల్స్.. ఈ మెయిల్స్

న్యూఢిల్లీ : ఆఫీసు పనివేళలు దాటిన తర్వాత ఉద్యోగులకు ఫోన్ కాల్స్ చేయడం, ఈ మెయిల్స్ పంపడం వంటి పనులు చేయకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన ప్రయివేటు బిల్లును శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఏ అంశం పైన అయినా ప్రభుత్వ చట్టం అవసరమని భావించే లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఎవరైనా ప్రయివేటు బిల్లును ప్రవేశపెట్టవచ్చు. అయితే ప్రతిపాదిత చట్టంపై ప్రభుత్వం స్పందించిన తర్వాత అలాంటి బిల్లులను చాలా వరకూ ఉపసంహరించుకుంటారు. తాజాగా ఎన్సీపీ సభ్యురాలు సుప్రియా సూలే 'రైట్ టు డిస్‌కనెక్ట్' బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఉద్యోగుల సంక్షేమం కోసం ఓ సంస్థను ఏర్పాటు చేయాలని ఆమె ఆ బిల్లులో కోరారు. ఆఫీసు పనివేళలు ముగిసిన తర్వాత, సెలవు దినాలలో పనికి సంబంధించిన కాల్స్, ఈ మెయిల్స్‌కు ఉద్యోగులు స్పందించనక్కరలేదని ఈ బిల్లు చెబుతోంది. ఇదే తరహా బిల్లును ఆస్ట్రేలియా గత సంవత్సరం ఆమోదించింది. మన దేశంలో కూడా పనిని, కుటుంబ జీవితాన్ని సమతూకం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని పలు సంస్థలు సూచిస్తున్నాయి. పూనేకు చెందిన 26 సంవత్సరాల యువ ఉద్యోగిఅన్నా సెబాస్టియన్ పెరయిల్ గత సంవత్సరం జూలైలో తీవ్రమైన పని ఒత్తిడిని భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీనిపై ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఆస్ట్రేలియాలో గత ఏడాది ఆమోదించిన చట్టం ప్రకారం పనిగంటలు ముగిసిన తర్వాత ఉద్యోగులు కాల్స్, ఈ మెయిల్స్‌ను నిరాకరించవచ్చు.

## కాంగ్రెస్‌లో కుర్చీ కోసం తుదీ నిర్ణయం ఇంకా దూరం



బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి విషయంలో కీలక నాయకులు సిద్ధరామయ్య మరియు ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ మధ్య అంతర్గత పోరు ఇంకా పూర్తి స్థాయిలో సొమ్మగించలేదు అని తాజా పరిస్థితులు సూచిస్తున్నాయి. గత వారం రోజులుగా అధిష్ఠానం ఈ ఇద్దరితో పలు చర్చలు జరిపి, వివాదాన్ని తాత్కాలికంగా చల్లార్చిందని భావించబడింది. అయితే, డీకే శివకుమార్ ఇటీవల తన సహచరులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ఈ విభేదాలు లోతుగా కొనసాగుతున్నాయని స్పష్టంగా చూపిస్తున్నాయి.ముఖ్యమంత్రి పదవి పంపకాలపై కాంగ్రెస్‌లో వినిపిస్తున్న గుసగుసల మధ్య, డీకే శివకుమార్ తన సహచరులకు వ్యూహాత్మక సందేశం ఇచ్చారు. 'దేవుడు అవకాశాలను మాత్రమే ఇస్తాడు, వాటిని మనం ఎలా వినియోగిస్తామో అదే ముఖ్యం,' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఆయన రాజకీయ ఆశయాన్ని మరియు ప్రధాన మంత్రి పదవి కోసం సిద్ధంగా ఉన్న అవకాశాన్ని సూచిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అదనంగా, 'మార్పుకు సిద్ధంగా ఉండండి' అని సూచించడం ద్వారా, సమీప భవిష్యత్తులో ముఖ్యమంత్రి పీఠంలో మార్పు లేదా అధికార పంపిణీ జరగడానికి అవకాశాలు ఉన్నాయని పరోక్ష సంకేతం ఇచ్చారు.గతంలో సిద్ధరామయ్య మరియు డీకే శివకుమార్ వర్గాల మధ్య తీవ్ర విభేదాల కారణంగా, అధిష్ఠానం జోక్యం చేసుకుని మొదట సిద్ధరామయ్యకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం, తరువాత డీకే శివకుమార్‌కు అధికార బదిలీ చేయడం అనే అంతర్గత ఒప్పందానికి వచ్చినట్టు ఊహాగానాలు వచ్చాయి. అయితే, ఇద్దరు నేతలు బహిరంగంగా దీన్ని ధృవీకరించలేదు. ఇప్పుడు డీకే శివకుమార్ 'మార్పు'పై పరోక్షంగా సూచించడం ద్వారా, కాంగ్రెస్ అధిష్ఠానం మరియు సిద్ధరామయ్యపై ఒత్తిడిని పెంచే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అంతర్గత పోరు కారణంగా కర్ణాటక రాజకీయాలు మరోసారి ఉత్కంఠభరితంగా మారాయి.

## ట్రంప్ సంధి కుదిర్చినా.. మళ్లీకంబోడియా–థాయ్‌లాండ్ మధ్య సైనిక ఘర్షణ



థాయిలాండ్–కంబోడియా సరిహద్దు మళ్లీ సైనిక ఘర్షణ తో భగ్గుమంది. సోమవారం కంబోడియా దళాల దాడిలో ఓ థాయ్ సైనికుడు మృతి చెందడంతో ఈ ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి. థాయ్ వైమానిక దళం భారీగా దాడులు చేపట్టింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబులు కురిపించింది. థాయ్‌లాండ్ సైనిక ప్రతినిధి మేజర్ జనరల్ వింథాయ్ సువారే మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున ఈ ఘర్షణ మొదలైనట్లు తెలిపారు. కంబోడియా దళాలు కాల్పులు మొదలుపెట్టినట్లు వెల్లడించారు. తమ దళాలకు చెందిన ఒక సైనికుడు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు గాయపడినట్లు పేర్కొన్నారు. ఈ వాదనను కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ తోసిపుచ్చింది. థాయ్ దళాలే తొలుత ప్రహ్ విహియార్ ప్రావిన్స్‌లో కాల్పులు జరిపినట్లు పేర్కొంది. ఈ ఏడాది కౌలాలంపూర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో థాయ్‌లాండ్–కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇది గడిచిన కొన్ని నెలలకే పరిస్థితి మళ్లీ యథాస్థితికి రావడం గమనార్హం. ట్రంప్ ఆపినట్లు చెప్పుకొనే 8 యుద్ధాల్లో థాయ్–కంబోడియా ఘర్షణ ఒకటి.

## మళ్లీ భగ్గుమన్న కిలోవేయ అగ్నిపర్వతం

అమెరికాకు చెందిన హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన కిలోవేయ మరోసారి భగ్గుమంది. అగ్నిపర్వతం నుంచి లావా పెద్దఎత్తున ఉబికివచ్చి వంద అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం అగ్నిపర్వతం బద్దలైనట్టు అధికారులు తెలిపారు. హవాయి జాతీయ ఉద్యానవనం లోపలున్న కాల్డెరా (తాత్కాలికంగా ఏర్పడే పెద్ద గొయ్యి)లోనే లావా నిలిచిపోయిందన్నారు.




# నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతా

♦ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**జయశంకర్ భూపాలపల్లి (మంథని),డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి):**





నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతానని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు సోమవారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సెంటిలియోన్, టీ వర్క్ కంపెనీల ఆఫీస్‌లను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్నరని అన్నారు. రెండేళ్ల కాలంలో మంథనికి కేవలం రెండు సంస్థలు తీసుకువచ్చి గొప్పలు చెప్పుకున్నారని, రెండు సంస్థల్లో కేవలం 22మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీసీ ఎస్సీ, మైనార్టీ కులంలో పుట్టకపోయినా బ్రాహ్మణుడిగా పుట్టినా ఈ వర్గాల ప్రజలు మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తున్నారని అన్నారు రాజ్యాంగం ప్రకారం దేశంలో పదేండ్లు రిజర్వేషన్‌లు ఉండాలని, ఎక్కువైతే మరో పదేండ్లు ఉండాలని, అందరూ సమానంగా బతుకాలని, సమానంగా ఎదుగాలని రాసిపెట్టిన అంశం మీకు తెలుసో తెలియదో సమాధానంచెప్పాలన్నారు. 78ఏండ్ల స్వతంత్ర్యంలో 50ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని ఏలితే 40ఏండ్లుగా మంథని నియోజకవర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం ఏలుతాందని అన్నారు. నేను లేనప్పుడు మా తమ్ముడు స్థానికంగా ఉండి కేసుల పెట్టంచదు కానీ నౌకర్లు ఇప్పస్తదు, అన్నం పెడుతాదని ఎమ్మెల్యే చెప్పాడని ఆరోపించారు అయితే మీ తమ్ముడి పేరు మీద ఆన్‌లైన్‌లో చూస్తే ఆరు కంపెనీలు కనిపిస్తున్నాయని, మరి అందులో నుంచి ఒక్క కంపెనీని కూడా ఇక్కడకు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే మంథనికి తీసుకువచ్చిన సెంటిలియోన్ కంపెనీ ద్వారా 17మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారికి రూ.12నుంచి 15వేల జీతాలు ఇస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు.మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తే అమెరికా చైనా ఎక్కడెక్కడో దేశాలకు పోయి వందల కోట్లు తెస్తున్నా అనిచెప్పన్న మంథని ఎమ్మెల్యే అందులో ఒక్క రూపాయైనా మంథనికి తీసుకువచ్చాడా అని ప్రశ్నించారు. టీవర్క్స్ కంపెనీ అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొప్పగా ఆలోచన చేసి మాజీ సీఎం, మాజీ మంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వరంగ సంస్థలో మంథని ఎమ్మెల్యే అయ్య పోటో ఎందుకు పెట్టినట్లోనని అన్నారు. మీ సొమ్ముతో ఈప్రాంత ప్రజలకు చెంచడు నీళ్లు పోయకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు మీ తండ్రి పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే మీ కుటుంబం మాత్రమే అమెరికా వెళ్లాలే కానీ ఇక్కడి వాళ్లు ఎవరూ వెళ్లకూడదన్నదే దుద్దిళ్ల ఆలోచన అని అన్నారు. మీ సొంత ఊరు ధన్వాడలోఒక బేంచీ వేయకుండా ఐదురూపాయల సాయం చేయకుండా ఒక్కరికి ఉద్యోగం ఇప్పించలేదన్నారు. తాను మంథని ఎమ్మెల్యేలా హైదరాబాద్‌లో పుట్టలేదని, ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేయాలన్నదే తన తపన అని, ఈ క్రమంలో మీ మెడలు వచ్చి ప్రజలకు పని చేయించడానికే మా పోరాటం అన్నారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి అధికారంలోకి రావచ్చనే అహంకారం మంథని ఎమ్మెల్యేదని, కానీ నీరో చక్రవర్తిలాంటి వాళ్లే మట్టిలో కలిసిపోయారని, ప్రజలు చైతన్యం అవుతున్నారని ఆయన అన్నారు. తమపై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను కొనుగోలు చేసినా, తమను జైలుపాలు చేసినా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, కంఠంలో చివరి శ్వాస ఉన్నంత వరకు దుద్దిళ్ల కుటుంబం వేల కోట్ల సంపాదనపై ఉన్న దృష్టి మీద సమాజాన్ని మెల్కొపేలా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు

♦ భిన్నత్వంలో ఏకత్వంపై విద్యార్థులకు అవగాహన.

♦ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత.

**ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు మోడల్ స్కూల్లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పెరక సునీత తెలిపారు. అనంతరం భిన్నత్వంలో ఏకత్వంపై విద్యార్థులకు అవగాహన అవగాహన కల్పించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ మంత్రి

♦ ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి డిసెంబర్ 8(వుదయం ప్రతినిధి):**



స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని, రాయపర్తి సర్పంచ్ అభ్యర్థి చందు లక్ష్మి మల్లయ్య లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి, సమావేశం లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. మండలంలోని అభ్యర్థులు బండి రాజబాబు, పుల్ల కల్యాణ, జలగం మల్లయ్య, బల్లూరి యాకయ్య, వంగాల యాకమ్మ, గిరికే స్వప్న, మద్దతుగా గ్రామాలలో ప్రచారం చేసి అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గుడిపూడి గోపాలరావు మండల చేరిక కమిటీ కన్వీనర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పీటీసీ రంగ కుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, లేత ఆకుల రంగారెడ్డి, మండల నాయకులు అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు

♦ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్, డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :**




క్షయ, ఎయిడ్స్ పై అధికారుల సదస్సు లో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో నేడు ఎంజీఎం అకాడమిక్ హాల్ వరంగల్ నందు డిఏపిసిఓ యూనిట్ మరియు టీబి యూనిట్ వరంగల్ సిబ్బందితో సమన్వయ మీటింగ్ నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ, టీబీ అలర్ట్ ఇండియా, డిఏపిసిఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ఒకదానికి ఒకటి సంబంధము ఉన్నదనీ ఆయన తెలిపారు.ఒక వ్యాధికి గురి అయిన వారు మరో వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో క్షయ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం పై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో క్షయ ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ క్షయ వ్యాధులకు ముందుగా తగిన పరీక్షలు చేయించుకొని డాక్టర్ల ఆదేశాల ప్రకారము క్రమము తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు ఎక్కువ శాతం తగ్గే అవకాశం ఉంటుంది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని అవగాహన కల్పించుకొని చికిత్సలు తీసుకోవాలని కోరారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, నిరంతర జ్వరము బరువు తగ్గిపోవడం రాత్రి చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం అలసట ఆడుకోవడానికి శక్తి లేకపోవడం కనిపిస్తాయి అని తెలిపినారు.

ఎయిడ్స్ వ్యాధి అపరిచితుల వ్యక్తులతో లైంగిక సంబంధాలు కల్పితమైన సూదులు రక్తమార్పిడి వలన వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ డిఏపిసిఓ యూనిట్ టీవీ యూనిట్లు సమన్వయముతో పనిచేసే అన్ని జిల్లాలలో వ్యాధిగ్రస్తులు విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు.డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ టిబి ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ మోహన్ సింగ్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్, క్షయ యూనిట్, డిఏపిసిఓ యూనిట్ నియంత్రణ సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బోనం సమర్పించిన మంథని

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని బెగులూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతరలో సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పాల్గొని స్వామివారికి బోనం సమర్పించారు. గ్రామంలో రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తున్న క్రమంలో స్వామివారిని దర్శించుకుని బోనం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల ను నిర్వాహకులు, ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఓదెలు,సుంకే మధు,తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సమావేశం



♦ అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) :**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రక్తదానం సహా మానవతా సేవల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చే సహాయం అమూల్యమని పేర్కొన్నారు.అంతేకాకుండా,రాష్ట్ర పాలకవర్గానికి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులు నియామకాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులను త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు.రాష్ట్రంలో అవసరమైన చోట్ల రెడ్ క్రాస్ సొసైటీలకు భూ కేటాయింపు, నూతన భవనాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలో వివరించనున్నట్లు తెలిపారు.తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నెలసరి ఆర్థిక సహాయ పథకం అమలు జరగేందుకు ప్రభుత్వం దృష్టికి తప్పక తీసుకువెళ్తానని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సమావేశం ముగింపులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించి, నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, తోట రాజశేఖర్, కె. ప్రసాద్ రావు, జనార్దన్ రావు, మహేందర్ రెడ్డి, జిల్లా చైర్మన్లు గోలి అమరేందర్ రెడ్డి, ఎం. రాజేశ్వర్ రావు, మామిడి భీమ్ రెడ్డి, సాయి చౌదరి, భాస్కర్ రెడ్డి, వనజ రెడ్డి, వరప్రసాద్, కేశవ రెడ్డి, గంగేశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజన్న, కోటేశ్వరి, రాధాకృష్ణ, విజయ్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పల్లీవేట

♦ పల్లివేట దాతగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

♦ ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్.

♦ అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగిన నర్సంపేట

♦ కార్యక్రమం నిర్వహణ శబరిమలై దేవాలయ మేల్ శాంతి, తాంత్రికవేత్త శంకరన్ నంబూద్రి

**నర్సంపేట ,డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి;**



పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం సిల్వర్ జూబ్లీ మండల పూజల మహోత్సవాల్లో భాగంగా సోమవారం అయ్యప్ప స్వామి పల్లి వేట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినారు. పల్లివేట, మహా అన్నదానదాతగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వ్యవహరించగా అయ్యప్ప స్వామి సర్వ సైన్యాధ్యక్షునిగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ వ్యవహరించారు. శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ట్రస్ట్ కమిటీ సభ్యులఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పల్లివేట కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమ నిర్వహణ శబరిమలై దేవాలయ మేల్ శాంతి, తాంత్రికవేత్త శ్రీమాన్ బ్రహ్మశ్రీ, శంకరన్ నంబూద్రి, హైదరాబాద్ మహా శాస్త్ర సేవ సంఘం ట్రస్ట్ బాధ్యులు, గురుస్వామి డాక్టర్ సుధగాని రాజుగౌడ్, నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో కార్యక్రమాన్ని నిర్వహించినారు. గణపతి హోమం తోపాటు పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరిమలై నుండి హాజరైన వాయిద్య కళాకారులు, మనిషి వివిధ వేషాదారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయ్యప్పస్వామి ఊరేగింపుగా పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణ పార్క్ వద్ద పూంగివనంలో తాంత్రిక వేత్త మేల్ శాంతి శంకరన్ నంబూత్రి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అయ్యప్ప స్వామి పల్లివేటలో భాగంగా మున్సిపాలిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సెట్టులో అచ్చ దయాకర్ అయ్యప్ప విగ్రహాన్ని తలపై ఎత్తుకొని వేటకు వెళ్లే విధానాన్ని ప్రదర్శించారు. పట్టణం మొత్తం కాషాయ రంగుతో చూడముచ్చటగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలదారులు భక్తులు చేపట్టిన అయ్యప్ప స్వామి శరణు ఘోషతో పట్టణం మారుమ్రోగింది. డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు రైతులు అన్ని వర్గాలు సుఖసంతోషాలతో విలసిల్లాలని స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. మనం ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మం మనల్ని కాపాడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని కాపాడుటకై కంకణ బద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కాట భాస్కర్, పలువురు అధికారులు, ప్రజలు రాజకీయ నాయకులు అన్ని వర్గాల వారు, దేవాలయ గురు స్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న, ఆయిల్ ఫామ్, మిర్చి రైతులకు మాత్రమేయూరియాపంపిణీ



♦ యాసంగి వరి పంట వేసుకునే రైతులు తొందరపడవద్దు.

♦ మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్.

**ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):**

ప్రస్తుతం మండలంలోని 21 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి వస్తున్న యూరియా మొక్కజొన్న, ఆయిల్ ఫామ్, మిర్చి పంటలు వేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వము యూరియాను అందజేస్తుందని యాసంగి వరి పంట వేసుకునే రైతులు తొందరపడి యూరియా తీసుకోవద్దని వారికి సంక్రాంతి పండుగ తర్వాత యాసంగి పంట పొలాలకు సరిపోను యూరియాను ప్రభుత్వం సప్లై చేస్తుందని తెలుపుతూ ప్రస్తుతము పైన పేర్కొన్న మూడు పంటలకు సంబంధించిన రైతులు మాత్రమే యూరియాను పంటలకు సంబంధించిన రసీదులు పంటల ఆరోగ్య దీపిక కార్డును తీసుకొని వచ్చి ఆయా కేంద్రాల వద్ద రైతులు యూరియాను తీసుకోవాలని మిగిలిన రైతులు తీసుకోకూడదని రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 4వేల ఎకరాలు మొక్కజొన్న పంటలు సాగవుతున్నాయని, 400 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంటలు సాగవుతున్నాయని, 200 ఎకరాలు మిర్చి పంటలు సాగుతున్నాయని పైన పేర్కొన్న పంటలకు ఇప్పటివరకు 4వేల యూరియా బస్తాలను రైతులకు అందజేసినట్లు తెలుపుతూ, యాసంగి వరి పంటలు వేసుకునే రైతులు తొందరపడి ఇప్పుడే యూరియాను తీసుకొని స్టాక్ వేయకూడదని తెలుపుతూ, సంక్రాంతి పండుగ తర్వాత యాసంగి వరి పంటలకు సరిపోను యూరియా ప్రభుత్వం నుండి సరఫరా అవుతుందని మండల రైతులకు ఏవో తెలిపారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి

♦ కుటుంబానికి ఆర్థిక సహాయం

♦ స్వతంత్ర అభ్యర్థి అజ్మీర రాజునాయక్

**ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పిండి దూడయ్య(68) అనారోగ్యంతో మృతిచెందగా మృత దేహాన్ని స్వతంత్ర సర్పంచి అభ్యర్థి అజ్మీర రాజునాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర వార్డు అభ్యర్థులు జంగిలి రాజ్ కుమార్, మహంకాళి నరేష్, జాటోత్ రాజేంద్రప్రసాద్, గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలి

♦ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి):**



అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, డీఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యక్రమాల సమాచారమివ్వాలి

♦ కార్పొరేటర్ సువర్ణ సురేష్, ఎస్ ఐ నరేష్..

**వరంగల్ తూర్పు,(వుదయం ప్రతినిధి);**



ఖిలా వరంగల్ తూర్పు కోట పరిధిలో ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు ఆ సమాచారమివ్వాలని మిల్స్ కాలనీ ఎస్సై లావుడ్యా నరేష్, 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. సోమవారం ఖిలావరంగల్ తూర్పు కోట అఖిల పక్షం ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, అనుమతి లేకుండా మద్యం విక్రయించినా, కొన్నా, జూదం తదితర అసాంఘీక కార్యకలాపాల సమాచారాన్నిస్థానిక పోలీసులకు అందించాలనిసూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసై జీవితాలను ఆగం చేసుకోవద్దనిసూచించారు. మత్తు పదార్థాలను అమ్మేవారు, కొనే వారిపై కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. వివరాలను మిల్స్ కాలనీ సీఐ 8712685119, ఎస్సై 8712685092 నంబర్లకు తెలియజేయాలన్నారు. కార్యక్రమం లో తూర్పు కోట అఖిలపక్ష నాయకులు కందిమల్ల మహేష్, సంగరబోయిన విజయ్, బోయిని దూడయ్య, నర్రా ప్రతాప్, గన్నారపు రమేష్, సుంచు జగదీశ్, సంగరబోయిన చందర్, బెడద వీరన్న, అర్సం రాంబాబు, వనపర్తి ధర్మరాజు, అల్లం కేశవరాజు, బోలుగొడ్డు శ్రీనివాస్, ఏసీరెడ్డి రమేష్, నలివెల రవీందర్, తగరపు వేణు, బిల్ల రవి, మేకల కుమార్, కలకొట్ల కుమార్, బోలుగొడ్డు అమృత్, నంద్రే అమర్, చింతం రమేష్, బిల్ల కిశోర్, సుంచు వీరన్న, రాజమల్లు, ప్రతాప్, బేర వేణు, బండి కృష్ణ, బేర నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారు

♦ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

♦ ప్రతి అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలి

♦ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి):**



ఇప్పటికి గులాబీ కండువా తోపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు సోమవారం మహాదేవపూర్ మండలంలో పర్యటించిన అయన మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యనాయకుల కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు ఈసందర్భంగా ఆయన మాటాడుతు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని అని అన్నారు.పదేండ్లలో బీఆర్ఎస్ ప్రబుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని,పల్లె ప్రగతికి బాటలు వేసిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు పర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో గులాబీ కండువా వేసుకుంటే ఆదరిస్తూ, ఆశీర్వదిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఇప్పటికి గులాబీ కండువా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత, నాయకులు శ్రీపతి బాపు, ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, అలీం, సల్మాన్ ఖాన్, తడకల రమేష్, హసీం, కృష్ణ, పోత వెంకటస్వామి, తోట మొగలి,మిన్ను, తోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

♦ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి):**




జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, సంబంధిత విభాగాల సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పౌర సరఫరాలు, సహకార, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న సందర్భంగా రైతుల నుండి వరి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరి రాబడి గరిష్ట స్థాయికి చేరుతున్న ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ, ఆలస్యం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కేంద్రాలకు తెస్తున్న వరిలో తేమ శాతం ప్రతిరోజు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీలు, తూకాలు, రిజిస్టర్లు ఇతర సామగ్రి సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే 24 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయబడతాయని, ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. పీక్ సీజన్ సమయంలో ప్రత్యేక నిఘా బృందాలు ఫీల్డ్‌లో నిరంతరం పర్యటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమం – విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ**





**కర్నూలు, డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** బాలల సంక్షేమం – విద్యా ప్రమాణాల మెరుగుదల కు కృషి చేస్తున్నాం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ మంగళవారం పెద్దపాడు లో దామోదరం సంజీవయ్య బాల సదనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వసతి గృహ అధ్యాపకులు చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా బాల్యవివాహాల నివారణ అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చైర్‌పర్సన్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. తదనంతరం వసతి గృహంలోని డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల పడక గదులను పరిశీలించి అందిస్తున్న సదుపాయాలపై సమగ్రంగా ఆరాతీశారు. విద్యార్థులతో ప మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, భోజనం, చదువు, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బాల సదనాల్లో విద్యతో పాటు బాలల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పిస్తూ,పిల్లలు బయటి ప్రపంచంలో ఎలా మెలగాల, అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అని అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. బాల సదనం లో వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని,పిల్లలు బాగా చదువుకోవాలని, ధైర్యంగా జీవించాలని ఆమె సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ, పిల్లల శ్రేయస్సును ప్రాధాన్యంగా తీసుకుని, బాగా చూసుకోవాలని ఆమె సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, బాల సదనం లో 48 మంది పిల్లలు ఉన్నారని, వీరికి మెరుగైన వసతులను కల్పించాల్సిన అవసరం ఉందని, వీటిని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..బాల్య వివాహాలు చేయకూడదని, ఈ మేరకు తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు..సమాజంలో ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా జీవించేలా ఆడపిల్లలకు చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ రోహిణి, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ రాయపాటి శైలజ ను కలిసిన ఏపీ ఎడ్యుకేషన్ అండ్ ఇన్ ఫాస్ట్రక్చర్ డైరెక్టర్ జి. నాగముని

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** అనంతరం జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమ కార్యక్రమాలు, బాల్య వివాహాల నిర్మూలన, తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అంతర్గత ఫిర్యాదుల కమిటీలు కార్యకలాపాలపై చర్చించారు. అనంతరం మహిళా కమిషన్ చైర్ పర్సన్, కలెక్టర్, రాయపాటి శ్రీనివాస్ డి.ఎస్.పి ఉపేంద్ర బాబుతో కలిసి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే బ్రోచర్ ను విడుదల చేశారు.



## శుభం ది రెంటల్ బోటిక్ స్టోర్‌ను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూల్ నగరంలో ఆనంద్ సినీ కాంప్లెక్స్ పక్కన గల యుకాన్ లెజెండ్ కాంప్లెక్స్ లో శుభమ్ ద రెంటల్ స్టోర్ బోటిక్ ను మంత్రి టీజీ భరత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మన స్టోర్ నందు బనారస్, సిఫాన్, జార్జెట్, బ్రిడల్ – లెహంగాస్, జువెలరీ ప్రీ వెడ్డింగ్ షూట్, ఫ్రాక్స్, మెటర్నిటీ ఫ్రాక్స్, బ్లేజర్స్ – ఇండోవిస్టార్, ఎతనిక్, షేర్వానీస్ వంటి అన్ని రకములు లభించును. కర్నూలు నగరంలో ఇటువంటి షాప్ ఎక్కడ లేదు మనదే మొట్టమొదటి స్టోర్ అన్నారు. ఈ ఐటమ్స్ అన్ని ఆన్లైన్లో తెచ్చినవి కాదు బాంబే, సూరత్, ఢిల్లీ లోగల ఫ్యాక్టరీలకు వెళ్లి తెచ్చినమన్నారు అందరికీ అందుబాటు ధరలలో, మంచి నాణ్యతతో కూడిన ఐటమ్స్ మన స్టోర్ నందు లభ్యమవునన్నారు కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో చింత సురేష్ బాబు, శారద, జ్యోతి, సాయి భువనచంద్ర, సాయి అభిషేక్, సాయి సమర్త్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి లక్ష్యం కేటాయింపు

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



**ఢిల్లీ / అమరావతి డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి** కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని సోమవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఢిల్లీలో కలిశారు. ఆంధ్ర పౌర సరఫరాల సంస్థ 25 రోజులలో 2.69 లక్షల మంది రైతుల నుండి 17.37 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసిందని కేంద్ర మంత్రికి తెలిపారు. రోజువారి సేకరణకు గాను 90 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను సంతోషం నింపే విధంగా రెవెన్యూ వ్యవసాయ శాఖ తో కలిపి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి దృష్టికి తెచ్చారు. తీసుకున్న ధాన్యానికి గాను 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ చేసేమని తెలిపారు. ఏడు కోట్ల 87 లక్షల గోనెసంచాలను సిద్ధం చేసి రైతులకు అందించామని తెలిపారు. గత 15 రోజుల్లో రాష్ట్రం ఇ ప్పటికే 96 వేల మెట్రిక్ టన్నుల 10% బ్రూక్ అండ్ రైస్ ను డెలివరీ చేసిందన్నారు. రాష్ట్రంలో రైస్ మిల్లులు వారి డెలివరీ సమయాలను చేరుకోవడానికి పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. సీఎంఆర్ ని సకాలంలో స్థిరంగా పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ మాత్రమేనని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రశంసించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి ప్రహ్లాద జోషి జనవరి నుండి గోధుమలు రాగులను అదనంగా కేటాయించటానికి అంగీకరించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని నాదెండ్ల ప్రహ్లాద దృష్టికి తీసుకెళ్లారు. మధ్యాహ్న భోజనం పథకం కింద రైతులు మిల్లర్లు గొడవల నుండి వివరాలను పూర్తిగా వీక్షించటానికి వీలు కల్పించే క్యూఆర్ కోడ్ ఆధారిత బ్యాక్ ట్రాకింగ్ వ్యవస్థను అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని నాదెండ్ల తెలిపారు. పిడిఎస్ బియ్యానికి సైతం క్యూఆర్ కోడ్ అమర్చేలా జనవరి నుండి వ్యవస్థ అమల్లోకి తీసుకొస్తున్నామన్నారు. అరటి కొన్ని పంటల విషయాల్లో అనుకోని విధంగా దిగుబడి వచ్చిందని, పొగాకు మామిడి ప్రతి పంటల విషయంలో రైతులను ప్రభుత్వం ఆదుకుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పెట్టుబడిల కోసం అనేక సందర్భాల్లో మాట్లాడినప్పుడు వారికి ల్యాండ్ చూపించాల్సిన అవసరం ఉందని పెట్టుబడులు పెట్టే వారికి భూ కేటాయింపులు చేయాలని వస్తుందని అవసరాన్ని బట్టి అమరావతిలో భూసేకరణ చేస్తున్నామని ప్రహ్లాద జోషి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర తీర ప్రాంత జిల్లాల్లో ఆగస్టు 20 25 నుండి రాగి పంపిణి ప్రారంభించింది అని 16 వేల మెట్రిక్ టన్నుల రాగి పిడిఎఫ్ తో పాటు పంపిణీ చేస్తున్నమన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి


**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి:** సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి అని సావిత్రిబాయిపూలే ఫాతిమాషేక్ జయంతుల ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో నేషనల్ ఓ బి సి మోర్చ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, సి.పి.ఐ.పార్టీ నాయకులు జగన్నాథం, బహుజన నాయకులు శేషఫణి,కైలాష్ నాయక్, విద్యార్థి నాయకులు భరత్ కుమార్ ఆచారి,సీమకృష్ణ , పగడాల ఆనంద్ బాబు, వి.వి.నాయుడు, విజయ్ భాస్కర్,యం ఆర్ పి ఎస్ నాయకులు కుమార్ మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయులు చదువుల తల్లులు, ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు సావిత్రిబాయి పూలే – ఫాతిమాషేక్ ల జయంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు.1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి దళిత బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి భారతదేశంలో ఉన్న మహిళలందరికీ చదువుని అందించడమే కాకుండా సామాజిక సంఘసంస్కర్త గా కూడా వారు ఎన్నో సేవలు చేశారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సావిత్రిబాయి పూలేతో పాటు ఫాతిమా షేక్ ఆనాటి మత ఛాందస వాదుల దాడులను ఎదుర్కొని బాలికలకు విద్యను అందించడంలో సాహసోపేతమైన నిర్ణయం అని ఆమె అన్నారు. సావిత్రిబాయి పూలే అలాగే ఫాతిమా షేక్ లు మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని అటువంటి మహనీయుల జయంతుల ను మన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించక పోవడం మహిళల పట్ల వివక్షత చూపడమే అని ఆమె తెలిపారు. 2025 వ సంవత్సరం జనవరి 3 వ తేదీన




తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారని,కానీ మన రాష్ట్రంలో నేటికీ ప్రకటించక పోవడం కూటమి ప్రభుత్వం బి.సి ల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం కాదా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల విద్య కోసం తన జీవిత కాలం కృషి చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని ఆమె లేని పక్షంలో మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలను చేపట్టవలసి వస్తుందని నాయకులు తెలిపారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టరు వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షురాలు వగ్గ ఈరమ్మ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికే భాను ఆదోని డివిజన్ అధ్యక్షురాలు గుడిపి ఎలీశమ్మ , హసీనా (ఉపాధ్యాయులు), పాలెం రాధ, ఆకుతోట పద్మావతి, హుస్సేన్ బీ, తాటికొండ సుంకమ్మ , కొమ్ము పెద్దక్క షేకున్ బీ, మరియమ్మ , ఈడిగ రంగమ్మ , కళావతి, కన్యాకుమారి,చిరంజీవమ్మ అమీనాబీ, రేవతి, ఖాసీం బీ, దస్తగిరమ్మ , ఖాజాబీ, సులోచన, వెంకటలక్ష్మీ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొట్టిన వైద్యులు

- వైద్యులు లేకపోవడంతో అవస్థలు పడిన రోగులు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు వేడుకోలు



**నాయుడుపేట, డిసెంబర్ 8, వుదయంప్రతినిధి:** అది ఓ మారుమూల ప్రాంతం...! నియోజకవర్గానికి మరియు రెవెన్యూ డివిజన్, మండలానికి చివరి ప్రాంతం...! ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాల సిబ్బంది వెళ్లినా... వెళ్లకపోయినా...! పట్టించుకోరనే నిర్లక్ష్యం...! అధికారులు మరియు సిబ్బంది నిర్లక్ష్యంతో ఇటు ప్రజలు అటు రోగులు అవస్థలు పడుతున్న విషయం తిరుపతి జిల్లానాయుడుపేట మండలం గొట్టిప్రోలు గ్రామంలో చోటు చేసుకుంటుంది. నాయుడుపేట మండలం గొట్టిప్రోలు గ్రామం మారుమూలంగా ఉంటుంది. ఈ గ్రామానికి ఏ అధికారి తనిఖీలకు వెళ్లాలన్నా అంతగా వెళ్లరనే వాదన వినిపిస్తుంది. ఈ క్రమంలో ఇక్కడ ప్రభుత్వ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తారనే విమర్శలు ఉన్నాయి. ఈ కోణంలోనే గొట్టిప్రోలు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించకుండా డుమ్మా కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సోమవారం గొట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేకపోవడంతో వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన ఇటు రోగులు అటు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాపోయారు. గొట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు మరియు సిబ్బంది సమన్వయ లోపంతో రోగులకు వైద్యం కొరవడుతుందనే వాదనా వినిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే వైద్యులు విధులకు డుమ్మా కొట్టి నిర్లక్ష్య ధోరణితో విధులు నిర్వహిస్తున్నారనే వాదన వినిపిస్తుంది. వైద్యులు నిర్లక్ష్య ధోరణతో విధులు నిర్వహించే విధానంపై ఉన్నతాధికారులు పట్టించుకోరనే విమర్శలు ఉన్నాయి. గొట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే ఇటు వైద్యులు అటు సిబ్బంది జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులను శాసిస్తారనే వాదన బలంగా వినిపిస్తుంది. దీంతో గొట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విషయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తారనే విమర్శలు ఉన్నాయి. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు పట్టించుకోరని ధీమాతో ఇక్కడ విధులు నిర్వహించే వైద్యులు మరియు సిబ్బంది ఎవరికి వచ్చినట్టు వారు విధులు నిర్వహిస్తూ రోగులను నిర్లక్ష్య ధోరణతో చూస్తున్నారనే వాదన వినిపిస్తుంది.



## ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రధనస్సు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతుల నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సంక్షేమ పథకాలు అవకాశం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసీపీర్ హనుమంతు సావిత్రి కృష్ణవేణి మాబు అంజలి సుబ్బయ్య దివ్యాంగులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సహాయం

**అవనిగడ్డ డిసెంబర్08 (వుదయం ప్రతినిధి):** అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహాయం చేశారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రామానగరంలో కుమ్మర్ల బజారుకు చెందిన యర్రారపు లక్ష్మీ తిరుపతమ్మ – వీరాంజనేయులు కుటుంబం నివసించే పూరిల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. బాధితులు సోమవారం అవనిగడ్డలో ఎమ్మెల్యేను కలిసి ప్రభుత్వం ద్వారా గృహం మంజూరు చేయించాలని అర్జీ సమర్పించారు. బాధితుల ఆవేదన విన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా పక్కా గృహం మంజూరు చేయిస్తామని తెలిపారు. బాధితులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ రూ.5వేలు ఆర్థిక సహాయం, దుప్పట్లు, నూతన వస్త్రాలు అందచేశారు.



## ఏటిమొగ గ్రామం నందు కోటి సంతకాల సేకరణ

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి**

**అవనిగడ్డ డిసెంబర్08 (వుదయం ప్రతినిధి ):** నాగాయలంక మండలం, ఏటిమొగ గ్రామ పంచాయతీ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య, విద్య ఎలా దూరమవుతుందో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ప్రైవేటు వ్యక్తులు ఆర్థికంగా బలపడడానికి మాత్రమేనని వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకొస్తే, కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానికి ప్రైవేటు వ్యక్తి చేతుల్లో పెడుతుందని, ప్రజలకు వివరిస్తూ మెడికల్ ప్రైవేటీకరణకు కాలేజీలకు వ్యతిరేకంగా సంతకాలు చేయించారు... ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎంపీటీసీ విశ్వనాథపల్లి నాగబాబు, వైఎస్ఆర్సిపి జిల్లా బూత్ కమిటీల విభాగం అధ్యక్షులు మద్ది చిన్న, వైఎస్ఆర్సిపి జిల్లా కమిటీల సభ్యులు తోట సాయిబాబు, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బండ్రెడ్డి లక్ష్మణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకే రాంబాబు, లంకే శ్రీనివాసరావు, తమ్ము నాగ పరమేశ్వరరావు, అనిమిశెట్టి రాము, తమ్ము నాగ శ్రీనివాసరావు, తిరుమల శెట్టి రవికిరణ్, కొక్కిలిగడ్డ పరమేశ్వరరావు, అవనిగడ్డ సుబ్బారావు, వల్లభనేని కిషోర్ మరియు పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, తదితరులు, స్వచ్ఛందంగా ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు చేశారన్నారు.



## ఘనంగా డాక్టర్ కేఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు



**ఆత్మకూరు డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి.)** ఆత్మకూరు అభిరాం హాస్పిటల్ అధినేత ఆత్మకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ డాక్టర్ కె శ్రవణ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను అభిమానులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిరామ్ హాస్పిటల్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ముందుగా. పూలమాలలతో శాలువాలతో సత్కరించి అభిమానుల కేరింతల మధ్యన ఆయన చేత కేకు కట్ చేయించడం జరిగింది. కేకు మిఠాయిలు అందరికీ పంచి పెట్టడం జరిగింది. సందర్భంగా అభిమానులు వైయస్సార్ సిపి నాయకులు,మాట్లాడుతూ డాక్టర్ కె ఎస్ ఆర్ మాకు ఒక బ్రాండ్ అంబాసిడర్ అని ఆయన యొక్క పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మాకు డాక్టర్ కేఎస్ఆర్ అంటే అంత అభిమానం అని నిరంతరం మాకు ఏ సమస్య వచ్చినా మాకు ముందుండి సమస్యను పరిష్కరిస్తూ మమ్ములను వారి కుటుంబ సభ్యులుగా భావించి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న మా డాక్టర్ గారికి మేం ఎంతో రుణపడి ఉన్నామని. ఈ రూపేనా అయినా ఆయన పుట్టినరోజు వేడుకల్లో నిర్వహించుకుని ఆనందపడతామని మా డాక్టర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించి ఉన్నత స్థితికి ఎదగాలని మేమందరం మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. అభిరామ్ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ మేకపాటి దీప్తి ,మరియు హాస్పిటల్స్ సిబ్బంది. వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధి అభిమానులు ఆత్మకూరు మండలం ఆత్మకూరు రూరల్ మండలం అభిమానులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 119 ఫిర్యాదులు

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 119 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరిత గతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి.

### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

– సర్వ శిక్ష అభియాన్ లో ప్రభుత్వ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి రూ. 1 లక్ష తీసుకొని గూడూరు కు చెందిన సుధాకర్ ఫేక్ ఆర్డర్ కాపీ ఇచ్చి 2 నెలలు పని చేయించుకుని మోసం చేశాడని కర్నూలు, శ్రీరామ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు.

– ఇద్దరు కుమారులు ఉన్నారు . నాకు అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నాకు అన్నం పెట్టే విధంగా చూడాలని , న్యాయం చేయాలని గూడూరు కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు.

– కర్నూలు ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ కు చెందిన కాశీం వలి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన భారతి ఫిర్యాదు చేశారు.

– కర్నూల్ , వెంకాయ పల్లె దగ్గర ఉన్న 1 ఎకర 40 సెంట్ల మా భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, మిలటరీ కాలనీ కి చంద్రమ్మ ఫిర్యాదు చేశారు.

– కర్నూలుకు చెందిన బొజుగు కిషోర్ రూ. 11 లక్షల 10 వేలు తీసుకొని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఫేక్ లెటర్ ఇప్పించి మోసం చేశాడని హైదరాబాద్ కు చెందిన దీప ఫిర్యాదు చేశారు.

– పవన్ రెసిడెన్సి ఓనర్స్ వాట్సప్ గ్రూప్ లో నన్ను అవమానిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ కు చెందిన జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు.



– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలనీ లోని "ప్రాథమిక ఆరోగ్యకేంద్రం" ను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ జనార్ధన్ ఆచారి,రాష్ట బీసీ సెల్ కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,నాగేశ్వర రావు,ఖాదర్,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ నగరం కోసం అందరూ కృషి చేయాలి

### కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలంటే అందరు సహకారం అవసరమని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగర పర్యటనలో భాగంగా ఆయన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ 30వ డివిజన్ పర్యటించారు. ఈ సందర్భంగా సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లను సందర్శించి, ఆయా ప్రాంతాల్లో సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ , సెక్రటరీలు పాల్గొన్నారు.



## పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** అనంతరం మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు,షుగర్,క్యాన్సర్ తదితర వ్యాధి లక్షణాలు గుర్తించడంపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది క్షేత్ర స్టయిలో పర్యటించి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలన్నారు, జీవనశైలి వ్యాధులపై మరియు ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్. నవీన్ కుమార్,, సామజిక ఆరోగ్య అధికారి శ్వేత, సచివాలయ ఆరోగ్య కార్యకర్త భారతి , ఆశా కార్యకర్తల మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి

### కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నగరపాలక అధికారులు త్వరగా పరిష్కరించాలని కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా నగర ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిపై సంబంధిత శాఖాధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలు పరిష్కారం పై అలసత్వం వహించవద్దని సంబంధించిన అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ , సూపరింటెండింగ్ ఇంజినీర్ చెన్నకేశవ రెడ్డి , డెప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శ్రీమతి శైలజ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు, హలో యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో అనే నిదానంతో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లని సోమవారం నాడు పోలీస్ స్పందన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా హుస్సేన్ పీరా మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు పట్టుకునే మత్తు పదార్థాల రవాణా కేసులో అధిక శాతం యువకులే పట్టుబడుతున్నారని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులు యువకులు చిన్న వయసు నుండే డ్రగ్స్, గంజాయి, గుట్కా, మద్యం లాంటివి సేవించడం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా విద్య ఉద్యోగం భవిష్యత్తు దెబ్బతినడంతో పాటు చిన్నచిన్న ఆనందాలు, సమాజశాంతి శాశ్వతంగా దెబ్బతింటుందని ఆయన అన్నారు, విద్యార్థులు యువకుల ప్రవర్తన పైన తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించాడు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో యువకుల్లో మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాల పైన అవగాహన కల్పించేందుకు పోస్టర్లు కరపత్రాలతో ప్రచారం చేయడం అభినందించదగ్గ విషయమని ఆయన తెలిపారు యువతను తప్పుదోవ పట్టించే గంజాయి మాఫియా, వ్యాపారులు అక్రమ దందాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ప్రతి విద్యార్థి,యువకుడు కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసి పని చేస్తే గంజాయి డ్రగ్స్ రవాణా ను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మాదకద్రవాలు వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యార్థుల్లో యువకుల్లో అవగాహన కలిగించేందుకు జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు ప్రతి స్కూలు, కాలేజీ, వాడ వాడలో మండల లో, ప్రచారం నిర్వహించడంతోపాటు సెమినార్లు, ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు మత్తు పదార్థాల వ్యసనం ఒక వ్యక్తి సమస్య కాదని అది కుటుంబం, సమాజం పైన, ప్రభావం చూపే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున యువకులు ఆలోచించి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువు పైన, క్రీడల వైపు దృష్టి సారించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీధర్, చాంద్ బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగరనాయకులు చంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

### గోదావరి పుష్కరాల నాటికి

## కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు పూర్తి

- మంత్రి కందుల దుర్గేష్
- అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల మౌలిక వసతుల కల్పనకు కృషి
- కోటసత్తెమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని సారె సమర్పణ
- పట్టణంలోని నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహణ
- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని ప్రార్థన



**నిడదవోలు డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి** కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు చేపట్టి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ తల్లి దేవాలయాన్ని తిరునాళ్ళ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకున్నారు. శంఖ చక్ర గద అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయంభూ విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యం కోసం కోటసత్తెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం నిడదవోలు పట్టణంలో వేంచేసి ఉన్న నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పళ్లు సమర్పించారు. ఈ సందర్భంగా మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య కోటసత్తెమ్మ ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ తో పాటు నిడదవోలు మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని స్థానికంగా కొలువైన శక్తి స్వరూపిణులు కోటసత్తెమ్మ తల్లి, నంగాలమ్మ తల్లిని మంత్రి దుర్గేష్ ప్రార్థించారు.



## వైసీపీ గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు

**పెండ్లిమర్రి, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, పాత సంగటి పల్లె పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని వెల్లటూరు ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి స్వగృహ పరిసర ప్రాంతంలో మండల కన్వీనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం విశేషం..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి కడప జిల్లా అధ్యక్షుడు పోచం రెడ్డి వీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరేన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేయటానికి గ్రామస్థాయి నుంచి కమిటీల రూపంలో బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారని, ఈ కమిటీ నిర్మాణ ప్రక్రియను రాష్ట్రంలో తొలిసారిగా కడప పార్లమెంటు లోని కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభించటం గర్వకారణం అని తెలిపారు.. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షిస్తూ ఈనెల 15 వ, తేదీ లోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించినట్లు తెలిపారు.. ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని కోరారు కమిటీల్లో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్ బోర్డుకి లింక్ అవుతుందని సంక్రాంతి కల్లా వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు ఈ కమిటీలు అవిశ్రాంతంగా పోరాడాలని, పనిచేయాలని పిలుపునిచ్చారు.. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్ర బిందువుగా ఉంటారని రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శిస్తూ పేదల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు




## నేడు ఆర్‌సిపి 10 వ ఆవిర్భావ దినోత్సవం

### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** రాయలసీమ అభివృద్ధి కోసం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిదని, ఈ పది సంవత్సరాలు రాయలసీమ అభివృద్ధి కోసమే పని చేసిందని, భవిష్యత్తు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టనుందని,రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్సిపి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాయలసీమ ప్రాంతం పేరు గొప్ప ఊరు దిబ్బగా అన్నట్టు, గతంలో పనిచేసిన అనేకమంది ముఖ్యమంత్రి రాయలసీమ వారే అయినప్పటికీ రాయలసీమ ఎందుకు ఎడారిగా మారిందో! ఎందుకు నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతుందో! విద్య వైద్యం ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు, దేశాలకు వలసలు వెళ్లటానికి ఎవరు కారకులని ఆయన ప్రశ్నించారు.అధికార దాహం కోసం కూర్చున్న కొమ్మనే నరుక్కున్న గనులు మన నేతలని ఆయన అన్నారు.అందరూ ముఖ్యమంత్రులు రాయలసీమ అభివృద్ధి కోసమే పనిచేసుంటే! ఈరోజు ఎందుకు వెనకబడినదని ఆయన విమర్శించారు.ఆనాడు విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సీమవాసులందరూ వారితో కలిసి పోరు చేసి సాధించుకున్నారని, ఇప్పుడు కడప ఉక్కు రాయలసీమ హక్కు అని నినాదాలు ఇచ్చే వారే కరువయ్యారని ఆయన పెదవి విరిచారు.పాలకులు చేసిన తప్పులనే మళ్లీమళ్లీ చేస్తున్నారని, ఆనాడు హైదరాబాదును అందరూ అభివృద్ధి చేసి వట్టి చేతులతో ఇక్కడికి వచ్చిన సంగతి మరచిపోయి, మళ్లీ ఇప్పుడు అమరావతి పేరుతో ఉన్నవన్నీ అక్కడికే తరలిస్తున్నారని ఇది కూడా ఏదో ఒక రోజు చేతులను జేబులో పెట్టుకుని వచ్చే రోజులు వస్తాయని, దీనిని గుర్తించక ఇలానే చేసుకుంటూ పోతే చివరికి సీమలో మిగిలేది సమాధులేనని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో రాయలసీమ కోసమే పనిచేసే పార్టీలు ఎంతైనా అవసరమని భావించి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశామని, రాయలసీమ అభివృద్ధి కోసమే పనిచేస్తున్న ఈ పార్టీకి భవిష్యత్తు రోజులలో ప్రజా ఆదరణ మరింత పెరుగుతుందని, ప్రజలందరిని ఐక్యం చేసి రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వాలను నిలదీస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్ది రామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాష, కార్యదర్శి వర్గ సభ్యులు మదగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రమేష్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

**రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజకీయ ప్రముఖులు, నాయకులు**

**పోట్లదుర్తి, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ నాయుడు మాతృమూర్తి రత్నమ్మ పెద్దకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు వైయస్సార్ కడప జిల్లా పోట్లదుర్తి గ్రామం నందు సీఎం రమేష్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఇటీవల రత్నమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ, రత్నమ్మకు సద్గతులు ప్రాప్తించాలని ఆకాంక్షించారు. తన బిడ్డలను వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాలలో రాణింప చేసేలా తల్లి రత్నమ్మ తీర్చిదిద్దారని, వారు రానున్న రోజులలో దేశానికి మహత్తర సేవలు అందించాలని కోరారు. అనంతరం సీఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మంత్రులు అచ్చెనాయుడు, చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఎమ్మెల్సీ గ్రీష్మ, పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



## టీటీడీ కళ్యాణ మండపాలను పరిశీలించిన పులివెందుల బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి

**పులివెందుల, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కల్యాణ మండపాలను పరిశీలించేందుకు బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పులివెందుల టీటీడీ కల్యాణ మండపం వద్ద వారికి కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ కల్యాణ మండపాలను వెంటనే పూర్తి చేయాలని టీటీడీ కల్యాణ మండపాలు 80% పూర్తి అయ్యినాయి మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొరడమైనది .దీనివల్ల సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, నవీన్ ,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆన్ ది జాబ్ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేత

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి:** కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల కు చెందిన సీజ్ మరియు ఈ ఈ టీ విభాగాల విద్యార్థులు ఒక నెలపాటు నిర్వహించిన ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజెట్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (గ్ప్రరేక్), కర్నూలులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించబడింది. ఒక నెల రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో కంప్యూటర్ & ఐటీ ఫండమెంటల్స్, ఎం.ఎస్. ఆఫీస్, టెక్నికల్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ప్రాక్టీసెస్ వంటి అంశాలపై విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస రెడ్డి శనివారం నాడు పుల్లారెడ్డి కళాశాల కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించిన కార్యక్రమం లో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన లెక్చరర్లు వై.వి. రామకృష్ణ, డి. మల్లికార్జున పార్థ సారథి పటేల్, విద్యార్థుల హాజరు, నేర్చుకున్న నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులను పరిశీలించి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ.. వొకేషనల్ విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించడానికి ఈ తరహా శిక్షణలు ఎంతో సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులు గ్ప్రరేక్ మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి కు ధన్యవాదాలు తెలిపారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 119 ఫిర్యాదులు

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 119 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరిత గతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

– సర్వ శిక్ష అభియాన్ లో ప్రభుత్వ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి రూ. 1 లక్ష తీసుకొని గూడూరు కు చెందిన సుధాకర్ ఫేక్ ఆర్డర్ కాపీ ఇచ్చి 2 నెలలు పని చేయించుకుని మోసం చేశాడని కర్నూలు, శ్రీరామ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు.

– ఇద్దరు కుమారులు ఉన్నారు . నాకు అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నాకు అన్నం పెట్టే విధంగా చూడాలని , న్యాయం చేయాలని గూడూరు కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు.

– కర్నూలు ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ కు చెందిన కాశీం వలి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన భారతి ఫిర్యాదు చేశారు.

– కర్నూల్ , వెంకాయ పల్లె దగ్గర ఉన్న 1 ఎకర 40 సెంట్ల మా భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, మిలటరీ కాలనీ కి చంద్రమ్మ ఫిర్యాదు చేశారు.

– కర్నూలుకు చెందిన బొజుగు కిషోర్ రూ. 11 లక్షల 10 వేలు తీసుకొని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఫేక్ లెటర్ ఇప్పించి మోసం చేశాడని హైదరాబాద్ కు చెందిన దీప ఫిర్యాదు చేశారు.

– పవన్ రెసిడెన్సి ఓనర్స్ వాట్సప్ గ్రూప్ లో నన్ను అవమానిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ కు చెందిన జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు.

– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ లు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలనీ లోని "ప్రాథమిక ఆరోగ్యకేంద్రం" ను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ జనార్ధన్ ఆచారి,రాష్ట బీసీ సెల్ కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,నాగేశ్వర రావు,ఖాదర్,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ నగరం కోసం అందరూ కృషి చేయాలి

### కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలంటే అందరు సహకారం అవసరమని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగర పర్యటనలో భాగంగా ఆయన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ 30వ డివిజన్ పర్యటించారు. ఈ సందర్భంగా సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లను సందర్శించి, ఆయా ప్రాంతాల్లో సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ , సెక్రటరీలు పాల్గొన్నారు.



## పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** అనంతరం మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు,షుగర్,క్యాన్సర్ తదితర వ్యాధి లక్షణాలు గుర్తించడంపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది క్షేత్ర స్టయిలో పర్యటించి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలన్నారు, జీవనశైలి వ్యాధులపై మరియు ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్. నవీన్ కుమార్,, సామజిక ఆరోగ్య అధికారి శ్వేత, సచివాలయ ఆరోగ్య కార్యకర్త భారతి , ఆశా కార్యకర్తల మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి

### కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నగరపాలక అధికారులు త్వరగా పరిష్కరించాలని కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా నగర ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి,వాటిపై సంబంధిత శాఖాధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలు పరిష్కారం పై అలసత్వం వహించవద్దని సంబంధించిన అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ , సూపరింటెండింగ్ ఇంజినీర్ చెన్నకేశవ రెడ్డి , డెప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శ్రీమతి శైలజ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు, హలో యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో అనే నినాదంతో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లని సోమవారం నాడు పోలీస్ స్పందన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా హుస్సేన్ పీరా మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు పట్టుకునే మత్తు పదార్థాల రవాణా కేసులో అధిక శాతం యువకులే పట్టుబడుతున్నారని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులు యువకులు చిన్న వయసు నుండే డ్రగ్స్, గంజాయి, గుట్కా, మద్యం లాంటివి సేవించడం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా విద్య ఉద్యోగం భవిష్యత్తు దెబ్బతినడంతోపాటు చిన్నచిన్న ఆనందాలు, సమాజశాంతి శాశ్వతంగా దెబ్బతింటుందని ఆయన అన్నారు, విద్యార్థులు యువకుల ప్రవర్తన పైన తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించాడు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో యువకుల్లో మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాల పైన అవగాహన కల్పించేందుకు పోస్టర్లు కరపత్రాలతో ప్రచారం చేయడం అభినందించదగ్గ విషయమని ఆయన తెలిపారు యువతను తప్పుదోవ పట్టించే గంజాయి మాఫియా, వ్యాపారులు అక్రమ దందాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ప్రతి విద్యార్థి,యువకుడు కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసి పని చేస్తే గంజాయి డ్రగ్స్ రవాణా ను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మాదకద్రవాలు వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యార్థుల్లో యువకుల్లో అవగాహన కలిగించేందుకు జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు ప్రతి స్కూలు, కాలేజీ, వాడ వాడలో మండల లో, ప్రచారం నిర్వహించడంతోపాటు సెమినార్లు, ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు మత్తు పదార్థాల వ్యసనం ఒక వ్యక్తి సమస్య కాదని అది కుటుంబం, సమాజం పైన, ప్రభావం చూపే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున యువకులు ఆలోచించి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువు పైన, క్రీడల వైపు దృష్టి సారించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీధర్, చాంద్ బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగరనాయకులు చంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నాటికి కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు పూర్తి

- మంత్రి కందుల దుర్గేష్
- అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల మౌలిక వసతుల కల్పనకు కృషి
- కోటసత్తెమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని సారె సమర్పణ
- పట్టణంలోని నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహణ
- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని ప్రార్థన



**నిడదవోలు డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి** కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు చేపట్టి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ తల్లి దేవాలయాన్ని తిరునాళ్ళ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకున్నారు. శంఖ చక్ర గద అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయంభూ విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యం కోసం కోటసత్తెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం నిడదవోలు పట్టణంలో వేంచేసి ఉన్న నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పళ్లు సమర్పించారు. ఈ సందర్భంగా మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య కోటసత్తెమ్మ ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ తో పాటు నిడదవోలు మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని స్థానికంగా కొలువైన శక్తి స్వరూపిణులు కోటసత్తెమ్మ తల్లి, నంగాలమ్మ తల్లిని మంత్రి దుర్గేష్ ప్రార్థించారు.



## వైసీపీ గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు

**పెండ్లిమర్రి, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, పాత సంగటి పల్లె పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని వెల్లటూరు ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి స్వగృహ పరిసర ప్రాంతంలో మండల కన్వీనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం విశేషం..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి కడప జిల్లా అధ్యక్షుడు పోచం రెడ్డి వీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరేన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని పటిష్ఠం చేయటానికి గ్రామస్థాయి నుంచి కమిటీల రూపంలో బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారని, ఈ కమిటీ నిర్మాణ ప్రక్రియను రాష్ట్రంలో తొలిసారిగా కడప పార్లమెంటు లోని కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభించటం గర్వకారణం అని తెలిపారు.. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షిస్తూ ఈనెల 15 వ, తేదీ లోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించినట్లు తెలిపారు.. ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని కోరారు కమిటీల్లో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్ బోర్డుకి లింక్ అవుతుందని సంక్రాంతి కల్లా వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు ఈ కమిటీలు అవిశ్రాంతంగా పోరాడాలని, పనిచేయాలని పిలుపునిచ్చారు.. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్ర బిందువుగా ఉంటారని రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శిస్తూ పేదల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు




## నేడు ఆర్సిపి 10 వ ఆవిర్భావ దినోత్సవం

### ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** రాయలసీమ అభివృద్ధి కోసం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిదని, ఈ పది సంవత్సరాలు రాయలసీమ అభివృద్ధి కోసమే పని చేసిందని, భవిష్యత్తు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టనుందని,రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్సిపి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాయలసీమ ప్రాంతం పేరు గొప్ప ఊరు దిబ్బగా అన్నట్టు, గతంలో పనిచేసిన అనేకమంది ముఖ్యమంత్రి రాయలసీమ వారే అయినప్పటికీ రాయలసీమ ఎందుకు ఎడారిగా మారిందో! ఎందుకు నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతుందో! విద్య వైద్యం ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు, దేశాలకు వలసలు వెళ్లటానికి ఎవరు కారకులని ఆయన ప్రశ్నించారు.అధికార దాహం కోసం కూర్చున్న కొమ్మనే నరుక్కున్న గనులు మన నేతలని ఆయన అన్నారు.అందరూ ముఖ్యమంత్రులు రాయలసీమ అభివృద్ధి కోసమే పనిచేసుంటే! ఈరోజు ఎందుకు వెనకబడినదని ఆయన విమర్శించారు.ఆనాడు విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సీమవాసులందరూ వారితో కలిసి పోరు చేసి సాధించుకున్నారని, ఇప్పుడు కడప ఉక్కు రాయలసీమ హక్కు అని నినాదాలు ఇచ్చే వారే కరువయ్యారని ఆయన పెదవి విరిచారు.పాలకులు చేసిన తప్పులనే మళ్లీమళ్లీ చేస్తున్నారని, ఆనాడు హైదరాబాదును అందరూ అభివృద్ధి చేసి వట్టి చేతులతో ఇక్కడికి వచ్చిన సంగతి మరచిపోయి, మళ్లీ ఇప్పుడు అమరావతి పేరుతో ఉన్నవన్నీ అక్కడికే తరలిస్తున్నారని ఇది కూడా ఏదో ఒక రోజు చేతులను జేబులో పెట్టుకుని వచ్చే రోజులు వస్తాయని, దీనిని గుర్తించక ఇలానే చేసుకుంటూ పోతే చివరికి సీమలో మిగిలేది సమాధులేనని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో రాయలసీమ కోసమే పనిచేసే పార్టీలు ఎంతైనా అవసరమని భావించి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశామని, రాయలసీమ అభివృద్ధి కోసమే పనిచేస్తున్న ఈ పార్టీకి భవిష్యత్తు రోజులలో ప్రజా ఆదరణ మరింత పెరుగుతుందని, ప్రజలందరిని ఐక్యం చేసి రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వాలను నిలదీస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్ది రామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాష, కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రమేష్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

**రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజకీయ ప్రముఖులు, నాయకులు**

**పోట్లదుర్తి, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ నాయుడు మాతృమూర్తి రత్నమ్మ పెద్దకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు వైయస్సార్ కడప జిల్లా పోట్లదుర్తి గ్రామం నందు సీఎం రమేష్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఇటీవల రత్నమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ, రత్నమ్మకు సద్గతులు ప్రాప్తించాలని ఆకాంక్షించారు. తన బిడ్డలను వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాలలో రాణింప చేసేలా తల్లి రత్నమ్మ తీర్చిదిద్దారని, వారు రానున్న రోజులలో దేశానికి మహత్తర సేవలు అందించాలని కోరారు. అనంతరం సీఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మంత్రులు అచ్చెనాయుడు, చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఎమ్మెల్సీ గ్రీష్మ, పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



## టీటీడీ కళ్యాణ మండపాలను పరిశీలించిన పులివెందుల బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి

**పులివెందుల, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కల్యాణ మండపాలను పరిశీలించేందుకు బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పులివెందుల టీటీడీ కల్యాణ మండపం వద్ద వారికి కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ కల్యాణ మండపాలను వెంటనే పూర్తి చేయాలని టీటీడీ కల్యాణ మండపాలు 80% పూర్తి అయ్యినాయి మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొరడమైనది .దీనివల్ల సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, నవీన్ ,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆన్ ది జాబ్ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేత

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి:** కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల కు చెందిన సీజ్ మరియు ఈ ఈ టీ విభాగాల విద్యార్థులు ఒక నెలపాటు నిర్వహించిన ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజెట్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (గ్ప్రరెక్), కర్నూలులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించబడింది. ఒక నెల రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో కంప్యూటర్ & ఐటీ ఫండమెంటల్స్, ఎం.ఎస్. ఆఫీస్, టెక్నికల్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ప్రాక్టీసెస్ వంటి అంశాలపై విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస రెడ్డి శనివారం నాడు పుల్లారెడ్డి కళాశాల కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించిన కార్యక్రమం లో సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన లెక్చరర్లు వై.వి. రామకృష్ణ, డి. మల్లికార్జున పార్థ సారధి పటేల్, విద్యార్థుల హాజరు, నేర్చుకున్న నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులను పరిశీలించి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ.. వొకేషనల్ విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించడానికి ఈ తరహా శిక్షణలు ఎంతో సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులు గ్ప్రరెక్ మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి కు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త ఏడాదిలో బంగారం ధర ఎలా ఉంటుంది?

బంగారం ధరలు గణనీయంగా తగ్గే అవకాశం తక్కువగానే ఉన్నాయంటున్నారు. ధరలు



తగ్గినప్పుడల్లా భారతదేశం, ఆసియా ఆభరణాల మార్కెట్లు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులు తమ కొనుగోళ్లను పెంచుకుంటారని, ఇది ధరలకు మద్దతు ఇస్తుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. 2025 ప్రారంభం నుండి, బంగారం ధరలు క్రమంగా పెరిగాయి. వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. 2025 లో అత్యధిక దిగుబడినిచ్చే ఆస్తులలో బంగారం ఒకటి. పెరుగుతున్న బంగారం, వెండి ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు. తత్ఫలితంగా, 2026 కొత్త సంవత్సరంలో బంగారం ధరలు ఎలా ఉంటాయో అని అందరూ ఆలోచిస్తున్నారు. ప్రపంచ బంగారు మండలి ఇప్పుడు బంగారం రేటుకు సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది బంగారం ధరలను పెంచడానికి మూడు కీలక అంశాలు దోహదపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికాలో వడ్డీ రేటు కోతలు, అలాగే పెట్టుబడిదారులు సురక్షిత స్వర్గధామాల కోసం వెతుకులాట. ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే బంగారం దాని ప్రస్తుత స్థాయి కంటే 15% నుండి 30% వరకు ఖరీదైనదిగా మారవచ్చు. ఇది సాధారణ కుటుంబాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. వచ్చే ఏడాది పెళ్లిళ్లు ప్లాన్ చేసుకునే కుటుంబాలు నగల కోసం ఎక్కువ బడ్జెట్ చేయాల్సి రావచ్చు. ఇప్పటికే నగలు కొనాలని ఆలోచిస్తున్న వారు ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే వారు ఎంత త్వరగా కొనుగోలు చేస్తే అంత ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. బంగారం ధరల తగ్గుదలని పూర్తిగా తోసిపుచ్చలేమని ప్రపంచ బంగారు మండలి చెబుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందితే, డాలర్ బలపడితే, 2026లో అమెరికా బాండ్ దిగుబడి పెరిగితే, బంగారం ధరలు 5% నుండి 20% వరకు తగ్గవచ్చు. అయితే బంగారం ధరలు గణనీయంగా తగ్గే అవకాశం తక్కువగానే ఉన్నాయంటున్నారు.

## రూ.9 లక్షల కోట్లకు ఎస్‌బీఐ గృహ రుణాలు

ఈ ఏడాది నవంబరులో తమ తనఖా (గృహ) రుణాల విలువ రూ.9 లక్షల కోట్లను అధిగమించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ సి.శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. రిటెయిల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ఆర్ఏఎం) విభాగంలో జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రుణాల వృద్ధి 14 శాతానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం రుణాల్లో ఆర్ఏఎం వాటా 67% కాగా, సెప్టెంబరులో ఇవి రూ.25 లక్షల కోట్ల మైలురాయిని మించాయి. 'దేశ ఆర్థిక వృద్ధి మెరుగుపడటంతో, 2025-26కు రుణాల వృద్ధి లక్ష్యాన్ని 12% నుంచి 14 శాతానికి పెంచాం. ఆర్ఏఎం విభాగం చూస్తే.. ఎంఎస్ఎంఈ విభాగం 17-18%, వ్యవసాయం, రిటెయిల్ విభాగాలు దాదాపు 14% చొప్పున వృద్ధి సాధిస్తున్నాయి' అని శెట్టి వెల్లడించారు. పసిడి తనఖా రుణాల్లో బ్యాంక్ మంచి వృద్ధి సాధిస్తోందని, వ్యక్తిగత రుణాలు కూడా రెండంకెల వృద్ధి నమోదుచేయొచ్చని అన్నారు. కార్పొరేట్ రుణాలు కూడా దిగువ రెండంకెల వృద్ధిని సాధించొచ్చని తెలిపారు. దీంతో మొత్తంగా రుణాల వృద్ధి 12-14% సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. ఆర్‌బీఐ తాజాగా రెపో రేటులో 0.25% కోత విధించినా.. 3% నికర వడ్డీ మార్జిన్ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు.

## మరోసారి రూపాయి విలువ పతనం

మరోసారి రూపాయి విలువ పతనం అయింది. ఈ రోజు ప్రారంభ ట్రేడింగ్‌లో భారత రూపాయికి ఒత్తిడి ఎదురైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 12 పైసలు పడిపోయి.. 90.07 వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌కు డిమాం డ్ పెరగడం, దిగుమతిదారులు, కార్పొరేట్‌ల నుండి పెరుగుతున్న డాలర్ కొనుగోళ్లు రూపాయి బలహీనపడటానికి ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను ఉపసంహరించుకోవడం కూడా రూపాయిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.



అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చము రు ధరలు అధిక స్థాయిలో కొనసాగడం రూపాయిపై మరింత ఒత్తిడి పెంచుతుం ది. చమురు దిగుమతులు ఖరీదైనవిగా మారడం వలన దేశ ఆర్థిక భారం పెరుగుతుంది. అంతేకాకుండా, భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాలపై నెలకొన్న జాప్యం రూపాయి సెంటి మెంట్‌ను దెబ్బతీస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంశాలన్నీ రూపాయి విలువను మరింత క్షీణించేలా చేశాయని నిపుణులు భావిస్తున్నారు.

## భారీగా విలువ కోల్పోయిన ఇండిగో షేర్లు

వైమానిక సేవల సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా పతనం అవుతున్నాయి. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9 శాతానికి పైగా విలువ కోల్పోయాయి. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఒక్కసారిగా 7శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో 3.92 శాతం (రూ.210.50) నష్టంతో రూ.5,160 వద్ద ట్రేడవుతున్నాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందింది. దీంతో గత కొన్ని రోజులుగా ఆ కంపెనీకి చెందిన వందల విమానాలు రద్దయ్యాయి. ఎట్టకేలకు సోమవారం నుంచి సంస్థ కార్యకలాపాలు మెల్లగా సాధారణ స్థితికి చేరుకోవడం మొదలుపెట్టాయి. సోమవారం ఆ కంపెనీ 1,650 విమానాలను నడిపింది. రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ఇప్పటివరకు రిఫండ్ల రూపంలో ఇండిగో.. రూ.610 కోట్లు విడుదల చేసిందని ప్రభుత్వం ఆదివారం వెల్లడించింది. మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని తెలిపింది.



# బిజినెస్

## రూ. 390 నుంచి 8,880 కి పెరిగిన షేర్ ధర ఐదేళ్లలోనే లక్షకు రూ. 23 లక్షలు

పెట్టుబడులు పెట్టాలని చాలా మందికి ఉంటుంది. కానీ ఎప్పుడు ఎక్కడ ఎలా ఎంత ఇన్వెస్ట్ చేయాలి.. రిస్క్ ఎలా ఉంటుంది.. రిస్క్ లేకుండా రిటర్న్స్ ఎలా వస్తాయో సరైన అవగాహన లేక చాలా మంది ఆదిలోనే ఆగిపోతుంటారు.స్టాక్ మార్కెట్ విషయానికి వస్తే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇస్తాయని చెప్పొచ్చు. నిపుణులు కూడా ఇదే చెబుతుంటారు. కానీ.. రిస్క్ కూడా ఉంటుంది. రిస్క్‌ను తట్టుకోగలిగిన వారు.. దీర్ఘకాలంలో మెరుగైన రాబడి కోసం వీటిని పరిశీలించొచ్చని చెబుతుంటారు. అయితే అంత మాత్రాన ఏ స్టాక్ పడితే దాంట్లో ఇన్వెస్ట్ చేస్తామంటే కుదరదు. ఇక్కడ స్టాక్ మార్కెట్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలి. అన్నింటినీ గమనిస్తూ.. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని నిపుణుల నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మంచి లాభాలు అందుకునేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ దీర్ఘకాలంలో ఊహించని రీతిలో పెరుగుతూ.. ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందిస్తుంటాయి. అలానే కాసుల పంట పండించిన ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కంపెనీ అపార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ కంపెనీ విషయానికి వస్తే.. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ లీడర్‌గా ఉంది. కండక్టర్లు, కేబుల్స్, ఆయిల్స్, పాలీమర్స్, లూబ్రికెంట్స్ తయారీ, సరఫరాదారుగా ఉంది. ఈ స్టాక్ దీర్ఘకాలంలో అద్భుతంగా రాణించింది. శుక్రవారం సెషన్‌లో ఈ స్టాక్ ధర స్వల్పంగా 0.37 శాతం పెరిగి రూ. 8,880 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 35.75 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 11,779 గా ఉండగా.. కనిష్ట ధర రూ. 4,308.05 గా ఉంది. ఇటీవల స్వల్ప కాలంలో కాస్త నిరాశపర్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. సరిగ్గా ఐదేళ్ల కిందట అంటే 2020 డిసెంబర్ 11న చూస్తే ఈ స్టాక్ ధర రూ. 390 స్థాయిలో కదలాడింది. ఇప్పుడు రూ. 8,880 స్థాయికి చేరింది.




## ప్రయాణికులకు ఇండిగో రూ.610 కోట్లు రిఫండ్



ఇటీవల తలెత్తిన ఇండిగో సంక్షోభం గురించి తెలిసిందే. వందల కొద్దీ ఇండిగో విమానాలు క్యాన్సిల్ అవడమే కాకుండా వందల ఫ్లయిట్స్ గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి.దీనిపై ఇండిగో క్షమాపణలు చెప్పినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా స్పందించి, ప్రయాణికులకు తక్షణమే రీఫండ్ చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. కాగా ఇప్పటివరకు రద్దయిన, ఆలస్యమైన ఇండిగో విమానాల టికెట్లకు సంబంధించి రూ.610 కోట్ల మేర రీఫండ్ చేసినట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. అలాగే ఫ్లయిట్స్ రీషెడ్యూల్ చేసేందుకు ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయరాదని సంస్థకు తెలిపింది. ప్రయాణికులకు చెందిన 3,000 లగేజీలను డెలివరీ చేసిందని వెల్లడించింది. సర్వీసులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, లగేజి పూర్తి స్థాయిలో డెలివరీ చేసేందుకు సంస్థ సీఈవో, గ్రూప్ సభ్యులతో కూడిన ఓ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని కేంద్రం ఇండిగోను ఆదేశించింది.

## రుణ ఆధారిత షేర్లకు గిరాకీ!

దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం తీవ్ర ఆటుపోట్లకు గురయ్యాయి. ఈ క్రమంలోనే సూచీలు మిశ్రమంగా ముగిశాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే..సెన్సెక్స్ 5.70 పాయింట్లు పెరిగి 85,712.37 దగ్గర ఆగింది. అయితే నిఫ్టీ 16.50 పాయింట్లు కోల్పోయి 26,186.45 వద్ద నిలిచింది. నిజానికి వరుస నష్టాల్లో ఉన్న మార్కెట్లకు ఆర్బీఐ రెపోరేటు తగ్గింపు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. చివరిరోజు భారీ లాభాలే నిదర్శనం. ఈ నేపథ్యంలో ఈ వారం లోనూ ఆర్బీఐ జోష్ ట్రేడింగ్‌లో కనిపించవచ్చని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ మాట. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ తదితర ఆర్బీఐ రెపోరేటు ఆధారిత షేర్లు మదుపరులను ఆకట్టుకోవచ్చు. ఇదే జరిగితే సూచీలు ఆల్‌టైమ్ హై రికార్డుల్లోకి వెళ్లడం ఖాయమనే చెప్పాలి. అయితే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు పెద్దపీట వేసే వీలు కూడా లేకపోలేదు. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, ఇతర అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, రూపాయి పతనం కొనసాగుతుండటంతో సెల్లింగ్ ప్రెషర్ సహజంగానే ఉంటుంది. అలాగే రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన నేపథ్యంలో అంతర్జాతీయంగా అమెరికా వేసే ఎత్తులు కూడా సూచీలను ప్రభావితం చేయవచ్చు. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,900 పాయింట్ల స్థాయి కీలకం. దీనికి దిగువన ముగిస్తే 25,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల అభిప్రాయం. సూచీలు పరుగందుకుంటే నిఫ్టీ 26,400-26,600 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.




## ఖతార్ షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత కుర్రాడు సురుచి సింగ్‌కు గోల్డ్ మెడల్



ఖతార్‌లో ఘనంగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ వరల్డ్ కప్ పోటీల్లో భారతదేశానికి మరో మెరుపు. యువ షూటర్ సురుచి సింగ్, తన అద్భుతమైన ప్రదర్శనతో స్వర్ణ పదకాన్ని సొంతం చేసుకున్నారు. విమెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత జెండాను ఆకాశంలో ఎగురవేసిన సురుచి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న షూటింగ్ అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ విజయం భారత షూటింగ్ ఫెడరేషన్‌కు కీర్తి ప్రదం అయింది. ఈ పోటీలు ఖతార్‌లోని ప్రతిష్ఠాత్మక వేదికలపై జరిగి, అంతర్జాతీయ స్థాయిలో భారత యువతకు కొత్త ఆశలు నింపుతున్నాయి. సురుచి ఈ స్వర్ణాన్ని గెలిచి, తన దేశవాసులకు గర్వకారణం అయ్యారు. విమెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో సురుచి సింగ్ 245.1 పాయింట్లతో మొదటి స్థానాన్ని సంపాదించారు. ఈ స్కోర్‌తో ఆమె జూనియర్ వరల్డ్ రికార్డ్‌ను కూడా నెలకొల్పారు, ఇది షూటింగ్ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. పోటీలో పాల్గొన్న అన్ని దేశాల యువ షూటర్ల మధ్య తీవ్ర పోటీ జరిగినప్పటికీ, సురుచి శాంతమైన మనస్తత్వంతో, ఖచ్చితమైన షాట్‌లతో ముందంజలో ఉన్నారు. ఫైనల్ రౌండ్‌లో ఆమె ప్రతి షాట్ కూడా సంచలనం సృష్టించింది. ఈ విజయం సురుచి శిక్షణలో గ్రహించిన కష్టపడిన ప్రయత్నాలకు ఫలితం. అంతర్జాతీయ షూటింగ్ సర్కిల్స్‌లో ఈ రికార్డ్ గురించి చర్చలు జోరుగా సాగుతున్నాయి. హర్యానా రాష్ట్రానికి చెందిన సురుచి సింగ్, తన గ్రామీణ ప్రాంతంలోనే షూటింగ్ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. చిన్నప్పటి నుంచి కష్టాలను ఎదుర్కొని, స్థానిక కోచింగ్ సెంటర్‌ల్లో ప్రాక్టీస్ చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నారు. భారత షూటింగ్ అకాడమీల పిల్లలతో కలిసి శిక్షణ పొందిన సురుచి, తన కుటుంబ సపోర్ట్‌తో ముందుకు సాగారు. ఆమె ఈ విజయాన్ని తన మార్గదర్శకులకు, దేశానికి అర్పించారు. హర్యానా యువతకు ఇది ఒక ఇన్‌స్పిరేషన్. సురుచి లాంటి యువత దేశ షూటింగ్‌కు కొత్త ఊపు ఇస్తున్నారు. ఆమె కథ గ్రామీణ భారత యువతకు మోటివేషన్‌గా మారింది. ఈ ఏడాది సురుచి సింగ్ అద్భుత ఫామ్‌లో ఉన్నారు. బ్యూనస్ ఐరిస్ వేదికపై జరిగిన పోటీల్లో మొదటి గోల్డ్ మెడల్, తర్వాత లిమా ఈవెంట్‌లో మరో స్వర్ణం.. ఇప్పుడు ఖతార్‌లో మూడో విజయం. ఈ వరుస విజయాలు ఆమెను అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిపెట్టాయి. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో భారతానికి మరో మెడల్ అవకాశాలు పెంచుతున్నాయి. సురుచి ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, భారత షూటింగ్‌కు కొత్త అధ్యాయం రాస్తారు. ఈ విజయం దేశవ్యాప్తంగా జ్ఞాపకాల్లో నిలిచిపోతుంది. యువతకు ఇది ఒక గొప్ప ఉదాహరణగా మారింది.

## ఓటమికి ఒక్కరే బాధ్యులు కాదు

దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్న టీమ్ ఇండియా.. టెస్ట్ సిరీస్‌ను మాత్రం 0-2 తేడాతో కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి.. ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్య లు చేశాడు. టెస్ట్ సిరీస్ ఓటమికి ఒక్కరినే బాధ్యులను చేయడం సరికాదన్నారు. 'ఇలాంటి ఫలితాలు వచ్చినప్పుడు ఆటగాళ్లది కూడా బాధ్యతే అని ప్రజలు గుర్తించాలి. కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేయ డం సమంజసం కాదు. నా విషయంలోనూ ఇలాగే జరిగింది. అందుకే నేను ఆ అనుభవంతో మాట్లాడుతున్నా. అందుకే ఓటమికి ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకోవాలి. వైఫల్యాన్ని వారు అంగీకరించాలి' అని రవిశాస్త్రి అన్నాడు. 'టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి ఆట గాళ్ల వరకు ఒక్కరిని మాత్రమే బాధ్యులను చేయకూడదు. దక్షిణాఫ్రికా.. భారత్‌ను ఓడించింది.. అంతేకానీ.. ఏ ఒక్క దక్షిణాఫ్రికా ఆటగాడు, భారత్‌ను ఓడించలేదు. దక్షిణాఫ్రికాజట్టుగా బాగాఆడింది. మనం ఆడామా?' అని రవిశాస్త్రి ప్రశ్నించాడు. దక్షిణాఫ్రికా భారత గడ్డపై దాదాపు 25 సంవత్సరాల తర్వాత టెస్ట్ సిరీస్‌ను నెగ్గింది. 1999-2000 సంవత్సరంలో సౌతాఫ్రికా జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. అప్పుడు కూడా టీమ్‌ఇండియా.. సఫారీల చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. గౌతమ్ గంభీర్ టీమ్‌ఇండియా కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా చేతిలో టీమ్‌ఇండియా వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియా టూర్‌లో సిరీస్ కోల్పోయింది. ఇంగ్లాండ్‌లో సిరీస్‌ను సమం చేసుకోగలిగింది. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం టీమ్ ఇండియా తన సత్తా చాటుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ విజేతగా నిలిచింది.



## ఫస్ట్ ప్లేయర్‌గా జస్టిన్ గ్రీవ్స్ రికార్డు



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో వెస్టిండీస్ ఎవ్వరూ ఊహించని విధంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్స్ ఆటతీరుకు క్రికెట్ లోకం ఫిదా అయింది. క్రైస్ట్ చర్చ్‌లో జరిగిన మొదటి టెస్టులో 531 పరుగుల భారీ లక్ష్యాన్ని ఎదుర్కొన్న కరీబియన్లు 163 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను డ్రా చేసేశారు. గ్రీవ్స్ 388 బంతులు ఆడి 202 పరుగులతో నాటౌట్‌గా నిలిచి టెస్టు క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డు నెలకొల్పాడు. టెస్టు మ్యాచ్ నాలుగో ఇన్నింగ్స్‌లో ఆరో స్థానంలో లేదా అంతకన్నా కింద బ్యాటింగ్ చేసిన ఆటగాళ్లలో డబుల్ సెంచరీ చేసిన ఏకైక ఆటగాడిగా గ్రీవ్స్ నిలిచాడు. ప్రపంచంలోనే ఈ రికార్డు నెలకొల్పిన మొదటి బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. గతంలో లార్డ్స్ వేదికగా 2023లో జరిగిన టెస్టులో బెన్ స్టోక్స్ 155 పరుగులతో గతంలో ఈ లిస్ట్‌లో ఉన్నాడు. విండీస్ స్టార్ బ్యాటర్ షై హోప్ 140 పరుగులతో అద్భుతంగా ఆడి ఇన్నింగ్స్‌కు ప్రాణం పోశాడు. ఐదో రోజు ప్రారంభంలోనే హోప్ అవుట్ అయినా, గ్రీవ్స్ మాత్రం ఆఖరి వరకూ నిలబడ్డాడు. అతనికి కిమారీ రోచ్ సహకరించాడు. రోచ్ కూడా 233 బంతులు ఆడి 58 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ – వెస్టిండీస్ మ్యాచ్ అనంతరం టీమిండియా మాజీ స్పిన్నర్ ఆర్ అశ్విన్ ఎక్స్ వేదికగా విండీస్‌ను ఆకాశానికి ఎత్తాడు. '37కి ఆలౌట్ అయ్యే టీమ్.. గబ్బాలో పింక్ బాల్ టెస్ట్ గెలుస్తుంది.. లీడ్స్‌లో 320 ఛేజ్ చేస్తుంది, ఇప్పుడు 530ని తట్టుకుని మ్యాచ్‌ను కాపాడుతుంది. వీళ్లంతా ఎప్పటికప్పుడు షాక్ ఇచ్చే టాలెంటెడ్ నేషన్' అంటూ రాసుకొచ్చాడు.

## ఆసీస్ చేతిలో ఇంగ్లాండ్ చిత్తు

యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతోంది. రెండో టెస్టులోనూ ఇంగ్లాండ్‌ను మట్టికరిపించింది. ఆదివారం ముగిసిన మ్యాచ్‌లో ఆసీస్ 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి.. అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఓవర్‌నైట్ స్కోరు 134/6తో నాలుగో రోజు ఉదయం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. 75.2 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (50బీ 152 బంతుల్లో 4ఐ4), విల్ జాక్స్ (41బీ 92 బంతుల్లో 2ఐ4) పోరాడినా ఫలితం లేకపోయింది. పేసర్ మైకేల్ నీసర్ (5/42) బౌలింగ్‌లో కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుతమైన క్యాచ్‌తో విల్ జాక్స్‌ను వెనక్కి పంపాడు. దీంతో స్టోక్స్, జాక్స్‌ల ఏడో వికెట్ భాగస్వామ్యానికి 96 పరుగుల వద్ద తెరపడింది.

# క్రీడలు

## నా వివాహం రద్దయిన మాట వాస్తవమే

భారత మహిళా క్రికెట్ జట్టులో స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన వివాహం రద్దయింది. ఈ విషయాన్ని స్మృతి మంధాన స్వయంగా తన ఇన్ స్టా ద్వారా వెల్లడించింది. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలంటూ అభిమానులు, మీడియాకు ఆమె విజ్ఞప్తి చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ తో కొంతకాలంగా డేటింగ్ లో ఉన్న స్మృతి మంధాన ఇటీవల పెళ్లిపీటలు ఎక్కేందుకు సిద్ధమైంది. ఈ నెల 23న వివాహానికి ముంబైలో ఏర్పాట్లు కూడా జరిగాయి. సంగీత్, మెహందీ వేడుకలు ఘనంగా జరగగా.. చివరి నిమిషంలో వివాహం ఆగిపోయింది. స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు ఆమె మేనేజర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, శ్రీనివాస్ మంధాన కోలుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత కూడా వివాహానికి సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో స్మృతి, పలాశ్ ల వివాహం రద్దయినట్లేనని ప్రచారం జరిగింది. ఎంగేజ్‌మెంట్ ప్రపోజల్, హల్దీ, మెహందీ వేడుకలకు సంబంధించిన వీడియోలు స్మృతి తన సోషల్ మీడియా ఖాతాల్లోంచి తొలగించడంతో ఈ ప్రచారానికి ఊతమిచ్చింది. అయితే, ఈ వార్తలపై ఇటు స్మృతి కానీ అటు పలాశ్ కానీ స్పందించలేదు. పలాశ్ కుటుంబం మాత్రం వివాహం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. స్మృతి చూస్తే.. 'నా జీవితాన్ని బయటి ప్రపంచానికి చూపించడానికి నేను ఇష్టపడను. అయితే, కొన్నిరోజులుగా నా జీవితంపై వదంతులు వస్తున్న క్రమంలో స్పందించాల్సి వస్తోంది. పలాశ్ తో నా వివాహం రద్దు అయింది. ఈ విషయాన్ని నేను ఇంతటితో వదిలేస్తున్నా. మీరూ వదిలేయండి.



## విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ''ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు'' అని గవాస్కర్ తెలిపాడు.''2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.



# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- పీజీఆర్ఎస్ లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలకు ఆదేశం
- ఇరువురి సస్పెన్షన్, ఇద్దరికి చార్జ్ మెమోలు
- అర్జీదారులకు సరైన సమాధానాన్ని అందించండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా.. సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేసినా.. ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అర్జీల పరిష్కారంలో క్రింది స్థాయి సిబ్బంది ఎలాంటి డాక్యుమెంట్లను అప్లోడ్ చేస్తున్నారన్న విషయాన్ని సంబంధిత పైఅధికారి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏదైనా నిర్లక్ష్యం జరిగితే కిందిస్థాయి సిబ్బందితో పాటు, జిల్లా స్థాయి అధికారి కూడా బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కావున ప్రతి క్షేత్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.

### నిర్లక్ష్యం కారణంగా ఇరువురి సస్పెన్షన్

కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ. సింహాద్రిపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి, అలాగే ఏడి సర్వే & ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్ లకు చార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మండలం ఎస్.హెచ్.ఓ. పై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.







## అఖిల భారత రెడ్డి సంఘంలో నియామకాలు

- జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా నారాయణరెడ్డి
- జిల్లా కార్యదర్శిగా జక్కు చంద్రశేఖర్ రెడ్డి నియామకం
- ఏబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శిగా జక్కు చంద్రశేఖర్ రెడ్డి లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.



## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి మందులు విరాళం

**చింతూరు డిసెంబర్ 08 వుదయం న్యూస్ :** పేద వర్గాలకు సేవకు చేయడానికి అంకితమైన ప్రఖ్యాత ప్రభుత్వేతర సంస్థ సమారిటన్ ఆఫ్ నేషన్ సోమవారం చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి)లో ఉదారంగా విరాళం ఇచ్చింది. ఈ విరాళంలో శిశువులకు స్లీపింగ్ బ్యాగులతో కూడిన బేబీ బెడ్లు, అలాగే రూ. 1 లక్ష విలువైన ముఖ్యమైన డ్రాప్స్, సిరప్ల పంపిణీ ఉన్నాయి. ఈ ప్రాంతంలోని శిశువులు, కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించే ప్రయత్నంలో, ముఖ్యంగా చల్లని వాతావరణ నెలల్లో శిశువుల భద్రత, సౌకర్యం, వెచ్చదనాన్ని నిర్ధారించడానికి ఎన్జీవో స్లీపింగ్ బ్యాగ్లు అందించింది. ఈ విరాళాలు నవజాత శిశువుల జీవన పరిస్థితులను మెరుగుపరచడం, ఆరోగ్యకరమైన ప్రారంభ అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ఇవ్వడం జరిగింది. బేబీ బెడ్ స్లీపింగ్,ఎన్జీవో బ్యాగులతో పాటు, ఎన్జీవో అవసరమైన వారికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ డ్రాప్స్ మరియు సిరప్లను పంపిణీ చేసింది, ఇది శిశువుల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అనేక కుటుంబాలకు ఉపశమనం కలిగించింది. శిశువులలో సాధారణ వ్యాధులకు చికిత్స చేయడంలో సహాయపడటానికి, సమాజానికి మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించడం ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమంలో సమారిటన్ ఆఫ్ నేషన్ ప్రతినిధి రాము మాట్లాడుతూ "మేము బలహీన పిల్లలు మరియు కుటుంబాల జీవితాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నాము, ముఖ్యంగా వనరులకు ప్రాప్యత పరిమితంగా ఉండే గ్రామీణ ప్రాంతాలలో. ఈ రోజు మా విరాళాల ద్వారా, చింతూరులోని శిశువులు , కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ, సౌకర్యం అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము." అని అన్నారు వారి అచంచలమైన సేవకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా కోటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి గా కందుల వాసంతిరెడ్డి

### గ్రామ వాలంటర్ స్థాయి నుంచి రాష్ట్ర మహిళా కార్యదర్శి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** వైఎస్సార్ కాంగ్రెస్ మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా కందుల వాసంతి రెడ్డి నియామకం అయినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా వాసంతి రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి, ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి ముందుగాహృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి దుశ్శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైసిపి పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలుపుకొని పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వాసంతిరెడ్డి తెలిపారు. వాసంతి రెడ్డి ప్రస్తుతము అఖిల భారత రెడ్డి సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలుగా , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా పనిచేస్తూ ఉంది. వాసంతి చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో పదవి లభించింది. కందుల వాసంతిరెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ వాలంటీర్ గా పని చేశారు. ఆయన అనేక మీటింగ్లలో చెప్పారు వాలంటీర్ల గురించి మాట్లాడుతూ రేపొద్దున మీరే రాష్ట్రాన్ని నడిపించే నాయకులవుతారని, చెప్పిన విధంగానే గ్రామ వాలంటీర్ స్థాయి నుంచి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించారు.

## మండలి వెంకట కృష్ణారావుకు ఇండేన్ గ్యాస్ డీలర్ల ఘన నివాళి

**అవనిగడ్డ డిసెంబర్08 (వుదయం ప్రతినిధి):** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు సోమవారం అవనిగడ్డ నియోజకవర్గ ఇండేన్ గ్యాస్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఇండేన్ గ్యాస్ డీలర్లు ఆరే సద్గుణరావు, కోసూరు గోపీచంద్, బచ్చు కుటుంబరావు, గంగు ఫణింద్ర, హెచ్.పీ గ్యాస్ డీలర్ సత్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, శ్రీ లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, శివాలయం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనక దుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాధబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, మండలి రామ్మోహనరావు, భోగాది బాలకృష్ణ, విశ్వనాధపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, మత్తి శివపార్వతి, బాలమ్మ, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో కాపు, బీసీ భవనాల నిర్మాణాల పూర్తి

- కర్నూలులో ట్రాఫిక్ సమస్యలకు చర్యలు తీసుకుంటున్నాం
- పరిశ్రమలు,వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- భవనాల పునః నిర్మాణానికి పూజలు





**కర్నూలు , డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** – సొంత నిధులతో కాపు , బీసీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు పట్టణ బి – కాంప్ లో ముందుగా కాపు భవనం , బీసీ భవనాల పునః నిర్మాణానికి మంత్రి టి.జి. భరత్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...2014 సంవత్సరం కాలం లో ఉన్న అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం కాపు , బీసీ భవనాలు నిర్మాణానికి చర్యలు చేపట్టినదని నిధులు కేటాయించి నిర్మాణాలు బేస్ లెవెల్ స్థాయికి తీసుకొని రావటం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ పనులను అర్ధాంతరంగా ఆపివేయడం , నిధులు కేటాయించకపోవడం తో కాపు , బీసీ ల మనోభావాలు దెబ్బతిన్నవని తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో ప్రచారానికి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో దట్టమైన చెట్లపొదలు , గుంతలతో ఉన్నదని అప్పుడే వారికి ఈ రెండు భవనాలు పూర్తి చేసే చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేయడం జరిగిందని , ఆ వాగ్దానం మేరకు ఇప్పుడు కాపు భవన నిర్మాణ నిమిత్తం ఒక కోటి 50 లక్షల రూపాయలు మరియు బి.సి. భవనానికి 2 కోట్ల రూపాయలు టీజీవి సంస్థల ద్వారా నిధులు కేటాయించి ఎనిమిది నెలల్లో కాంట్రాక్టర్ ప్రభాకర్ ద్వారా నాణ్యతతో కూడిన పనులతో పార్కింగ్ ప్రదేశం తో సహా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కెప్టెన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలియజేశారు . మంత్రులుగా మేము కేంద్ర ప్రభుత్వ మంత్రులతో సమావేశాలు నిర్వహించుకుని రాష్ట్రానికి చేయవలసిన అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్ కు ఇప్పటివరకు పదివేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొని రావడం జరిగిందని , 7వేల కోట్ల రూపాయలతో అగస్త్య కంపెనీ వస్తూ ఉన్నదని , ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రిలయన్స్ కంపెనీ ద్వారా తీసుకుని రావడం జరిగిందని , ఇంకా చాలా కంపెనీలు తీసుకుని వస్తామని మంత్రి తెలిపారు. కాపు భవనం పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ప్రారంభోత్సవం చేయిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండడం వలన హైదరాబాద్ అన్ని విధాల గణనీయమైన అభివృద్ధి చెంది ఇప్పుడు దేశానికే తలమానికంగా ఉన్నదని తెలియజేశారు. కాపు భవన పూజా కార్యక్రమం కార్యక్రమంలో కాపు /బలిజ నాయకులు నారాయణరెడ్డి , డాక్టర్ కుల్లాయప్ప , పత్తి ఓబులయ్య , లక్ష్మన్న , రవి , రామకృష్ణ , సోమశేఖర్ , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింతామోహన్ , ఆర్కిటెక్ట్ రఘునాథ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.బీసీ భవన పూజా కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్ , నక్కమిట్టల శ్రీనివాసులు , రాంబాబు , రామకృష్ణ , బీసన్న మొదలగువారు మరియు ఈ రెండు పూజా కార్యక్రమాలకు బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన , బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ బాక్స్ ల పంపిణీ




**ఆత్మకూరు డిసెంబరు ఎనిమిది (వుదయం ప్రతినిధి)** ఎడ్వర్డ్ క్రిస్టియన్ మెమోరియల్ ట్రస్ట్ ఆత్మకూరు ఆధ్వర్యంలో నిరంతరంగా దుప్పట్లో పంపిణీ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ బాక్సుల పంపిణీ కొనసాగుతుంది. ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో గల జీవము గల దేవుని సంఘం వృద్ధులకు పేదలకు దుప్పట్లు పంపిణీ జరిగింది చర్చిల సంఘ కాపరి మాల్యాద్రి పేద వృద్ధులకు దుప్పట్లు ఇవ్వవలసినదిగా నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ట్రస్ట్ వారిని అడిగారు వారి కోరిక మేరకుఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు పేదలకు , దుప్పట్లు.మరియు2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంస్థచేర్మెన్ పి ఎడ్వర్డ్ చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం తూమాటిపల్లి,అయిన కోట ,మొగిలిచర్ల , లింగసముద్రం గ్రామాలలో. గల జీవము గల దేవుని సంఘం విశ్వాసులు దుప్పట్లుపంపిణీ చేయడం జరిగిందని. చలికాలం చలి తీవ్రతగా ఉన్నందువలన వృద్ధులుగా ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని,క్రిస్మస్ పండుగను బుచ్చిరెడ్డిపాలెం మండలం రామచంద్రాపురం గ్రామంలో గల రాఖి పాయింట్ బాప్టిస్ట్ చర్చ్ నిరుపేద చిన్నారులకు క్రిస్మస్ గిఫ్ట్ బాక్స్లను పంపిణీ చేయడం జరిగిందని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సమాజ సేవలో నిస్వార్థంగా కృషి చేస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందిస్తోంది. బహుమతులు అందుకున్న చిన్నారులు ఆనందాచార్యానికి లోనైనారు కార్యక్రమంలో పాస్టర్ ఇస్సాకు పాస్టర్ భాస్కర్ బ్రదర్ డ్యానీ బాబు, బ్రదర్ రవిపాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఫౌండేషన్ వారికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.




## టెట్ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్‌గా వస్తుంది

### సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** టెట్ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తుందని సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయం లో టెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు శాసన మండలి మాజీ సభ్యులు & జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె. ఎస్. లక్ష్మణరావు పంపిన సైకాలజీ మెటీరియల్స్ ను సైకాలజీ ఎక్స్పర్ట్స్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడుతూ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తోందని, కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని ఈ మెటీరియల్ ను అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరును ప్రభుత్వం విడుదల చేయాలని, ఉద్యోగాల ఇవ్వలేని స్థితిలో నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యురాలు సునీత, ప్రధాన కార్యదర్శి రాజేష్, కళ్యాణ్ కృష్ణ, కో ఆర్డినేటర్ బాల నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సృజనాత్మకతను వెలికి తీసేందుకే డ్రాయింగ్ పోటీలు


### వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ

**చీరాల డిసెంబర్ 8( ఉదయం పత్రికా ప్రతినిధి)** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే క్రమంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు ఎన్.ఆర్ అండ్ పీఎం హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రోటరీ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 2వ రోజు డ్రాయింగ్ పోటీలు నిర్వహించిన సందర్భంలో రామకృష్ణ మాట్లాడారు. పోటీలకు పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పోటీలకు హాజరైనట్లు తెలిపారు. పోటీలకు చీఫ్ ఆర్గనైజర్ గా వలివేటి మురళీకృష్ణ, ఆర్గనైజర్స్ గా ఎం.వి రామారావు, మువ్వల వెంకట రమణారావు, పుల్లయ్య నాయుడు, ఆంజనేయులు వ్యవహరించారు.

డ్రాయింగ్ టీచర్స్ గా తిరుమల భవాని, బి.అరవింద్, నాగ శైలజ జడ్జిలు గా కొనసాగినారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ జూనియర్స్ విజేతలు డి .శ్రీనివాసులు, బి . ప్రణీత, ఎ వాసంతి, సీనియర్స్ డి . నంద విజయ కిషోర్,పి. కావ్యాంజలి, పీ. వెంకట శృతి ని ప్రకటించారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, శివాంజనేయ ప్రసాద్, బాల వెంకటేశ్వరరావు, డి.వి.సురేష్, డా.బాబూరావు, జాగర్లమూడి సురేష్, పొట్టి శ్రీనివాసరావు, విజయకుమార్,హేమంత్ కుమార్, సుభాషిణి, భానుకుమారి, నళిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

- ఇంటిలో నట్టి నడి మధ్యలో మహిళ మృతదేహం
- తల వెనుక భాగంలో రక్త గాయాలు
- తమ కుమార్తెను హత్య చేశారని కుటుంబ సభ్యుల ఆరోపలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు పట్టణంలోని బొల్లవరంలోని వెంకటాద్రి నగర్ లో గౌరు సుజాత(38) అనే వివాహిత అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు, మృతురాలి బంధువుల వివరాల మేరకు......చాపాడు మండలం రాజువారి పేట గ్రామానికి చెందిన సుజాతకు ప్రొద్దుటూరు మండలం శంకరాపురం కు చెందిన రవిశంకర్ రెడ్డితో సుమారు 15 సంవత్సరాల కిందట వివాహమైనది. వీరికి సంతానం లేదు. రవిశంకర్ రెడ్డి ఫైనాన్స్ తో పాటు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రొద్దుటూరులో నివాసం ఉంటూ ప్రస్తుతం వెంకటాద్రి నగర్ లో రెండు నెలల క్రిందట బాడుగ ఇంటిలో కాపురం ఉండేవారు. సుజాత భర్త రవిశంకర్ రెడ్డి మద్యానికి బానిసగా మారి తరచు ఇంట్లో గొడవ పడుతూ ఉండేవారు. ఇటీవల భర్త రవి శంకర్ రెడ్డి కి ఆపరేషన్ చేసి పేగు తొలగించారు. అయినా బానిస అయ్యారు. ఈ క్రమంలో సుజాత అత్త మామ వారికి ఆదివారం మధ్యాహ్నం ఫోన్ చేసి తిరుపతి ఆసుపత్రికి వెళ్లాలి అని చెప్పింది. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు, ఐదు గంటల సమయంలో సుజాత తన ఇంటిలో హాలులో నట్టి నడి మధ్యలో మృతదేహం కనపడింది. తల వెనుక భాగంలో రక్తం కావడంతో పాటు మెడకు ఎడమ ప్రక్క భాగంలో నల్లటి ఉరి వేసుకున్నట్లు గుర్తులు ఉన్నాయి. విషయం తెలుసుకున్న 3 టౌన్ సిఐ వేణుగోపాల్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై భర్త అతని బంధువులపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు అనుమానస్పద



## దివ్యాంగ చిన్నారులకు తల్లి మొదటి గురువు

### మాజీ ఎంఈఓ శేష శర్మ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి)** దివ్యంగ చిన్నారులకు తల్లి మొదటి గురువని మాజీ ఎంఈఓ గడియారం శేషశర్మ తెలిపారు. సోమవారం స్థానిక హౌసింగ్ బోర్డులోని భవిత కేంద్రం లో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గడియారం శేషశర్మ మాట్లాడుతూ దివ్యంగుల అభివృద్ధి కి తల్లి తండ్రుల పాత్ర చాలా కీలకమైనదని, తల్లి మొదటి గురువని భవిత కేంద్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి ముందు ఉంటానని వివరించారు. ఈ సందర్భంగా గడియారం శివ కళ మాట్లాడుతూ దివ్యంగులను దేవుడు మనకు ఇచ్చారంటే మనం మాత్రమే ఈ పిల్లల్ని భరించగలమని, పిల్లల అభివృద్ధికి ఉపాధ్యాయుల తో పాటు తల్లి సహకారం ఎంతో అవసరమని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం ఉపాధ్యాయురాలికి మంచి సేవ భావం తో, విద్య బుద్ధులు, క్రమశిక్షణ నేర్పిన సంగీతకు శివ కళ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఏపీహెచ్ బి కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురివిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ ఉస్మాన్ అలీ, భవిత ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి, సాయి సుధా దివ్యంగులకు గిఫ్ట్స్ స్పాన్సర్ చేశారు. మాజీ ఎంఈఓ శేష శర్మ దివ్యంగుల దినోత్సవానికి భోజనాలు, కేశవరెడ్డి షామియానా, కుర్చీలు, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు ఈ సందర్భంగా గిఫ్ట్స్ ప్రధానం చేశారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు


- పీజీఆర్ఎస్ లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలకు ఆదేశం
- ఇరువురి సస్పెన్షన్, ఇద్దరికి చార్జ్ మెమోలు
- అర్జీదారులకు సరైన సమాధానాన్ని అందించండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి




**కడప డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా.. సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేసినా.. ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అర్జీల పరిష్కారంలో క్రింది స్థాయి సిబ్బంది ఎలాంటి డాక్యుమెంట్లను అప్లోడ్ చేస్తున్నారన్న విషయాన్ని సంబంధిత పైఅధికారి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏదైనా నిర్లక్ష్యం జరిగితే కిందిస్థాయి సిబ్బందితో పాటు, జిల్లా స్థాయి అధికారి కూడా బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కావున ప్రతి క్షేత్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.

### నిర్లక్ష్యం కారణంగా ఇరువురి సస్పెన్షన్

కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ. సింహాద్రిపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి, అలాగే ఏడి సర్వే & ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్ లకు చార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మండలం ఎస్.హెచ్.ఓ. పై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.




## అఖిల భారత రెడ్డి సంఘంలో నియామకాలు

- జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా నారాయణరెడ్డి
- జిల్లా కార్యదర్శిగా జక్కు చంద్రశేఖర్ రెడ్డి నియామకం
- ఏబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శిగా జక్కు చంద్రశేఖర్ రెడ్డి లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.



## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి మందులు విరాళం

**చింతూరు డిసెంబర్ 08 వుదయం న్యూస్ :** పేద వర్గాలకు సేవకు చేయడానికి అంకితమైన ప్రఖ్యాత ప్రభుత్వేతర సంస్థ సమారిటన్ ఆఫ్ నేషన్ సోమవారం చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి)లో ఉదారంగా విరాళం ఇచ్చింది. ఈ విరాళంలో శిశువులకు స్లీపింగ్ బ్యాగులతో కూడిన బేబీ బెడ్‌లు, అలాగే రూ. 1 లక్ష విలువైన ముఖ్యమైన డ్రాప్స్, సిరప్‌ల పంపిణీ ఉన్నాయి. ఈ ప్రాంతంలోని శిశువులు, కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించే ప్రయత్నంలో, ముఖ్యంగా చల్లని వాతావరణ నెలల్లో శిశువుల భద్రత, సౌకర్యం, వెచ్చదనాన్ని నిర్ధారించడానికి ఎన్జీవో స్లీపింగ్ బ్యాగ్‌లు అందించింది. ఈ విరాళాలు నవజాత శిశువుల జీవన పరిస్థితులను మెరుగుపరచడం, ఆరోగ్యకరమైన ప్రారంభ అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ఇవ్వడం జరిగింది. బేబీ బెడ్ స్లీపింగ్,ఎన్జీవో బ్యాగులతో పాటు, ఎన్జీవో అవసరమైన వారికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ డ్రాప్స్ మరియు సిరప్‌లను పంపిణీ చేసింది, ఇది శిశువుల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అనేక కుటుంబాలకు ఉపశమనం కలిగించింది. శిశువులలో సాధారణ వ్యాధులకు చికిత్స చేయడంలో సహాయపడటానికి, సమాజానికి మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించడం ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమంలో సమారిటన్ ఆఫ్ నేషన్ ప్రతినిధి రాము మాట్లాడుతూ "మేము బలహీన పిల్లలు మరియు కుటుంబాల జీవితాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నాము, ముఖ్యంగా వనరులకు ప్రాప్యత పరిమితంగా ఉండే గ్రామీణ ప్రాంతాలలో. ఈ రోజు మా విరాళాల ద్వారా, చింతూరులోని శిశువులు , కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ, సౌకర్యం అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము." అని అన్నారు వారి అచంచలమైన సేవకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా కోటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి గా కందుల వాసంతిరెడ్డి

**గ్రామ వాలంటర్ స్థాయి నుంచి రాష్ట్ర మహిళా కార్యదర్శి**



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** వైఎస్సార్ కాంగ్రెస్ మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా కందుల వాసంతి రెడ్డి నియామకం అయినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా వాసంతి రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి, ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి ముందుగాహృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి దుశ్శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైసిపి పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలుపుకొని పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వాసంతిరెడ్డి తెలిపారు. వాసంతి రెడ్డి ప్రస్తుతము అఖిల భారత రెడ్డి సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలుగా , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా పనిచేస్తూ ఉంది. వాసంతి చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో పదవి లభించింది. కందుల వాసంతిరెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ వాలంటీర్ గా పని చేశారు. ఆయన అనేక మీటింగ్లలో చెప్పారు వాలంటీర్ల గురించి మాట్లాడుతూ రేపొద్దున మీరే రాష్ట్రాన్ని నడిపించే నాయకులవుతారని, చెప్పిన విధంగానే గ్రామ వాలంటీర్ స్థాయి నుంచి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించారు.

## మండలి వెంకట కృష్ణారావుకు ఇండేన్ గ్యాస్ డీలర్ల ఘన నివాళి

**అవనిగడ్డ డిసెంబర్08 (వుదయం ప్రతినిధి):** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు సోమవారం అవనిగడ్డ నియోజకవర్గ ఇండేన్ గ్యాస్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఇండేన్ గ్యాస్ డీలర్లు ఆరే సద్గుణరావు, కోసూరు గోపీచంద్, బచ్చు కుటుంబరావు, గంగు ఫణింద్ర, హెచ్.పీ గ్యాస్ డీలర్ సత్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, శ్రీ లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, శివాలయం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనక దుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాథబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, మండలి రామ్మోహనరావు, భోగాది బాలకృష్ణ, విశ్వనాథపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, మత్తి శివపార్వతి, బాలమ్మ, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో కాపు, బీసీ భవనాల నిర్మాణాల పూర్తి

- కర్నూలులో ట్రాఫిక్ సమస్యలకు చర్యలు తీసుకుంటున్నాం
- పరిశ్రమలు,వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- భవనాల పునః నిర్మాణానికి పూజలు





**కర్నూలు , డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** – సొంత నిధులతో కాపు , బీసీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు పట్టణ బి – కాంప్ లో ముందుగా కాపు భవనం , బీసీ భవనాల పునః నిర్మాణానికి మంత్రి టి.జి. భరత్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...2014 సంవత్సరం కాలం లో ఉన్న అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం కాపు , బీసీ భవనాలు నిర్మాణానికి చర్యలు చేపట్టినదని నిధులు కేటాయించి నిర్మాణాలు బేస్ లెవెల్ స్థాయికి తీసుకొని రావటం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ పనులను అర్ధాంతరంగా ఆపివేయడం , నిధులు కేటాయించకపోవడం తో కాపు , బీసీ ల మనోభావాలు దెబ్బతిన్నవని తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో ప్రచారానికి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో దట్టమైన చెట్లపొదలు , గుంతలతో ఉన్నదని అప్పుడే వారికి ఈ రెండు భవనాలు పూర్తి చేసే చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేయడం జరిగిందని , ఆ వాగ్దానం మేరకు ఇప్పుడు కాపు భవన నిర్మాణ నిమిత్తం ఒక కోటి 50 లక్షల రూపాయలు మరియు బి.సి. భవనానికి 2 కోట్ల రూపాయలు టీజీవి సంస్థల ద్వారా నిధులు కేటాయించి ఎనిమిది నెలల్లో కాంట్రాక్టర్ ప్రభాకర్ ద్వారా నాణ్యతతో కూడిన పనులతో పార్కింగ్ ప్రదేశం తో సహా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కెప్టెన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలియజేశారు . మంత్రులుగా మేము కేంద్ర ప్రభుత్వ మంత్రులతో సమావేశాలు నిర్వహించుకుని రాష్ట్రానికి చేయవలసిన అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్ కు ఇప్పటివరకు పదివేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొని రావడం జరిగిందని , 7వేల కోట్ల రూపాయలతో అగస్త్య కంపెనీ వస్తూ ఉన్నదని , ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రిలయన్స్ కంపెనీ ద్వారా తీసుకుని రావడం జరిగిందని , ఇంకా చాలా కంపెనీలు తీసుకుని వస్తామని మంత్రి తెలిపారు. కాపు భవనం పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ప్రారంభోత్సవం చేయిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండడం వలన హైదరాబాద్ అన్ని విధాల గణనీయమైన అభివృద్ధి చెంది ఇప్పుడు దేశానికే తలమానికంగా ఉన్నదని తెలియజేశారు. కాపు భవన పూజా కార్యక్రమం కార్యక్రమంలో కాపు /బలిజ నాయకులు నారాయణరెడ్డి , డాక్టర్ కుళ్లాయప్ప , పత్తి ఓబులయ్య , లక్ష్మన్న , రవి , రామకృష్ణ , సోమశేఖర్ , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింతామోహన్ , ఆర్కిటెక్ట్ రఘునాథ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.బీసీ భవన పూజా కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్ , నక్కమిట్టల శ్రీనివాసులు , రాంబాబు , రామకృష్ణ , బీసన్న మొదలగువారు మరియు ఈ రెండు పూజా కార్యక్రమాలకు బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన , బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ బాక్స్ ల పంపిణీ






**ఆత్మకూరు డిసెంబరు ఎనిమిది (వుదయం ప్రతినిధి)** ఎడ్వర్డ్ క్రిస్టియన్ మెమోరియల్ ట్రస్ట్ ఆత్మకూరు ఆధ్వర్యంలో నిరంతరంగా దుప్పట్లో పంపిణీ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ బాక్సుల పంపిణీ కొనసాగుతుంది. ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో గల జీవము గల దేవుని సంఘం వృద్ధులకు పేదలకు దుప్పట్లు పంపిణీ జరిగింది చర్చిల సంఘ కాపరి మాల్యాద్రి పేద వృద్ధులకు దుప్పట్లు ఇవ్వవలసినదిగా నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ట్రస్ట్ వారిని అడిగారు వారి కోరిక మేరకుఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు పేదలకు , దుప్పట్లు.మరియు2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంస్థచేర్మెన్ పి ఎడ్వర్డ్ చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం తూమాటిపల్లి,అయిన కోట ,మొగిలిచర్ల , లింగసముద్రం గ్రామాలలో. గల జీవము గల దేవుని సంఘం విశ్వాసులు దుప్పట్లుపంపిణీ చేయడం జరిగిందని. చలికాలం చలి తీవ్రతగా ఉన్నందువలన వృద్ధులుగా ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని,క్రిస్మస్ పండుగను బుచ్చిరెడ్డిపాలెం మండలం రామచంద్రాపురం గ్రామంలో గల రాఖీ పాయింట్ బాప్టిస్ట్ చర్చ్ నిరుపేద చిన్నారులకు క్రిస్మస్ గిఫ్ట్ బాక్స్‌లను పంపిణీ చేయడం జరిగిందని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సమాజ సేవలో నిస్వార్థంగా కృషి చేస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందిస్తోంది. బహుమతులు అందుకున్న చిన్నారులు ఆనందాచార్యానికి లోనైనారు కార్యక్రమంలో పాస్టర్ ఇస్సాకు పాస్టర్ భాస్కర్ బ్రదర్ డ్యానీ బాబు, బ్రదర్ రవిపాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఫౌండేషన్ వారికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.




## టెట్ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్‌గా వస్తుంది

**సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు**

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** టెట్ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తుందని సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయం లో టెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు శాసన మండలి మాజీ సభ్యులు & జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె. ఎస్. లక్ష్మణరావు పంపిన సైకాలజీ మెటీరియల్స్ ను సైకాలజీ ఎక్స్పర్ట్స్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడుతూ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తోందని, కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని ఈ మెటీరియల్ ను అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరును ప్రభుత్వం విడుదల చేయాలని, ఉద్యోగాల ఇవ్వలేని స్థితిలో నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత, ప్రధాన కార్యదర్శి రాజేష్, కళ్యాణ్ కృష్ణ, కో ఆర్డినేటర్ బాల నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సృజనాత్మకతను వెలికి తీసేందుకే డ్రాయింగ్ పోటీలు

**వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ**

**చీరాల డిసెంబర్ 8( ఉదయం పత్రికా ప్రతినిధి)** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే క్రమంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు ఎస్.ఆర్ అండ్ పీఎం హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రోటరీ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 2వ రోజు డ్రాయింగ్ పోటీలు నిర్వహించిన సందర్భంలో రామకృష్ణ మాట్లాడారు. పోటీలకు పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పోటీలకు హాజరైనట్లు తెలిపారు. పోటీలకు చీఫ్ ఆర్గనైజర్ గా వలివేటి మురళీకృష్ణ, ఆర్గనైజర్స్ గా ఎం.వి రామారావు, మువ్వల వెంకట రమణారావు, పుల్లయ్య నాయుడు, ఆంజనేయులు వ్యవహరించారు.

డ్రాయింగ్ టీచర్స్ గా తిరుమల భవాని, బి.అరవింద్, నాగ శైలజ జడ్జిలు గా కొనసాగినారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ జూనియర్స్ విజేతలు డి .శ్రీనివాసులు, బి . ప్రణీత, ఎ వాసంతి, సీనియర్స్ డి . నంద విజయ కిషోర్,పి. కావ్యాంజలి, పీ. వెంకట శృతి ని ప్రకటించారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, శివాంజనేయ ప్రసాద్, బాల వెంకటేశ్వరరావు, డి.వి.సురేష్, డా.బాబూరావు, జాగర్లమూడి సురేష్, పొట్టి శ్రీనివాసరావు, విజయకుమార్,హేమంత్ కుమార్, సుభాషిణి, భానుకుమారి, నళిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దివ్యాంగ చిన్నారులకు తల్లి మొదటి గురువు

**మాజీ ఎంఈఓ శేషశర్మ**

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి)** దివ్యంగ చిన్నారులకు తల్లి మొదటి గురువని మాజీ ఎంఈఓ గడియారం శేషశర్మ తెలిపారు. సోమవారం స్థానిక హౌసింగ్ బోర్డులోని భవిత కేంద్రం లో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గడియారం శేషశర్మ మాట్లాడుతూ దివ్యంగుల అభివృద్ధి కి తల్లి తండ్రుల పాత్ర చాలా కీలకమైనదని, తల్లి మొదటి గురువని భవిత కేంద్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి ముందు ఉంటానని వివరించారు. ఈ సందర్భంగా గడియారం శివ కళ మాట్లాడుతూ దివ్యంగులను దేవుడు మనకు ఇచ్చారంటే మనం మాత్రమే ఈ పిల్లల్ని భరించగలమని, పిల్లల అభివృద్ధికి ఉపాధ్యాయుల తో పాటు తల్లి సహకారం ఎంతో అవసరమని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం ఉపాధ్యాయురాలికి మంచి సేవ భావం తో, విద్య బుద్ధులు, క్రమశిక్షణ నేర్పిన సంగీతకు శివ కళ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఏపీహెచ్ బి కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురివిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ ఉస్మాన్ అలీ, భవిత ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి, సాయి సుధా దివ్యంగులకు గిఫ్ట్స్ స్పాన్సర్ చేశారు. మాజీ ఎంఈఓ శేష శర్మ దివ్యంగుల దినోత్సవానికి భోజనాలు, కేశవరెడ్డి షామియానా, కుర్చీలు, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో దివ్యంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు ఈ సందర్భంగా గిఫ్ట్స్ ప్రధానం చేశారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

- ఇంటిలో నట్టి నడి మధ్యలో మహిళ మృతదేహం
- తల వెనుక భాగంలో రక్త గాయాలు
- తమ కుమార్తెను హత్య చేశారని కుటుంబ సభ్యుల ఆరోపలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు పట్టణంలోని బొల్లవరంలోని వెంకటాద్రి నగర్ లో గౌరు సుజాత(38) అనే వివాహిత అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు, మృతురాలి బంధువుల వివరాల మేరకు......చాపాడు మండలం రాజువారి పేట గ్రామానికి చెందిన సుజాతకు ప్రొద్దుటూరు మండలం శంకరాపురం కు చెందిన రవిశంకర్ రెడ్డితో సుమారు 15 సంవత్సరాల కిందట వివాహమైనది. వీరికి సంతానం లేదు. రవిశంకర్ రెడ్డి ఫైనాన్స్ తో పాటు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రొద్దుటూరులో నివాసం ఉంటూ ప్రస్తుతం వెంకటాద్రి నగర్ లో రెండు నెలల క్రిందట బాడుగ ఇంటిలో కాపురం ఉండేవారు. సుజాత భర్త రవిశంకర్ రెడ్డి మద్యానికి బానిసగా మారి తరచు ఇంట్లో గొడవ పడుతూ ఉండేవారు. ఇటీవల భర్త రవి శంకర్ రెడ్డి కి ఆపరేషన్ చేసి పేగు తొలగించారు. అయినా కూడా ఆరోగ్యం పై భద్రత తీసుకోకుండా రవిశంకర్ రెడ్డి త్రాగుడుకు బానిస అయ్యారు. ఈ క్రమంలో సుజాత అత్త మామ వారికి ఆదివారం మధ్యాహ్నం ఫోన్ చేసి తిరుపతి ఆసుపత్రికి వెళ్లాలి అని చెప్పింది. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు, ఐదు గంటల సమయంలో సుజాత తన ఇంటిలో హాలులో నట్టి నడి మధ్యలో మృతదేహం కనపడింది. తల వెనుక భాగంలో రక్తం కావడంతో పాటు మెడకు ఎడమ ప్రక్క భాగంలో నల్లటి ఉరి వేసుకున్నట్లు గుర్తులు ఉన్నాయి. విషయం తెలుసుకున్న 3 టౌన్ సిఐ వేణుగోపాల్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై భర్త అతని బంధువులపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాలయ్య ఫ్యాన్స్ మరో షాక్..



నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ అఖండ 2.నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో ఇప్పటికే అఖండ సినిమా వచ్చి ప్రభంజనం సృష్టించింది. దీంతో ఈ అఖండ 2 మూవీపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. దానికి తగ్గట్టుగానే బాలీవుడ్ లో కూడా మంచి ప్రమోషన్స్ చేశారు. కానీ రిలీజ్ సమయానికి ప్లాన్ బెడిసి కొట్టింది. కొన్ని ఫైనాన్షియల్ కారణాల వల్ల అఖండ 2 మూవీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. దీంతో కొత్త రిలీజ్ డేట్ పై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ రాలేదు. డిసెంబర్ 12వ తేదీన ఈ అఖండ 2 సినిమాను రిలీజ్ చేస్తారని కొంతమంది ప్రచారం చేస్తుంటే, క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న రిలీజ్ అవుతుందని మరి కొంతమంది అంటున్నారు. అయితే అభిమానులు మాత్రం డిసెంబర్ 12వ తేదీన అఖండ 2 మూవీ రిలీజ్ చేయాలని డిమాండ్లు చేస్తున్నారట. కానీ మేకర్స్ మాత్రం దానికి అస్సలు ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. డిసెంబర్ 25వ తేదీన రిలీజ్ చేస్తే, మంచి కలెక్షన్స్ వస్తాయని అంచనా వేస్తోందట చిత్ర బృందం. దీంతో ఈ రెండు తేదీలపైన తర్జనభర్జన పడుతున్నారు. మరి ఏ రోజున ఈ సినిమా రిలీజ్ అవుతుందో చూడాలి.

# ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోన్న షాలిని పాండే హాట్ ఫొటోలు



తొలి సినిమా తోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది.అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి తోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది. ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే.

విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.అర్జున్ రెడ్డి తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు. ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే తో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.

# ఆ రెండూ బాగా కుదిరాయి



శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఈషా'. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ ఈ చిత్రాన్ని ఈనెల 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్, త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేవల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. శనివారం సమర్పకుడు దామోదర ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ,'ఈ సినిమాని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ప్రతీది తనే దగ్గరుండి చూసుకున్నారు. ఈ సినిమాను బాగా తెరకెక్కించాడు. నేను పోస్ట్ ప్రొడక్షన్ టైమ్‌లో రెండు, మూడు సార్లు చూశాను. చాలా బాగుంది. ప్రేక్షకులకు తప్పకుండా కనెక్ట్ అవుతుందనే నమ్మకం కలిగింది. హర్రర్ థ్రిల్లర్ మూవీస్‌లో డ్రామా ఎక్కువగా ఉంటుంది. సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటాం. ఈ సినిమాలోనూ సినిమాటిక్ లిబర్టీ ఉంటుంది. అయితే సినిమా చివరకు వచ్చేసరికి ఒక పర్సనల్ ఫీల్ కలుగుతుంది. ఈ సినిమా చూసి థియేటర్స్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకులు ఒక రియలిస్టిక్ ఫీల్‌తో బయటకు వస్తారు. హర్రర్ థ్రిల్లర్ మూవీస్‌కు విజువల్స్, సౌండింగ్ క్వాలిటీ బాగుండాలి. ఈ సినిమాలో ఆ రెండూ బాగా కుదిరాయి. శ్రేయా ఘోషల్, శంకర్ మహాదేవన్ పాడిన రెండు పాటలు ఆకట్టుకుంటాయి' అని అన్నారు.

# వెంకీమామతో నేషనల్ క్రష్ రొమాన్స్?



సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాతో విక్టరీ వెంకటేశ్ ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ప్రస్తుతం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేస్తున్నాడు. *వఅ** 77' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ కథ – మాటలు అందించారు. ఇవి రెండూ మంచి విజయం సాధించాయి. చాలా ఏళ్ల తర్వాత వీరిద్దరు కలిసి సినిమా చేస్తుండటంతో మంచి క్రేజ్ ఏర్పడింది. ఈసారి ఎలాంటి సినిమాతో వస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు.. మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తోన్న మన శంకర వరప్రసాద్‌గారు చిత్రంలో వెంకటేశ్ అతిథి పాత్రలో చేస్తున్నారు. ఇద్దరు అగ్ర హీరోలు కలిసి నటిస్తుండటంతో ఈ చిత్రంపైనా అభిమానులు అంచనాలు పెట్టుకున్నారు. వినిపిస్తున్నాయి. త్రివిక్రమ్‌తో వెంకటేశ్.. విశ్వక్‌సేన్‌తో అనుదీప్ సినిమాలు పూర్తయిన వెంటనే.. వీరి కాంబో మొదలు కానున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నటిస్తుందని సమాచారం. ఇప్పటికే రష్మికకు అనుదీప్ స్టోరీ వినిపించారని.. ఆమె కూడా సానుకూలంగా స్పందించిందని తెలుస్తోంది. ఇందులో ఎంతవరకు నిజముందో తెలియాలి అంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.

# వెక్కి వెక్కి ఏడ్చిన సల్మాన్..

## షాకైన అభిమానులు



బాలీవుడ్ కండల వీరుడు కంటతడి పెట్టుకున్నారు. చిన్న పిల్లోడి మాదిరిగా వెక్కి వెక్కి ఏడవడంతో ఆయన అభిమానులు అంతా షాక్ అయ్యారు. ఎప్పుడు నవ్వుతూ కనిపించే సల్మాన్ ఖాన్ తను హోస్ట్ చేస్తున్న హిందీ బిగ్ బాస్ షోలో ఒక్కసారిగా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇటీవల మరణించిన బాలీవుడ్ లెజెండ్ నటుడు ధర్మేంద్ర మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం గతంలో ధర్మేంద్ర బిగ్ బాస్ షో కి వచ్చిన వీడియోను ప్లే చేసినపుడు సల్మాన్ బోరున ఏడ్చేశాడు. ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకుంటూ... '' మనం హీ మ్యాన్ ను కోల్పోయాం. ఆయనకంటే గొప్ప నటుడు లేడు అనుకుంటున్న. మిస్ యూ ధర్మేంద్ర.. నా పుట్టిన రోజు నాడే మీరు ఈ లోకాన్ని వదిలి వెళ్ళడం మరింత బాధ కలిగించింది..'' అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కాగా కండల వీరున్ని బిగ్ షోలో సరదాగ నవ్వుతూ.. కొప్పడటమో చూసాం గాని.. ఇలా చిన్న పిల్లోడి మాదిరిగా కన్నీళ్లు పెట్టుకోవడం ఎన్నడూ చూడలేదంటూ సల్మాన్ అభిమానులు కూడా వర్రీ అవుతున్నారు.

# ఉస్తాద్.. స్టెప్పేస్తే..



'ఉస్తాద్ భగత్ సింగ్'గా పవన్ కల్యాణ్ తన స్టెప్పులతో భూకంపం పుట్టిస్తారంటున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే పాటలతో ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా ఈ చిత్ర తొలి పాట ప్రోమోను ఈ నెల 9న విడుదల చేయనున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈమేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. అందులో పవన్ స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యమందించగా.. విశాల్ దద్లాని ఆలపించారు. పూర్తి పాటను ఈనెల మూడో వారం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# హోటల్ గదిలో నేను ఆత్మను చూశాను




'ఉప్పెన'బీ మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ రేంజ్‌కి మారిపోయిన కృతి శెట్టి గురించి మనం ఎంత చెప్పినా తక్కువే. ఫస్ట్ మూవీతోనే తెలుగు ప్రేక్షకుల మనసుల్ని కొల్లగొట్టేసింది. దీంతో ఈ భామ గ్రాఫ్ చేంజ్ అయిపోతుంది అని అందరూ అనుకున్నారు. అయితే అవకాశాలు బానే వచ్చినప్పటికీ ఆ సినిమాలు అంతగా మెప్పించలేక పోయాయి. దీంతో ఈ భామ రేంజ్ ఒక్కసారిగా కిందకు పడిపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది 'వా వాతియార్' సినిమాలో యాక్ట్ చేస్తుంది. ఇక ఇందులో కార్తి హీరోగా నటిస్తున్నాడు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన ఈ చిన్నది వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ అక్కడ తన గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కృతి శెట్టి తనకు జరిగిన ఓ వింత అనుభవం గురించి షేర్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. '''కార్తీ వా వాతియర్ (అన్న గారు వస్తారు) షూటింగ్ స్టార్ట్ కావడానికి ముందు రోజు రాత్రి మా అమ్మతో కలిసి ఓ హోటల్ గదిలో ఉన్నాను. అప్పుడు అక్కడే ఓ ఆత్మను చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద సౌండ్ వచ్చింది. ఆ తర్వాత ఆత్మ కనిపించలేదు. మరి అది నాకు సాయం చేయడానికి వచ్చిందో లేదా నేను చేస్తున్న ప్రాక్టీస్ వల్ల వచ్చిందో తెలియదు. నాకు ముందు నుంచి ఆత్మలపై నమ్మకం ఉంది. నేను తుళు జాతికి చెందిన అమ్మాయిని. మా పూర్వీకులను దేవతలుగా పూజిస్తాం. వాళ్లు మమ్మల్ని ఎప్పుడు కాపాడుతుంటారు'' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# సినిమా


# సీక్వెల్ ఇక రాకపోవచ్చు !

కొన్ని సినిమాలు రిలీజ్ అయిన వెంటనే మేకర్స్ 'హిట్' అని ఘనంగా ప్రకటిస్తారు. కలెక్షన్స్ పోస్టర్లు కూడా విడుదల చేస్తారు. అభిమానులు కూడా 'మా హీరో హిట్ కొట్టేశాడు!' అని హడావుడి చేస్తారు.కానీ కొన్నిరోజుల తర్వాత నిజమైన ఫలితం వెలికి వస్తుంది. ఇప్పుడు విజయ్ దేవరకొండ విషయంలోనూ ఈ పరిస్థితి ఎదురవుతున్నట్లు కనిపిస్తోంది. పరిస్థితి ఏమిటంటే: 'పెళ్లి చూపులు', 'అర్జున్ రెడ్డి', 'గీతగోవిందం' వంటి హిట్స్ ఇచ్చిన విజయ్ దేవరకొండ టాలీవుడ్‌లో క్రేజీ హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ తరువాత చేసిన సినిమాల్లో ఒకటి కూడా బాక్సాఫీస్ వద్ద బాగా రన్ కాలేదు. యాక్టింగ్ పరంగా విజయ్‌కు కోరిక ఏమీ లేరు, కానీ సినిమాల్లో సరైన కంటెంట్ లేకపోవడం వల్ల చాలా మంది ప్రాజెక్ట్స్ ఫ్లాప్ అయ్యాయి. ఈ ఏడాది విజయ్ నుంచి వచ్చిన చిత్రం 'కింగ్డమ్', మే చివరలో థియేటర్లలో విడుదలైంది. విడు దల రోజు రష్మిక ఫ్యాన్స్ కోసం పోస్టు పెట్టి 'విజయ్ హిట్ కొట్టే శాడు' అని చెప్పారు. తొలిరోజు ప్రేక్షకులు కూడా 'బాగుంది' అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ రెండో రోజు నుండి యావరేజ్ టాక్ రావడం మొద లైంది.ఈ సినిమాకు రూ.130 కోట్ల బడ్జెట్ పెట్టారు. రెండు భాగాలుగా తీసుకునే ప్లాన్ తొలి భాగం పెట్టిన బడ్జెట్‌కు సరిపడా వసూళ్లను రాబట్ట లేదు. ఫలితంగా సీక్వెల్ ప్రాజెక్ట్ పక్కన పెట్టబడిందని సమాచారం.ప్రస్తుతం విజయ్ దేవరకొండ దిల్ రాజు నిర్మాణంలో 'రౌడీ జనార్దన్' సినిమాలో, అలాగే రాహుల్ సంక్రిత్యాన్ దర్శకత్వంలో ఓ పీరియాడిక్ మూవీ చేస్తూ బిజీగా ఉన్నాడు.



# సినిమా చూసి ఎవరూ మారరు

శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బింధు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న దండోరా చిత్రం డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర దర్శకుడు మురళీకాంత్ ప్రమోషన్స్‌లో వేగం పెంచారు. తాజాగా ఈ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినిమా చూసి ఎవరో మారిపోతారని నేను నమ్మను. ఒక అనుభవాన్ని చెప్పటమే సినిమా. అమెరికాలో ఉన్న వాడికి ఊర్లల్లో ఏం జరుగుతుందో తెలిసే అవకాశం ఉండదు.. అలాగే హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగినోడికి ఊర్లలో ఫంక్షన్స్ ఎలా జరుగుతాయనేది కూడా తెలిసి ఉండదు.. ఈ లైఫ్ స్టైల్‌ను వాళ్ల ఎక్స్‌పీరియెన్స్‌లో ఫేస్ చేయకపోవచ్చు. ఈ సినిమాను థియేటర్‌లోకి వచ్చి చూసినప్పుడు 'ఓహో ఊరు ఇలా ఉంటుందా? ' అనే చిన్న ఎక్స్‌పీరియెన్స్ కచ్చితంగా వస్తుంది. అలా ప్రతీ అభిమాని ఒక కొత్త విషయం తెలుసుకుంటే చాలు అని దర్శకుడు మురళీకాంత్ చెప్పుకొచ్చారు.





## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

### తాలూకా ఎస్ఐ తులసి నాగప్రసాద్

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరంలోని మరియాపురం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా జాగృతి టీమ్ నార్కోటిక్ సెల్ ఈగల్ సెల్ సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కడప తాలూకా ఎస్ఐ తులసి నాగప్రసాద్ మాట్లాడుతూ...డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి అని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్ముతున్నట్లుగాని ఎవరైనా వాడుతున్నట్లుగాని కనిపిస్తే వెంటనే 1972 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని విద్యార్థులకు తెలియజేశారు.

## 13న అన్ని కోర్టు ప్రాంగణాల్లలో జాతీయ లోక్ అదాలత్



**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవా సదన్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మునిసిపల్ మరియు సచివాలయం అధికారులతో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు, టాక్స్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాలలో గల కోర్టుల నందు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కక్ష దారులు తమ కేసులను ఈ లోక్ అదాలత్ లో రాజీపూర్వకంగా పరిష్కరించుకోగలరని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సచివాలయం అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28 అర్జీలు
- టిడ్కో లబిదారులు పూర్తి డిడి చెల్లించాలి

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్‌ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతికి సహకారం అభినందనీయం

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- రూ.10.64 లక్షలు ఆస్తి పన్నులు వసూలు

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** నగర ప్రగతికి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్నులను చెల్లిస్తున్న వాణిజ్య సముదాయాల యజమానుల సహకారం అభినందనీయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మూడు వాణిజ్య దుకాణాల నుండి వచ్చిన రూ.10,64,111/- విలువైన చెక్కులను రెవెన్యూ విభాగ సిబ్బంది కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రతీ పౌరుడు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓ జునైద్, ఆర్ఐలు రాజు, భార్గవ్, సుహైద్, తదితరులు పాల్గొన్నారు.




## సెమినార్‌ను జయప్రదం చేయండి

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** రాజ్యాంగం సవాళ్లు - పౌరుల బాధ్యత " అనే అంశంపై ఈ నెల 13న ఉదయం 11 గంటలకు టీజీవి కళాక్షేత్రంలో మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ సెమినార్ ను జయప్రదం చేయాలని కోరుచూ బార్ అసోసియేషన్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, వివిధ లాయర్ల సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా కోర్టు ఆవరణంలో కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ చౌదరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారు సీనియర్ న్యాయవాది జయరాజు, కన్వీనర్ నరసింహ, ఐలు కేంద్ర నాయకులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రజాహిత వేదిక కన్వీనర్ మురళి, బాలోత్సవం కార్యదర్శి ధనంజయ,లాయర్లు రవికాంత్, సుమంత్, హైమావతి, ముంతాజ్ బేగం, సుబ్బయ్య, రాజేష్,నిత్యజీవ రాజు, శ్రీనివాసులు, రవిరాజు, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

- పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు అధికారులు తక్షణం స్పందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి
- పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరణ
- జిల్లాలోని అన్న క్యాంటీన్లను పరిశీలించాలని కమిషనర్‌కు ఆదేశాలు



**కర్నూలు, డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతోందన్నారు. ప్రీ-ఆడిటింగ్ బృందాల ద్వారా అర్జీల పరిష్కారం లో నాణ్యతను పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూసి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంప్రాపర్ రెడ్రెసెల్ ఉండకూడదని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుతో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి, స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అర్జీలు అత్యధికంగా వస్తున్నందున, ఈ శాఖలు వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు అర్జీలకు సంబంధించి ఎండార్స్‌మెంట్ సక్రమంగా ఇవ్వడం లేదని, స్పష్టంగా, త్వరితగతిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతిరోజూ వార్తాపత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి నివేదికను పంపించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, పందుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్న క్యాంటీన్లను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేసి, తనిఖీల ఫోటోలను అధికారుల గ్రూప్ లో అప్లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 450 మంది పాఠశాలకు గైర్ హాజరు అయినట్లు గుర్తించామని, వారిని తిరిగి పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఇఓ, ఆర్డీవో లను ఆదేశించారు. ఆ విద్యార్థుల కుటుంబాలు వలసలకు వెళ్లినట్లయితే,తలిదండ్రులతో మాట్లాడి, వారిని తిరిగి రప్పించి, సీజనల్ హాస్టళ్లలో విద్యార్థులను చేర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక విద్యా ప్రణాళికను అమలు చేయాలన్నారు. డ్రాపౌట్ అయినా ప్రతి విద్యార్థి కూడా పాఠశాలకు తిరిగి చేరే వరకు అధికారులు ఫాలోఅప్ చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కీలకమైన దశ అని, ప్రతి విద్యార్థి పదవ తరగతి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తరగతి గదికి చేరాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల పాపకు అడ్రినల్ గ్రంధిలో క్యాన్సర్






- కణితితో బీపీ పెరిగిపోయి బాలికకు తలనొప్పి
- లాప్రోస్కోపిక్ పద్ధతిలో కణితిని తొలగించిన కిమ్స్ కడల్స్ కర్నూలు వైద్యులు

**కర్నూలు, డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** నంద్యాల ప్రాంతానికి చెందిన 12 ఏళ్ల బాలికకు అత్యంత అరుదైన సమస్య వచ్చింది. సాధారణంగా 30-50 ఏళ్ల మధ్యన మాత్రమే వచ్చే అడ్రినల్ గ్రంధి కణితి ఆమెకు చిన్న వయసులోనే వచ్చింది. ఆమెకు చికిత్స చేసి, నయం చేసిన కర్నూలు కిమ్స్ కడల్స్ కర్నూలు కన్సల్టెంట్ పీడియాట్రిక్, నియోనాటల్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ సాయిప్రసూన ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. “ఆరో తరగతి చదువుతున్న ఆ బాలికకు ఉన్నట్టుండి విపరీతంగా తలనొప్పి వస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెను పిల్లల వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. ఆమెకు బీపీ బాగా పెరిగినట్లు తెలిసింది. కొన్ని రక్తపరీక్షలు చేయగా, పీటీ కూడా ఎక్కువగా ఉంది. సాధారణంగా ఇది 30, 40 ఏళ్లు పైబడినవారిలోనే ఉంటుంది. దాంతో కారణమేంటా అని అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయగా, అడ్రినల్ గ్రంధిలో వాపు ఉన్నట్లు తెలిసింది. అప్పుడు మెరుగైన చికిత్స కోసం కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకవచ్చారు. క్కడ ఆమెను పరీక్షించగా, అడ్రినల్ గ్రంధిలో కణితి ఉన్నట్లు తెలిసింది. దాని పేరు ఫియోక్రోమోసైటోమా. ఇది చాలా అరుదుగా ఏర్పడుతుంది. దీనివల్ల శరీరంలో అధికంగా హార్మోన్లు (క్యాటెకోలమిన్స్) ఉత్పత్తి అయ్యి, రక్తపోటు బాగా పెరిగిపోతుంది. దీన్ని అలాగే వదిలేస్తే మరింత సమస్యకు కారణమవుతుంది. దాంతో ఆ బాలికకు ఏర్పడిన కణితి తొలగించాలని నిర్ణయించాం. అయితే అప్పటికే పాపకు బీపీ ఎక్కువగా ఉండడంతో ముందుగా దాన్ని తగ్గించేందుకు అవసరమైన చికిత్సలు చేశాం. బీపీ పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత లాప్రోస్కోపిక్ పద్ధతిలో కణితిని పూర్తిగా తొలగించాం.



## పిజిఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 130 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ గారు, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

## అధునాతనమైన వైద్య పరికరాలతో ప్రత్యేక బస్సు

- కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రారంభం
- ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు




**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి:** శస్త్రచికిత్సలపై అవగాహన జాన్సన్ & జాన్సన్ ఇన్స్టిట్యూట్ ఆన్ వీల్ ఆధ్వర్యంలో స్కిల్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమంలో శస్త్రచికిత్సకు సంబంధించిన అంశాలపై ఆరోగ్య నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు అధునాతన వసతులతో కూడిన ప్రత్యేక బస్సు కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చిందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమ బస్సును ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు కర్నూల్ వైద్య కళాశాల అడిషనల్ డి యం ఈ & ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. కేఎంసి మరియు ఆసుపత్రి వైద్యులు పర్యవేక్షణలో పీజీలు, వైద్యవిద్యా ర్థులకు ఈ బస్సులో శిక్షణ ఇస్తారన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వ నున్నట్లు చెప్పారు. ఈ బస్సు రెండు రోజులపాటు ఓల్డ్ గైనిక్ బ్లాక్ వద్ద, 8, మరియు 9వ తేదీలలో ఉంటుందన్నారు. సాధారణ, లాప్రోస్కోపిక్, గైనకాలజీ, యురాలజీ, పీడియాట్రిక్స్ శస్త్రచికిత్స వంటివి నేర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ విభాగపు వైద్యులు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, జాన్సన్ అండ్ జాన్సన్ రీజనల్ మేనేజర్, ఎం.మురళీకృష్ణ, జగదీష్, రిషి కుమార్,పి జి ఎస్ , మరియు వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## హోం శాఖ మంత్రి కి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ



**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం విమానంలో కడప ఎయిర్ పోర్ట్ కు వచ్చిన రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత ను జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందచేశారు.

## రాష్ట్ర అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ

- మర్యాద పూర్వకంగా కలిసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొన్నారు,అనంతరం జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమ కార్యక్రమాలు, బాల్య వివాహాల నిర్మూలన, తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అంతర్గత ఫిర్యాదుల కమిటీలు (ఐసీసీ), కార్యకలాపాలపై చర్చించారు.



## నేస్తం సేవా సంస్థ చేస్తున్న సేవలకు సన్మానం

**కడప,డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా మైదుకూరు మండలం కు చెందిన మన నేస్తం సేవా సంస్థకు కడప పట్టణం ప్రెస్ క్లబ్ నందు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగామన నేస్తం సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి నేస్తం సేవా సంస్థ సభ్యుడు కోగటం కొండారెడ్డికి "బెస్ట్ సోషల్ వర్కర్ -2025 "అవార్డ్ అందించి శాలువతో గణంగా సన్మానించారు. మా నేస్తం సేవా సంస్థ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేయ గలుగుతున్నాము అంటే అది మా నేస్తం సేవా సంస్థ సభ్యులు, రక్తదాతలు,అన్నదాతలు,మిత్రులు ,శ్రేయోభిలాషులు, అందరి సహకారాంతో సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ "బెస్ట్ సోషల్ వర్కర్ -2025"అవార్డ్ అందజేశారు.



## శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

### కలెక్టర్, కమిషనర్‌కి వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** వీకర్ సెక్షన్ కాలనీ బిల్డింగ్స్ లో రోడ్లు, స్మశాన వాటికకు స్థలము, స్థానికంగా ప్రజలు ఎదుర్కనే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజా పరిష్కార వేదిక లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అలివేలు, నగేష్ నగర నాయకులు రహిమాను, జమ్మన్న సత్యం ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శ్యామల కే.అరుణ నాయకులు అనసూయ బృందం జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ నీ కలిసి ఏరియాలో 670 మంది ప్రజలతో సేకరించిన సంతకాలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు ఎం.ఏ గఫూర్ , మాజీ కార్పొరేటర్ ఎన్.అలివేలు వేయించిన రోడ్లు, డ్రైనేజీలు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, పాఠశాలల నిర్మాణం జరిగిన అభివృద్ధి తప్ప ఈ మధ్య కాలంలో చిన్నాచితక కల్వర్టులు అది కూడా ప్రజలకు ఇబ్బంది కలిగించే పద్ధతిలో నిర్మించడం జరిగింది. ప్రస్తుతం 36, 37, 41వ వార్డులు కలుపుకొని దాదాపు గా 40 వేల మంది ప్రజలు జివిస్తున్నారు. ఇంతమంది ఉండే ప్రాంతంలో కనీసం స్మశాన వాటికకు స్థలం లేక ఎక్కడో ఉన్న కల్లూరు జమ్మి చెట్టు ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. ముఖ్యంగా ఎల్లమ్మ గుడి నుండి వాసు హోటల్ చివర చర్చి వరకు రోడ్డు పూర్తిగా పెచ్చులు లేచి చాలా ఇబ్బందిగా ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి. మా ప్రాంత ప్రజలపై దయవుంచి తమరు క్రింది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.